సూర్య
17 వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

శనివారం | 27 ఏప్రిల్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 182
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ తదియ ఉ.6.39 జ్యేష్ఠ రా.2.25 వర్జ్యం ఉ. 8.07 నుంచి 9.45 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.25 వరకు

## రెండో విడత పోలింగ్ ప్రశాంతం



6లో

- 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్
- త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదు

## సంస్కృతం విద్య మాత్రమే కాదు...ఉన్నతికి మార్గం

- భారతదేశ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్
- యువత సంస్కృత భాషకు రాయబారులుగా మారి, ముందు తరాలకు చేరవేయాలి
- తిరుపతిలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవంలో ప్రసంగించిన ఉపరాష్ట్రపతి



2లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు
- 609 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 150 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

గత ఆరు సెషన్లుగా లాభాల్లో కొనసాగిన మార్కెట్లు ఈరోజు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్లు నష్టపోయాయి.

# విపక్షాలకు చెంపపెట్టు



6లో

- వీవీప్యాట్ల కేసులో సుప్రీంకోర్టు తీర్పు
- ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినం
- సుప్రీం ధర్మాసనం తీర్పుపై స్పందించిన ప్రధాని మోడీ
- భారత రాజ్యాంగాన్ని గౌరవించని కాంగ్రెస్, ఆర్జేడీ లంటూ విమర్శలు

ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసివుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు.

## నోటాకు అత్యధిక ఓట్లు వస్తే ఏమవుతుంది?

### ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసు

రచయిత, ప్రేరణాత్మక వక్త శివ్ ఖేరా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్), నోటా కంటే తక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులు ఐదేళ్ల పాటు అన్ని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని పేర్కొంటూ నిబంధనలను రూపొందించాలని కోరింది.



6లో

## హాఫ్ సెంచరీ దిశగా భానుడు



6లో

- తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు
- ఉదయం 7 గంటల నుంచే ప్రతాపం చూపిస్తున్న సూర్యుడు
- 45.6 డిగ్రీల ఉష్ణోగ్రతతో రోడ్లన్నీ నిర్మానుష్యం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# యుద్ధం చేస్తాం

- పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వని బిజేపికి ఓట్లెందుకు
- నల్ల చట్టాలు తెచ్చి రైతులను మోసం చేసింది మోడీ కాదా?
- బడేబాయ్...మోడీ...చోటా భాయ్ రేవంత్ రెడ్డికి ఓటు వేసినా వేస్ట్
- మహబూబ్‌నగర్‌లో బస్సు యాత్ర రోడ్ షోలో కేసీఆర్



6లో

పాలమూరు ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వమని బతిమాలినా ప్రధాని పట్టించుకోలేదని అందుకు బీజేపీకి ఓటు వేయాలా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌లో శుక్రవారం జరిగిన బస్సు యాత్ర రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడారు.

## మోసం చేయాలనుకున్న ప్రతిసారీ అమరవీరుల స్థూపం గుర్తొస్తది

- మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చాడంటూ ఎద్దేవా
- పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం
- ఆరోజు నువ్వు కచ్చితంగా రాజీనామా చేసి ఇంటికి పోవాలి
- హరీశ్‌రావుకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్



6లో

## అంతా ఇంతే!




సీఎం పదవి లేకుండా తొలిసారి జెండా ఎగురవేయండి సార్

## గన్‌పార్క్‌కు చేరిన రుణమాఫీ రాజకీయం

- రాజీనామాకు రావాలని రేవంత్‌కు హరీష్ సవాల్
- ఇన్నాళ్లు మాటలకే పరిమితమైన నేతలు ఇప్పుడు యాక్షన్‌కు దిగారు



6లో

తెలంగాణలో ఓ వైపు లోక్‌సభ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు ప్రతిపక్షాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అస్త్రంగా మలుచుకొని లోక్‌సభ ఎన్నికల్లో దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నాయి.

## నమ్మి గెలిపిస్తే జగన్ నట్టేట ముంచారు

- సీఎం అయ్యాక ఏపీకి ప్రత్యేక హోదా విషయం మరిచారని ఆరోపణ
- జగన్ పాలనలో రైతులు అప్పుల పాలయ్యారని విమర్శ
- తిరువూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జగన్‌పై షర్మిల తీవ్ర వ్యాఖ్యలు

ఒక్క అవకాశం ఇవ్వాలని అడగడంతో జగన్ ను నమ్మి గెలిపించినందుకు ఇప్పుడు రాష్ట్ర ప్రజలు చింతిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. నమ్మి గెలిపిస్తే జగన్ నట్టేట ముంచారని మండిపడ్డారు.



2లో

## నమ్మక ద్రోహి రాపాక



2లో

- ఈ ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం ఖాయం
- మలికిపురంలో ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్
- రాష్ట్రంలో ప్రభుత్వం మారబోతోందని జోస్యం

వైసీపీ కి ఈ ఎన్నికల్లో చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం నాడు రాజోలు నియోజకవర్గం మలికిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# పశ్చిమలో అపూర్వ ఆదరణ

- బిజెపి అభ్యర్థి సుజనా ముమ్మర ప్రచారం
- మీ సేవకుడిగా అవకాశం కల్పించండి
- అన్ని వర్గాల సమస్యలు పరిష్కరిస్తా
- ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మీలో ఒకడి గా మీ ముందుకు వస్తున్నా పశ్చిమ నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని మీ అందరికీ మాట ఇస్తున్నా. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించండి అంటూ శుక్రవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 54వ డివిజన్ టిడిపి అధ్యక్షులు సయ్యద్ సలీం జనసేన డివిజన్ అధ్యక్షులు కంది నాని లతో కలిసి అమ్మ హోటల్ బిఆర్టీ రోడ్ కృష్ణవేణి మార్కెట్ పంజా సెంటర్ గాంధీ బొమ్మ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అమరావతి రాజధాని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ జే ఏసీ నాయకులు అమరావతి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదిస్తే సేవకుడిగా మీలో ఒకడిగా ఉంటానని పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పశ్చిమ లో అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయని మంత్రిగా పనిచేసిన వైసీపీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కి ఏమాత్రం సహకరించలేదన్నారు. అవినీతికి కెరాఫ్ అడ్రస్ గా మారిన ఎమ్మెల్యేని ప్రజలు ఓడిస్తారని తెలిసి వేరే నియోజకవర్గానికి ట్రాన్స్ఫర్ చేశారన్నారు.



# ఎన్నికల్లో క్విక్ పోలీసింగ్‌కై సమర్థ్ మొబైల్ యాప్

- శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలకు యాప్ ఎంతో ఉపయోగం
- పోలీస్ బలగాల లొకేషన్‌లు గూగుల్ మ్యాప్ ద్వారా ట్రాక్ చేయవచ్చు
- సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాల లొకేషన్‌ల గుర్తింపు సులభం
- అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలు, సెక్టర్ ఆఫీసర్లు వినియోగించాలి
- యాప్‌ను అభివృద్ధిపర్చి ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్న బాపట్ల ఎస్పీకి అభినందనలు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో మే 13 న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటు వంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టేందుకు సమర్థ్ మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ యాప్ ను అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలు, సెక్టర్ ఆఫీసర్లు వినియోగించాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల వేళ స్మార్ట్ అండ్ క్విక్ పోలీసింగ్ కై ఈ మొబైల్ యాప్ ఎంతగానో దోహదపడుతుందని, సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాల లొకేషన్లను ఎంతో సులభంగా గుర్తించ వచ్చని, తద్వారా మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ బ్యాండాలను తక్షణమే పంపించేందుకు అవకాశం ఉంటుందని, కంట్రోల్ రూమ్ నుండే పోలీస్ బలగాల లొకేషన్ లు గూగుల్ మ్యాప్ ద్వారా ట్రాక్ చేయవచ్చనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇటు వంటి స్మార్ట్ అండ్ క్విక్ పోలీసింగ్ మొబైల్ యాప్ ను అభివృద్ధి పర్చి ప్రయోగాత్మకంగా బాపట్ల జిల్లాలో వినియోగిస్తున్న బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ ను ఆయన అభినందించారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ జిల్లాలో ఉపయోగిస్తున్న ఈ సమర్థ్ మొబైల్ యాప్ విశిష్టతను, విశేషాలను వివరించారు. తమ జిల్లా ఐటి కోర్ విభాగం రూపొందించిన ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా ఈ నెల 22 వ తేదీ నుండి తమ జిల్లాలో వినియోగిస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా పోలీస్ అధికారులు డైరెక్ట్ గా కాల్ చేయవచ్చని, ఒక్క నోటిఫికేషన్ ద్వారా జిల్లాలో వున్న 2000 మంది పోలీసులకు ఒకేసారి ఆదేశాల జారీ చేయవచ్చని తెలిపారు. మొబైల్ కి ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోయినా నోటిఫికేషన్ ద్వారా వారికి సమాచారం అందుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చే పిటిషన్లను సంబంధిత పోలీస్ అధికారులకు యాప్ ద్వారా పంపి ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించవచ్చని తెలిపారు. మొత్తం జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క వివరాలు, మొబైల్ నెంబర్స్ యాప్ నందు పొందుపరచబడినవి అని, తద్వారా పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క రియల్ టైమ్ లొకేషన్ ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను గుర్తించడానికి, యాప్ నుండి నేరుగా కంట్రోల్ రూమ్కు కాల్ చేయడానికి, సమస్యాత్మక ప్రాంతాలకు తక్షణమే పోలీస్ బలగాలు చేరుకోవడానికి, శక్తివంతమైన, బలమైన మరియు నిజ-సమయ అప్లికేషన్ గా ఈ యాప్ పనిచేస్తున్నదని సి.ఇ.ఓ. శ్రీ ముకేష్ కుమార్ మీనాకు ఆయన వివరించారు. అదనపు సీఈఓ లు పి.కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, బాపట్ల జిల్లా ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# అధికారంలోకి రాగానే అమరావతి పనులు ప్రారంభిస్తాం

- అబద్ధాలు చెప్పడంలో జగన్ అండ్ కో మాస్టర్ డిగ్రీ చేశారు
- నేను చేసిన సంక్షేమంలో 10శాతమైనా గెలిచినోళ్లు చేశారా?
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికారంలోకి వచ్చాక అమరావతి రాజధాని పనులను యుద్ధప్రాతిపదికన చేపడతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కృష్ణాయపాలెం వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అమరావతి పనులు కొనసాగించి ఉంటే లక్షమందికి ఉపాధి అవకాశాలు లభించేవి. 2014లో జగన్ అసెంబ్లీలో మాట్లాడుతూ... విద్వేషాలు పెంచడం ఇష్టంలేదు, అమరావతికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు ముక్కలాట ఆడారు. కర్నూలు,విశాఖలో ఒక్క ఇటుక వేయలేదు. రాజధాని ఇక్కడే ఉంటుంది, జగన్ ని ఒప్పిస్తానని చెప్పిన ఆర్కే మూడు రాజధానులకు మద్దతుగా ఓటేశారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కృష్ణాయపాలెం దళిత రైతులు ఆందోళనచేస్తే మాదిగ సోదరులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి బేడీలు వేసి జైలుకు పంపారు. ఆ రైతులకు టిడిపి అండగా నిలచింది. అమరావతిలో ఏర్పాటుచేసిన ఎస్ఆర్ఎం, విట్ లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వంలో ఆగిపోయిన అమరావతి పనులు ప్రారంభించి మన ప్రాంతంలోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

**పాతికేళ్లు పాలించినోళ్లు పట్టించుకోలేదు:** మంగళగిరి నియోజకవర్గాన్ని పాతికేళ్లుగా గెలిచినోళ్లు పట్టించుకోలేదు. ఓడిపోయిన నేను ప్రజల మనస్సు గెలవాలని భావించి సొంతనిధులతో 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. గత అయిదేళ్లుగా నేను చేసిన సంక్షేమంలో 10శాతమైనా వారు చేశారా? గుండెలమీద చేయ్యేసి ఆలోచించండి. అబద్దాలు చెప్పడంలో ముఖ్యమంత్రి జగన్ తో పాటు ఆర్కే లాంటి ఆయన సామంతులు మాస్టర్స్ డిగ్రీ చేశారు. వారు చెప్పేమాటలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మంగళగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తా. కృష్ణాయపాలెం నుంచి పెనుమాక వెళ్లే బ్రిడ్జికి కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదు. ప్రజాప్రభుత్వం వచ్చాక ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతా. పేదరికం లేని మంగళగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్ది, అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా చేసే బాధ్యత తీసుకుంటా. నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తిచేశారు.

**లోకేష్ దృష్టికి కృష్ణాయపాలెం వాసుల సమస్యలు:** కృష్ణాయపాలెం వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. మా గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది, దళితుల స్మశాన వాటిక వెళ్లే రోడ్డు, ప్రహరీ నిర్మించాలి. ఇళ్లుమంజూరు చేయకపోవడంతో వాగులో డేరాలు వేసుకొని నివసించాల్సివస్తోంది, ఇళ్లులేని వారికి ఇళ్లపట్టాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. జాతీయ రహదారికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలి. పూర్తయిన టిడ్కో ఇళ్లు అప్పగించకపోవడంతో రుణంపై వడ్డీభారం పడుతోంది. కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలి. టిడ్కో సముదాయంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి. మద్యం ధరలు తగ్గించాలి. లారీలపై గ్రీన్ ట్యాక్స్, పన్నుల భారం తగ్గించాలి. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో ఇబ్బందులు పడుతున్నాం. నేషనల్ హైవే సంస్థతో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరిస్తాం. టిడ్కో ఇంటి రుణంపై వడ్డీ భారం తగ్గించేలా చూస్తామని హామీ ఇచ్చారు. మద్యం ధరలు, షాపులు తగ్గించి మద్యాన్ని నియంత్రిస్తాం. లారీలపై గ్రీన్ ట్యాక్స్ భారం తగ్గిస్తామని, దేశంలోనే తక్కువ పన్నులు ఉండేలా చర్యలు తీసుకుంటాం. పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలుచేస్తాం. చదువుకున్న వారికి అర్హతలను బట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## నారా భువనేశ్వరి ఫేక్ ఆడియోపై

# ఈసీకి తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు

- ఎన్నికల్లో గెలవలేమని తెలిసి దిగజారుడు రాజకీయాలు మొదలుపెట్టిన వైసీపీ
- నారా భువనేశ్వరి మాట్లాడినట్లు ఫేక్ ఆడియో సృష్టించి నీచ రాజకీయాలకు తెర లేపిన వైసీపీ సోషల్ మీడియా
- జగన్ రెడ్డికి ధైర్యముంటే ఎన్నికల కురుక్షేత్రంలో మాతో తలపడాలి
- ఓటర్లను ప్రభావితం చేసేలా ఫేక్ ఆడియోలు, వీడియోలు సృష్టించి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల్లో లబ్ది పొందేందుకు దళితులను నారా భువనేశ్వరి తిట్టినట్లు ఫేక్ ఆడియోను సృష్టించి వారిని, దానిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వైసీపీ సోషల్ మీడియాపై ఎన్నికల కమిషన్కు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఓటర్లను ప్రభావితం చేసేలా దిగజారుడు ప్రచారాలు చేస్తున్నవారిని కనిపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాను టీడీపీ నేతలు కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య, దేవినేని ఉమా పాల్గొన్నారు.

**ధైర్యముంటే ఎన్నికల కురుక్షేత్రంలో తేల్చుకుందాం రా జగన్ రెడ్డి : వర్ల రామయ్య**

ఎన్నికల సంఘం ఎన్నిసార్లు వైసీపీని చివాట్లు పెట్టిన వారి వ్యవహారశైలి మాత్రం మారడం లేదు. వైసీపీ సోషల్ మీడియా సిగ్గు మాలిన పనులను ప్రచారం చేస్తున్నారు. ఎవరిపట్ల పక్షపాతంగా ఎప్పుడూ మాట్లాడని నారా భువనేశ్వరిపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. దళితులను భువనమ్మ తిడుతున్నట్లుగా దరిద్రపు ఆడియో క్లిప్పు సృష్టించి సామాజిక మాధ్యమాల్లో వైసీపీ ప్రచారాలు చేయిస్తుంది. మా అధినేత నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరీ, తెలుగుదేశం పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకొచ్చి తద్వారా ఎన్నికల్లో లబ్ది పొందాలని, దొడ్డి దారుల్లో అధికారంలోకి రావాలని జగన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడు. ఎన్ని తప్పుడు పనులు చేసైనా అధికారం నిలబెట్టుకోవాలని తాపత్రాయం పడడం సరైన పద్ధతి కాదు. గెలుస్తామని నమ్మకం వైసీపీ నాయకులు ఉంటే ప్రజాక్షేత్రం తేల్చుకుందాం. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశామో? వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేసిందో ప్రజల ముందు తేల్చుకుందాం. పేద వాడి సంక్షేమం కోసం పోరాడిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కూతురు, పేద వాడిని అందనం ఎక్కించాలని తాపత్రాయ పడిన నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి దళితులను తిట్టార అంటే రాష్ట్రంలోని ఏ దళితుడు నమ్మడం లేదు. ఇలా వైసీపీ సోషల్ మీడియా ఫేక్ ఆడియోలు సృష్టించి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశాం. సీఐడి అడిషనల్ డిజికి సిఫార్సు చేసి కేసు నమోదు చేయించి ఇటువంటి దరిద్రపు పనులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రధాన అధికారి హామీ ఇచ్చారని రామయ్య తెలిపారు.

**దిగజారుడు రాజకీయాలు చేయడంలో జగన్ రెడ్డికి జగన్ రెడ్డే సాటి : దేవినేని ఉమా**

మహిళలపట్ల ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఉన్న సంస్కారం ఏంటో ప్రజలకు అర్థమైంది. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి సంస్కారం లేకుండా జగన్ రెడ్డి మాట్లాడిన తీరును చూసి ప్రజలకు ఆగ్రహం చెందారు. ఆ విషయం నుంచి ప్రజలను దారి మళ్లించేంకు పన్నిన కుట్రలో భాగమే నారా భువనేశ్వరీ ఫేక్ ఆడియో. హైదరాబాద్లో సజ్జల భార్గవ్ రెడ్డి ఒక ఫేక్ ఫ్యాక్టరీని పెట్టుకొని ఇటువంటి ఫేక్ ఆడియోలు, వీడియోలను సృష్టించి క్లియరెన్స్ కోసం తాడేపల్లి ప్యాలెస్కు పంపించి తర్వాత సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తుంటాడు. ఇటువంటి ఫేక్ వార్తలు సృష్టించి వాటిని ప్రచారాం చేయడంలో సజ్జల భార్గవ్ రెడ్డినే మూలం. ధైర్యంగా మా టీడీపీ నాయకులను ఎన్నికల కురుక్షేత్రంలో ఎదుర్కోలేక మా అభ్యర్థులపై తప్పుడు ప్రచారాలు చేయించి ఎన్నికల్లో లబ్ది పొందాలని జగన్ రెడ్డి చూస్తున్నాడు. ఇకనైనా ఇటువంటి దిగజారుడు రాజకీయాలను మానేయ్ జగన్ రెడ్డి..! ధైర్యంగా ఎన్నికల్లో యుద్ధం చేసి తెల్చుకుందాం తప్ప నీ రాజకీయ లబ్ది కోసం మహిళలను కించపరిచేలా వార్తలు సృష్టించి వారి గౌరవానికి భంగం కలిగించవద్దని దేవినేని ఉమా సవాల్ చేశారు.

## వైసీపీకి మాజీ మంత్రి

# డొక్కా రాజీనామా - టిడిపిలో చేరిక

గుంటూరు... ఎన్నికల వేళ రాష్ట్ర అధికార పార్టీ వైసీపీకి భారీ షాక్ తగిలింది. దళిత వర్గానికి చెందిన సీనియర్ నేత, గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర్రపసాద్ వైసీపీకి రాజీనామా చేశారు. గుంటూరులో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర్రపసాద్ వైసీపీకి గుడ్ బై చెప్పారు. వైసీపీ పార్టీ సభ్యత్వంతో పాటుగా గుంటూరు జిల్లా అధ్యక్ష పదవికి కూడా డొక్కా రాజీనామా చేశారు.

డొక్కా మాణిక్య వర్రపసాద్ తన రాజీనామా లేఖను సీఎం జగన్ కు పంపారు. వైసీపీ అధిష్ఠానం తనకు టికెట్ కేటాయించకపోవడంతో ఆయన పార్టీపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డొక్కా మాణిక్య వర్రపసాద్ తాడికొండ టికెట్ ఆశించారు కానీ ఆయనకు అధిష్ఠానం టికెట్ కేటాయించలేదు. తాడికొండ టికెట్ ను వైసీపీ అధిష్ఠానం మాజీ మంత్రి మేకతోటి సుచరితకు కేటాయించింది. దీంతో గతకొంతకాలంగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దురంగా ఉంటూ వచ్చారు. తాజాగా ఆయన పార్టీకి గుడ్ బై చెప్పారు.



మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర్రపసాద్ తెదేపాలో చేరారు.

తన అనుచరులతో కలిసి అధినేత చంద్రబాబు సమక్షంలో తెదేపా కండువా కప్పుకొన్నారు. ఇవాళ ఉదయం గుంటూరు జిల్లా వైకాపా అధ్యక్షపదవికి, ఆ పార్టీకి డొక్కా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. నాలుగేళ్ల తర్వాత ఆయన తిరిగి తెదేపా గూటికి చేరారు.

# సర్వమత శ్రేయోభిలాషి జగన్

- నమ్ముకున్న సిద్ధాంతం కోసం పేదల పక్షాన నిలబడ్డ జగన్
- మీరు దీవిస్తే ఈ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుంది
- నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్

సత్తెనపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : సర్వమత శ్రేయోభిలాషి జగన్ అని నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ అన్నారు. ఆయా సంఘాల బాధ్యులు జోసఫ్ రాజు నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలను మీరు సన్మార్గంలో నడిపించేవారు. మీకు రాష్ట్రంలో ఏం జరుగుతుందో స్పష్టంగా తెలుసన్నారు. మత విశ్వాసాలను దెబ్బతీయ కూడదున్నారు.

జగన్మోహన్ రెడ్డి చేసే ప్రతి పనిని భూతద్దంలో పెట్టి వెతికి ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. తను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పేదల పక్షాన జగన్మోహన్ రెడ్డి నిలబడ్డారన్నారు. బిజెపి ముస్లిం రిజర్వేషన్లు తీసివేస్తానన్న చంద్రబాబు నాయుడు స్పందించడం లేదని నిప్పులు చెరిగారు. మీ అందరూ మంచి మనసుతో దీవిస్తే ఈ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందని, పదిమందిని ప్రభావితం చేస్తారని, మంచి చేసిన ప్రభుత్వాన్ని తిరిగి నిలబెట్టాలన్నారు. నియోజక వర్గంలో కల్యాణ మండపం నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తానని అనిల్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి ,ఏఎంసీ ఛైర్మన్ పెండెం బాబురావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, సంఘ కాపరులు ఉన్నారు.



# సుజనాను గెలిపించండి

## రాజధానిని రక్షించండి : అమరావతి రైతులు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పశ్చిమ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)ను గెలిపించాలని, తద్వారా రాజధానిని రక్షించే అవకాశం ఏర్పడుతుందని అమరావతి రైతులు అభిప్రాయ పడ్డారు. అమరావతి రాజధాని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ జే ఏసీ నాయకులు భారీ సంఖ్యలో భవానీ పురం బీజేపీ కార్యాలయంకు చేరుకుని సుజనా కు సంఘీభావంగా మద్దతు తెలిపారు.

జే ఏ సి నాయకురాలు కామినేని గోవిందమ్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు, రైతులను మోసం చేసిందని, ఆ ప్రభుత్వానికి మళ్ళీ అవకాశం ఇవ్వరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతుల ఉద్యమానికి సుజనా ఎంతగానో సహకరించారని, ఆయన అందించిన సహకారాన్ని మరువ లేమని ఆమె అన్నారు. జన సేన నాయకురాలు రజని మాట్లాడుతూ అమరావతి రైతుల ఉద్యమం విజయవంతం కావడానికి సుజనా చౌదరి పాత్ర కీలకమని అన్నారు రైతు నాయకులు కొమ్మినేని వరలక్ష్మి,కోలు దుర్గ, స్వరాజ్య రావు, అనుమోలు గణేష్, కొమ్మినేని సత్యనారాయణ, కట్టా రాజేంద్ర, జమ్ముల శాంతి కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిఠాపురానికి కడప రౌడీలు

- పవన్ని ఓడించేందుకు అధికార వైసీపీ విశ్వ ప్రయత్నాలు
- మీడియాతో పవన్ కల్యాణ్ సోదరుడు నటుడు నాగబాబు



అమరావతి : పిఠాపురంలో తనను ఓడించేందుకు అధికార వైసీపీ విశ్వ ప్రయత్నాలు చేస్తుందంటూ ఇప్పటికే జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. తాజాగా ఇదే అంశంపై పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు శుక్రవారం స్పందించారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ను ఓడించేందుకు మిథున్ రెడ్డి, దాడిశెట్టి రాజా తదితర కొంత మంది వ్యక్తులను ఇక్కడ ఉంచి.. పవన్ కల్యాణ్ అపజయానికి పాటుపడాలి.. ఆయన్ని ఓడించాలని పంపించారన్నారు.

కొత్తగా స్థానికులు ఇస్తున్న సమాచారం ఏమిటంటే.. పిఠాపురంలో పవన్ ఓటమి మిథున్రెడ్డి వల్ల కూడా కావడం లేదని చెబుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో కడప నుంచి కొంత మంది గుండాలు, కొంత మంది రౌడీలను పిఠాపురానికి పంపినట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. అయితే మీరు ఎంత మంది వస్తారో రండి.. ఇక్కడ మేము రెడీగా ఉన్నామన్నారు.

మా పిఠాపురం ప్రజలు సైతం అందుకు రెడీగా ఉన్నారని తెలిపారు. ఒకటి గుర్తు పెట్టుకోవాల్సింది ఏమిటంటే.. మా ఇంటికి మీ ఇల్లు ఎంత దూరంలో ఉందో.. మీ ఇంటికి మా ఇల్లు కూడా అంతే దూరంలో ఉందన్నారు. పంపించండి ఎంత మంది గూండాలను పంపిస్తారో పంపించండంటూ వైసీపీ నేతలకు నాగబాబు సవాల్ విసిరారు. వాళ్లని ఎలా ఎదుర్కోవాలో.. మా మెకానిజం మాకు ఉందన్నారు. మా పిఠాపురం ప్రజల సపోర్ట్ మాకు ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు. మీరు మర్యాదగా ఉంటే.. మేము మర్యాదగా ఉంటామని చెప్పారు. మీరు దారి తప్పితే.. వేరే ఆప్షన్ లేదని నాగబాబు అన్నారు.

# నన్ను హత్య చేసేందుకు కుట్ర

- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ సంచలన ఆరోపణలు
- గాలి జనార్ధన్ రెడ్డి అనుచరులు ప్లాన్ చేశారని ఆగ్రహం
- విశాఖ సీపీకి ఫిర్యాదు చేసిన జేడీ

విశాఖపట్నం .. విశాఖపట్నం నార్త్ నుంచి ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మి నారాయణ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. గాలి జనార్ధన్ రెడ్డి అనుచరులు ప్లాన్ చేశారని అన్నారు. ఈ మేరకు విశాఖ సీపీకి ఆయన ఫిర్యాదు చేశారు. కాగా ఈ విషయాన్ని పోలీసులకే కాకుండా ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్లవొచ్చునని తెలుస్తోంది. కాగా ఫిర్యాదుకు సంబంధించి ఏయే అంశాలను పొందుపరిచారు, ఎవరి పేర్లనైనా ప్రత్యేకంగా పేర్కొన్నారా వంటి విషయాలు తెలియాల్సి ఉంది. కాగా జేడీ లక్ష్మి నారాయణ ప్రతి రోజూ ప్రచారం చేయనున్న నేపథ్యంలో పోలీసులు సీరియస్గా తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అమరావతి కాపునాడు వైస్సార్సీపీకి మద్దతు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి కాపునాడు వైస్సార్సీపీ మద్దతు ఇస్తూ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు స్థానిక ఆంధ్రప్రభ కాలనిలో గల వైస్సార్సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కబాడీ శ్రీను మాట్లాడుతూ అమరావతి కాపునాడు వైస్సార్సీపీ కి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎవరు చెయ్యని విధంగా జగన్ మోహన్ రెడ్డి కాపులకు మంచి చేసారన్నారు. కాపులకు పెద్ద పిటా వేసింది జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. కాపులను మోసం చేసింది చంద్రబాబు అని దుయ్యబట్టారు.కాపులు టీడీపీకి ఎందుకు ఓటు వెయ్యాలని ప్రశ్నించారు. సెంట్రల్ లో వెలంపల్లి గెలవబోతున్నాడన్నారు. బోండా ఉమా ఇక్కడ గెలిచేది వెలంపల్లి రాసుకో అని సవాలు విసిరారు. భారీ మెజారిటీతో వెలంపల్లి గెలుస్తాడని తెలిపారు. బోండా ఉమా ఓడిబోతున్నాడని, నామీద ఎన్నో

సూర్య
హైదరాబాద్
శనివారం
27 ఏప్రిల్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

యుద్ధం అంటే నేడు దేశాలు ఆసక్తి చూపిస్తున్నట్లు ఉన్నాయి. వాటికి ప్రతిష్టే ముఖ్యమైంది. యుద్ధం చేస్తున్న ఏ దేశం కూడ పౌరుల గురించి పట్టనట్లు ఉంది. పలు చోట్ల శవాలే దర్శనమిస్తున్నాయి. గాజ, రఫా, ఉక్రైన్ దేశాలలో అడుగడుగునా శవాలే కనిపిస్తున్నాయి. ఇది గుండెలను పిండేసే సన్నివేశం. ఆర్త నాదలతో చూపరులను కంట తడి పెట్టిస్తోంది. ఇక గాయల పాలైన వాళ్ళ బాధలు వర్ణనాతీతం. ఇజ్రాయెల్ కైతే కనికరమే లేకుండా పోయింది. బాధితులు సేదతీరుతున్న శిబిరాలపై దాడి చేయడం, బాధితులకు ఆహారం అందించే వారి పట్ల దాడి చేయడం క్షమించరాని నేరం. మానవతా దృఎక్పదమే దానికి లేకుండా పోయింది. పొరపాటులో ఆహారం అందించే వారి పట్ల మేము దాడి చేశాం, అని వివరణ ఇచ్చుకుంది. చేతులు కాలాక ఆకులు పట్టు కోవడం అంటే ఇదే. ఇక దాదావు రెండు సంవత్సరాల నుంచి జరుగుచున్న రష్యా, ఉక్రైన్ యుద్ధం ఆగే వాతావరణం కనిపించడం లేదు. అక్కడ పౌర నివాస ప్రాంతాలు బిక్కు బిక్కు మనే, ఎప్పుడు ఏమి జరుగుతుందో ననే మిష తో ఉన్నాయి. ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తెలియడం లేదు. ఒక

## దేశాలు పౌరుల గురించి ఆలోచించడం లేదు

వైపు ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలలో ఉద్రిక్త పరిస్థితులలో ఉన్నాయి. ఇరాన్ చాలా ప్రమాద కరి దేశం, వారికి పౌరుల సంక్షేమం ముఖ్యం అనే ధోరణిలో ఉన్నాయి. ఇదేమి పట్టనట్లుగా ఇజ్రాయెల్ వ్యవహరిస్తోంది. ఇటీవల ఇజ్రాయెల్ ప్రయోగించిన డ్రోన్లను చూసి అవి మా దేశ పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు అని చెప్పడం చుస్తే, ఆ దేశానికి పౌరులు, పిల్లల పట్ల ఎంత మమకారం ఉందొ అర్థం అవుతోంది.ఇరాన్ చెప్పే మాటలు వింటుంటే ఎవరికైనా భీతి కలుగుతుంది. ఇజ్రాయెల్ ను లేకుండా చేస్తాం అని ప్రకటన చేసింది. ఇక ఇజ్రాయెల్ మౌనంగా ఉంటే మేలు.ఇక్కడ ఆ దేశాన్ని తక్కువ చేసి మాట్లాడటం కాదు. ప్రతి దాడులు చేస్తే వచ్చే నష్టం ఎవరికీ మంచిది కాదు. పెద్ద పెద్ద భవంతులు కూలిపోతాయి. ఆర్థిక పరిస్థితి అడుగంటుతుంది. దేశ ప్రగతి నిలిచిపోతుంది. దేశ నాయకుల ఆలోచనలు పరిపాలన పై కేంద్రికరించకుండా యుద్ధం పై ఆలోచనలు చేస్తూ వుంటారు. వారి లెక్క అంతా నష్టం ఏ మేరకు సంభవించింది అనే ఆలోచన లో ఉంటారు. వాటి పునర్నిర్మాణం ఆలోచించరు. ప్రస్తుతం యుద్ధం చేస్తున్న దేశాలు తగ్గాలి. దాడులు, ప్రతి దాడులు, పౌరుల మరణాలు, గర్భిణీ స్త్రీ ల మరణాలు, వృాఎద్దుల అగ చాట్లు మొదలయిన వాటితో సతమత మౌతున్నాయి. ఈ పాలకులకు పౌరుల భద్రత పట్టదా!అని పిస్తుంది. ఏలికలు బాగుంటే చాలు సామాన్య ప్రజలు ఏమైపోయిన దిక్కు లేదు అనే ధోరణిలో ఉన్నాయి. నేడు ఎక్కువగా గాజ, రాఫా లలో మరణించింది సామాన్యులే. అయినా ఇజ్రాయెల్ వెనక్కి తగ్గడం లేదు. మా బంధీలను హమాస్ విడిచి పెట్టేంత వరకు ఈ దాడి కొనసాగుతానే ఉంటుంది అని చెప్పడం చుస్తే ఆ దేశ పౌరులు భీతిల్లి పోతున్నారు. మాములుగా ఒక కట్టడం కట్టుకుంటేనే సరంజామ ఇంటి ముందు ఉంటుంది. అటువంటిది ఇక భవంతులు కూలిపోతే శిధిలాలు, అక్కడి నిర్మాణాలు, ఆ ప్రాంత నివాసితుల భవనాలు, ఇళ్ళు అక్కడ మరణించిన వాళ్ళు, గాయల పాలైన వాళ్ళు, లేవలేని రోగులు, చిన్నారి పాలు తాగే పసికందులు వారు చేసే రోదనలుఎవరికీ పట్టవు. ఎంత సేపు ఆ దాడి చేశాం, ఈ దాడి చేశాం అనే మాటలు తప్పా పౌరుల గురించి పట్టించుకునే నాథుడే లేడు. ఇక్కడ రష్యాను గురించి చెప్పుకోవాలి. సామ్య వాద దేశంగా గుర్తింపు పొందింది. సామ్య వాదంలో పౌరుల సంక్షేమమే ముఖ్యం. అటువంటి దేశం లో ఉక్రైన్ దాడిలో మరణించిన వాళ్ళు కోకొల్లలు. రష్యా దాడిలో కూడ పౌరుల మరణాలు రెట్టింపు స్థాయి లో ఉన్నాయి. ఇంత చేసి ఈ దేశాలు ఏమి సాధించాయి. ఇప్పటికీ దాడులు, ప్రతి దాడులతోనే పెట్రేగి పోతున్నాయి. నష్టపోయేది పౌరులే కదా. యుద్ధం చేస్తున్న దేశాలు ఒకటి గమనించాలి. ఒక కుటుంబంలో వృాఎద్దులు ఉంటారు, పసి పిల్లలు ఉంటారు. ఆ కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబాన్ని ఎవరు పోషిస్తారు. అతని భార్య శోకాన్ని ఎవరు ఓదారుస్తారు. ఒక వేళ కుటుంబ మొత్తం మరణిస్తే అది వేరే విషయం.అందరూ మరణించి పసి కందులు మిగిలితే వారి రోదన ఎవరికీ పడుతుంది. ఏమి అడగలేని స్థితిలో వాళ్ళు ఉంటారు. ఏడ్చి, ఏడ్చి వాళ్ళు సోమ్మ సిల్లి పోతారు. ఇటువంటి సన్నివేశాలు పాలకులకు కనికరం చూపవా!ఇది అందరిని వేదిస్తున్న ప్రశ్న. నేడు యుద్ధం చేస్తున్న దేశాలు వీటి గురించి ఆలోచించాలికనికరం చూపాలి. యుద్ధం పౌరులకు ఎటువంటి దీన స్థితి కలిగిస్తాయోదేశాలు గ్రహించాలి. కనీసం పిల్లల కోసమైన దాడులు చేయకుంటే బాగుంటుంది. దిక్కు, మొక్కు లేని పిల్లలను ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన బాలల సంక్షేమ సంస్థ ఆదుకోవాలి. వారికి మెరుగైన జీవనం కల్పించాలి. ఇప్పటికయినా దేశాలు యుద్ధంకు ముగింపు పెడితే మేలు. మేము ఇక దాడులు చేయం, మీరు చేయకండి పౌరుల భద్రత మాకు ముఖ్యం అనే ప్రకటనలు చేయాలి. అన్ని దేశాలు అలాగే ప్రకటనలు చేస్తే విశ్వం బాగుంటుంది. కాని ఏ దేశం అటువంటి ప్రకటన చేయదు. చేస్తే మేము తగ్గాం అని వాటికి చిన్న తనం. ఇక్కడ బేషాజాలకు పోకూడదు. జరిగిన నష్టం ఏదో జరిగింది. మాకు పౌరుల భద్రత ముఖ్యం అని ప్రకటించే దేశాన్నే విజేతగా ప్రకటించాలి. ఆ దేశానికే సహాయ, సహకారాలు అందించాలి. యుద్ధమే ముఖ్యం అనుకునే దేశాలను ఒంటరి చేయాలి. అక్కడి పౌరులను తరలించాలి. అప్పుడే అటువంటి దేశ ఏలికలు ఒక దారికి వస్తారు, యుద్ధం అనే భీతి ఉండదు. కనుక దేశాలు పౌరుల సంక్షేమం, భద్రతకు ప్రాముఖ్య మిచ్చి ఇక శాంతి కొరకు ప్రయత్నిస్తాయి అని కోరుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.2581/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రహసనంగా మారిన పార్లమెంట్ ఎన్నికలు

● ప్రజల ఎజెండా లేకుండా-ఓట్ల పండుగ ● ఎన్నికలు సర్వం యధారాజ తథా ప్రజ చందం
● కులం, బలం, లిక్కర్, డబ్బుకే ప్రాధాన్యత ● తిట్లు, బూతు పురాణాలకే అగ్రాసనం
● పరిష్కార మార్గాల కార్యాచరణ శరణ్యం ● ప్రజలారా! పారాహుషార్!

సి హెచ్.రమణాచారి
9989863039



దేశంలో పార్లమెంట్ ఎన్నికలతో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. ఏ నాయకుడు, ఏ పార్టీతో, ఏ జెండాతో ఓట్లుఅడగడానికి వస్తాడో తెలియని పరిస్థితి. పార్టీల ప్రణాళికలు, జెండాలు -ఎజెండాలు పక్కదారి పట్టాయి. డబ్బుతో, లిక్కర్ తో కుల బలం ప్రాతిపదికన గెలుచుకోవాలనే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. జనం ఆకాంక్షలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తిట్లు,బూతు వురాణాలు వార్తాంశాలుగా మారాయి . ఎవరికి ఎవరు తగ్గకుండా వారసులను పోటీకి దింపే ప్రయత్నాల్లో తలమునకలయ్యారు .ఒక పార్టీ టికెట్ ఇవ్వకపోతే, ఆ నాయకుడిని ఆ పార్టీని తిడుతూ,మరో పార్టీలో టికెట్ దక్కించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు ఎంత అదృాఎష్టవంతులో కదా! అయ్యా! ప్రజాసేవ కోసమేనా ఇదంతా?. సీట్లు సాధించడం కోసం,పదవులు పొందడానికి దిగజారి ప్రవర్తిస్తున్నారు. వీళ్ల రాష్ట్రానికి,దేశానికి, ప్రజలకు ఏం చేయగలరు? అందుకే ప్రజల ఆలోచనలు కూడా యధా రాజా తథా ప్రజా అన్నట్లుంది. బుద్ధిజీవులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి దారి చూపలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఎటు పాలు పోక, ఏ స్పష్టత రాక గందరగోళంలో పడిపోతున్నారు. స్థూలంగా ప్రస్తుత ఎన్నికల రాజకీయ ముఖచిత్రం ఇది.

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కూడా రాజకీయ అనిశ్చితి కొనసాగుతుంది.ఇది చాలా విషాదకరం.ఎన్నో ఆశలు, ఎన్నో ఆకాంక్షలు, ఎన్నో కలలు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే అన్ని సమస్యల పరిష్కారం అవుతాయి అన్న భావన.ఆరు దశాబ్దాల ప్రజల కల. నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల వాంఛ. పుష్కర కాలం తర్వాత కూడా ఇంకా పూర్తిగా నెరవేరలేదు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలు అనేక రూపాల్లో ఉద్యమించారు. త్యాగాల, గాయాలతో స్వరాష్ట్రం సాధించుకున్నారు. మా భూములు మా ఉద్యోగాలు, మానీళ్లు మాకే అన్నారు. మమ్మల్ని మేమే పాలించుకుంటామన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో కోల్పోయిన వాటిని తిరిగి సాధించుకోవడం, కావలసిన వాటిని నిర్మించుకోవడం తేలికగా జరుగుతుందని భావించారు. ప్రజలందరికీ ఉచిత విద్యా, వైద్యం అందుబాటులోకి వస్తాయనుకున్నారు . వ్యవసాయం,ఉపాధి, సాంస్కృాఎతిక వైభవం, స్వేచ్ఛ- సౌభ్రాతృాఎత్వం, ప్రజాస్వామిక వాతావరణం పెంపొందించే చర్యలు స్వపరిపాలనలో సాధించుకోగలమని భావించారు. భౌగోళిక తెలంగాణ అంటే ప్రత్యేక రాష్ట్రం మాత్రమే ఏర్పడింది. పాలకుడు మనవాడే కాబట్టి మెడలు మంచి పనులు చేయించుకోమని గలవని భావనబలంగా ఉండింది. ఇప్పుడు వారి ఆశలన్నీ, అడియాసలై ఎండమావులుగా మారాయి.

అమరుల త్యాగఫలమైన తెలంగాణలో ఉద్యమకారుల ఊసే లేదు. ఎన్నికల వాగ్దానమైన పెన్షన్, సంక్షేమం, ఇంటి స్థలాల కేటాయింవు పై చర్చ లేదు. వారి సలహాలు సూచనలకు తావులేదు. తలావున పారుతున్న గోదావరి,కృాఎష్ణా జలాల వినియోగం పైన,రైతాంగ సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రణాళిక రచన జరగలేదు పర్యావరణానికి నష్టం చేసే ఫార్మాసిటీలు రద్దు చేయలేదు. తెలంగాణలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీల నిర్మాణం పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఉత్తర తెలంగాణలో విస్తరించి ఉన్న సింగరేణి భవిష్యత్తుపైన హామీ లేదు.పోడు భూముల సమస్య, కౌలు రైతుల సమస్య చర్చలకే పరిమితం అయ్యాయి. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, సిర్పూర్ కాగజ్నగర్ కాగిత పరిశ్రమ, నిజాంబాద్ లో పసువు బోర్డు ఏర్పాటు, సింగరేణిలో ఓపెన్ ఓపెన్ కాస్ట్ మైన్స్ రద్దు లాంటివి ఎన్నికల వాగ్దానాలు గానే మిగిలాయి. భద్రాచలం డివిజన్ పరిధిలో ఐదు మండలాలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలనే డిమాండ్ నిలిచిపోయింది. సారపాక పేపర్ బోర్డులో,మణుగూరు పవర్ ప్లాంట్ లో, సత్తుపల్లి కిన్లీ వాటర్ ప్లాంట్ లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండ, బయటి నుంచి వచ్చిన వారికి ఉద్యోగాలు ఇస్తున్నారు అన్న, స్థానికుల ఆవేదనను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు తవ్వితే కాలుష్యం సమస్య తగ్గి, ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయి. యూనివర్సిటీలలో అధ్యాపకుల కొరత, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ముందడుగు పడటం లేదు. ఉచితవైద్యం పూర్తిగా అందుబాటులోకి రాలేదు సాంస్కృాఎతిక వునరుజ్జీవనంపై చర్చకు సమయమే ఇవ్వడం లేదు!

ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ప్రజల ఆకాంక్షలను, డిమాండ్లను స్పష్టంగా వ్యక్తం చేయలేకపోవడం, ప్రచారం చేయలేకపోవడం వల్లనే తెలంగాణలో ప్రస్తుత పరిస్థితి దావురించింది.తెలంగాణ ఉద్యమకారులపై ఉక్కు పాదం మోపిన వారు, ప్రజలపై గన్ను ఎక్కు పెట్టిన వారు, ఉద్యోగుల, లాయర్ల మీటింగులపై భౌతిక దాడులు చేయించిన వారు అధికారంలో కొనసాగుతున్నంతకాలం, ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజలకు ఒనగూరేది శూన్యం. ప్రజాస్వామిక హక్కుల వునరుద్ధరణ కోసం హక్కుల నేతలు చేస్తున్న డిమాండ్లు పాలకులకు చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లున్నది .ఎన్టీఆర్ నుండి వైయస్సార్ కలువుకొని కెసిఆర్ తో సహా నేడు రేవంత్ రెడ్డి కూడా నక్సలైట్ల సమస్యపై అన్ని పార్టీలది, నాయకులది ఎన్నికల సమయంలో ఒకే విధంగా ఉంది. ఎన్నికలలో లబ్ధి కోసం మాత్రమే, ఈ సమస్యను నినాదంగా మాత్రమే వాడుకుంటున్నారు. తదుపరి కార్యాచరణ అంతా ఒకే విధంగా సాగుతున్నది. జీవించే హక్కు కు భంగం వాటిల్లుతూనే ఉన్నది. తెలంగాణ ప్రజల ఆకలి నైనా భరిస్తారు కానీ, స్వేచ్ఛ పై దాడి జరిగితే సహించరన్నది చారిత్రక సత్యం. ఈ అంశాన్ని పాలకులు నిత్యం మననం చేసుకోవాలి . పౌర హక్కుల నేతల, మానవ హక్కుల నేతల, బుద్ధి జీవుల, ఉద్యమకారుల సూచనలు సలహాలు రౌండ్ టేబుల్ లకు, ప్రెస్ మీట్లకు పరిమితమయ్యాయి. ప్రజా భవన్ కు చేరిన విన్నపాలు ఏమైనాయో తెలియదు. ప్రజాస్వామీకరణ ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు దేశంలో రాష్ట్రంలో ఓట్ల పండుగ వాతావరణం ఏర్పడింది. నాయకుల బస్సు యాత్రలో పాదయాత్రలో ప్రారంభం అయ్యాయి. ఇప్పటికైనా పౌర ప్రజాస్వామిక వాదులు వాస్తవాలనుగుర్తించాలి. పార్టీలకు, అంటగాగే ఆలోచన విరమించు కుని ప్రజల పక్కన నిలబడి ఉద్యమాలకు సిద్ధం కావాలి. ప్రజలలో నిడదీసే/ నిగ్గదీసి చైతన్యాన్నిపెంపొందించాలి. రాజకీయ పార్టీ నేతలను నెరవేసేందుకు దొరికిన సమయమిది. రచయితలు కవులు కళాకారులు గళ మెత్తి గర్జించవ లసిన సందర్భం ఇది . విద్యార్థులు యువకులు నడుం బిగించి హక్కుల సాధనకై ఉద్యమించాల్సిన తరుణమిది . ప్రజాస్వామిక ఉద్యమాలే సమస్యలకు పరిష్కార మార్గాలు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృాఎషి చేయకుండ పాలకుల వాగ్దానాల వలలో చిక్కితే పరిస్థితులు వునరావృాఎతం అవుతాయన్నది నిజం.పౌర ప్రజాస్వామిక వాదులారా! ఉద్యోగ ఉపాధ్యాయు లారా! కార్మిక కర్షకులారా! బుద్ధి జీవులారా! అప్రమత్తతో వ్యవహరించండి. ఇప్పుడు ఆలోచించాల్సింది రామ్ లల్లా గురించి కాదు. ప్రజలెల్లా అని. ఇందిరమ్మ పాలన గురించి కాదు,ప్రతి పల్లెలో ఉన్న సమస్యలను తీర్చవలసిన దాని గురించి. సెంటిమెంట్లకు ఇది సమయం కాదు. పరిష్కార మార్గాల కార్యాచరణ శరణ్యం!! ప్రజలారా! పారాహుషార్!

# ఎప్పటికప్పుడు పెరుగుతున్న ఎన్నికల ఖర్చులు

● ఇంత ఖర్చులు పెడుతున్నా ఓటింగ్ కొంతమేరే ● మనం వేయకపోతేనేం కాదు కదా అని ఓటర్ల ధీమా
● 2024లో 96.80 కోట్లకు చేరిన ఓటర్ల సంఖ్య ● బ్రెజిల్‌తో సమానమైన యుపిలో వారం పాటు ఎన్నికల నిర్వహణ
● భారత ఎన్నికల సంఘం విధించిన గరిష్ట పరిమితిని ఎప్పుడో దాటేసిన అభ్యర్థులు

యేచన్ చంద్ర శేఖర్
8885050822



18వ లోక్ సభకు ఏడు దశలలో జరుగుతున్న ఎన్నికలలో దాదావు 49.70 కోట్ల స్త్రీ మరియు 47.10 కోట్ల వురుషులతో కలిపి మొత్తం 96.80 (దాదావు ప్రపంచ జనాభాలో పది శాతం మరియు 27 ఐరోపా సభ్య దేశాల ఉమ్మడి జనాభా కన్నా అధికం) ఓటర్లు పాల్గొననుండడం ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల వేడుక అనవచ్చు. 140 కోట్ల దేశ జనాభాలో దాదావు 69 శాతం ఓటర్లున్నారు. 44 రోజుల పాటు ఏడు దశలలో కొనసాగే ఈ ఎన్నికలలో మొదటి దశలో 102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న ప్రారంభమై వరుసగా ఏప్రిల్ 26న 89 నియోజకవర్గాలలో, మే 7న 94 నియోజకవర్గాలలో, 13న 96 నియోజకవర్గాలలో, 20న 49 నియోజకవర్గాలలో, 25న 57 మరియు జూన్ 1న 57 నియోజకవర్గాలలో ఏడవ దశతో ముగుస్తాయి. భారీ స్థాయిలో ఎన్నికల నిర్వహణకు వ్యయప్రయాసలతో పాటు ఖచ్చితమైన ప్రణాళిక అవసరం. 2019లో రాజ్య సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా, స్వాతంత్ర్యానంతరం అక్టోబర్ 25, 1951 నుండి ఫిబ్రవరి 21, 1952 వరకు 68 దశల్లో దేశంలో జరిగిన మొట్టమొదటి ఎన్నికలకు రూ.10.45 కోట్లు, 2014 ఎన్నికలకు రూ.3,870 కోట్లు ఖర్చయినట్లు ప్రభుత్వం తెలిపింది. 2019లో జరిగిన లోక్సభ ఎన్నికలకు ప్రభుత్వం రూ. 50,000 కోట్లు వెచ్చించినట్లు నట్లు సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదించింది. ఈ లెక్కన 2024 ఎన్నికలకు దాదావు ఒక లక్షా ఇరవై వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో 20 శాతం ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం, మిగతా 80 శాతం వివిధ రాజకీయ పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు ప్రచారం కోసం ఖర్చు పెడతారని ఫస్ట్ పోస్ట్ సంస్థ తెలిపింది.

1951లో ఒక్కో ఓటర్ కోసం కేవలం 6 పైసలు వ్యయమవగా 2014లో అది రూ.46కి పెరగడం పెరుగుతున్న ఆర్థిక భారాన్ని సూచిస్తుంది. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ చైర్మన్ ఎన్ భాస్కరరావు బ్లూమ్బెర్గ్‌తో మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులో ఎక్కువ భాగం సామాజిక మాధ్యమాల ప్రచారానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. భాస్కరరావు అభిప్రాయంతో ఏకీభవిస్తూ కొలంబియా యూనివర్సిటీ లెక్చరర్ సైమన్ చౌచర్డ్ ఓటర్లను ఆకర్షించడానికి రాజకీయ నాయకులు ఖర్చులకు ఏమాత్రం వెరవక వినూత్న పోకడలను ఆశ్రయిస్తున్నారన్నారు. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ఎరవేయడం, బహుమతులు ఇవ్వడంతో పాటు విభిన్న రకాల వస్తువులతో ప్రచారం చేస్తుండడంతో అవి విక్రయించే వ్యాపారులు కూడా లబ్దిపొందుతున్నారుఅని అన్నారు.దేశంలోని 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే 543 మంది లోక్ సభ సభ్యుల కోసం ఎన్నికలు నిర్వహించడం అత్యధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. 2019లో అర్హులైన ఓటర్లు 91.20 కోట్లు కాగా 2024లో అది 96.80 కోట్లకు చేరింది. అర్హత కలిగిన ఓటర్ల సంఖ్య పెరుగుదల, కాలానుగుణంగా సాంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు సామాజిక మాధ్యమాలను ఆశ్రయించడం ఎన్నికల నిర్వహణ ఖర్చుల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు. అధికారులు మరియు సాయుధ సిబ్బందిని మోహరించడం నుండి పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎం) కొనుగోలు చేయడం, ఇండెలిబుల్ ఇంక్ (ఓటరు చూవుడు వేలిపై ఓటు హక్కు వినియోగించుకున్నట్లు నిర్ధారించేలా వేసే గుర్తు) వంటి ఇతర అవసరమైన పరికరాలను కొనుగోలు చేయడం, ఓటు హక్కు గురించి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం లాంటి వాటిపై భారత ఎన్నికల సంఘం భారీగా ఖర్చు పెడుతుంది. ఇండియన్ ఎక్స్ప్రెస్ నివేదిక ప్రకారం, 2019 లోక్సభ ఎన్నికలు పూర్తయినప్పటి నుండి ఈవీఎంల సేకరణ మరియు నిర్వహణ వ్యయం గణనీయంగా పెరిగింది. ఎన్నికల తర్వాత తొలి బడ్జెట్లో కేంద్రం ఇందుకు గాను రూ.25 కోట్లు కేటాయించగా ప్రస్తుత సంవత్సరవు బడ్జెట్లో, ఈవీఎంల కోసం తొలుత రూ.1,891.8 కో, తదుపరి శీతాకాల సమావేశాల్లో రూ. 611.27 కోట్ల గ్రాంట్ల కోసం అదనవు డిమాండ్ను ప్రవేశపెట్టింది. పాలనాపరంగా ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి వేతనాలతో పాటు వాలంటీర్లకు పారితోషికం, శిక్షణా తరగతులకు హాజరయ్యే వారికి కరువు భత్యం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారు. ఎన్నికల సంఘం ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ప్రచారం చేయడం, అభ్యర్థుల ఎన్నికల ప్రచార పర్యవేక్షణ, సున్నితమైన పోలింగ్ బూత్ ల వద్ద అవకతవకలు జరగకుండా సజావుగా పూర్తి పారదర్శకంగా జరిగేందుకు వీడియో రికార్డింగ్ చేయడం, ఎన్నికల అనంతరం ఈవీఎంలకు పకడ్బందీగా సీళ్లు వేసి పూర్తి బందోబస్తుతో ఎన్నికల లెక్కింపు తేదీ వరకు భద్రతా కేంద్రాలకు తరలించి అక్కడ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం, చివరిగా లెక్కింపు కేంద్రాలకు తరలించి అక్కడ ఓట్ల లెక్కింపు తరువాత ఫలితాలను వెల్లడించి గెలుపొందిన అభ్యర్థులకు ధృాఎవీకరణ పత్రాలను అందచేయడానికి భారీ మొత్తంలో ఖర్చవుతుంది. భారత ఎన్నికల సంఘం మార్చ్ 22, 2024 న విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్నికల అధికారికి రోజుకు రూ. 350, పోలింగ్ అధికారులకు రోజుకు రూ. 250 మరియు సహాయ సిబ్బందికి రోజుకు రూ. 200, చెల్లిస్తుంది.దేశంలోని ప్రతి ఓటరుకు 2 కిలోమీటర్లకు మించకుండా పోలింగ్ బూత్ అందుబాటులో ఉండేలా చూడడంతో పాటు మారుమూలలలో నివసించే ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత భారత ఎన్నికల సంఘం పై ఉంది. కొన్ని రాష్ట్రాలలో ఒకే రోజులో ఎన్నికలు పూర్తవగా, మరి కొన్ని రాష్ట్రాలలో ఎక్కువ సమయం పట్టవచ్చు. 20 కోట్ల జనాభాతో పరిమాణంలో బ్రెజిల్ తో సమానమైన ఉత్తర ప్రదేశ్ లో ఎన్నికల నిర్వహణకు ఏడు రోజులు పడుతుంది. దేశంలోని ప్రతి ఓటరును చేరుకోవడానికి ఎన్నికల విధులు నిర్వహించే దాదావు ఒక కోటి యాభై లక్షల మంది అధికారులు మరియు భద్రతా సిబ్బంది కష్టతరమైనప్పటికీ, ఎడారులు మరియు పర్వతాలను కొన్నిసార్లు పడవలలో, కాలినడకన మరియు గుర్రంపై కూడా ప్రయాణించాల్సి వస్తుంది. ప్రత్యేకించి 2019 ఎన్నికల సందర్భంగా భారత్-చైనా సరిహద్దులో ఉన్న మారుమూల రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్లోని ఒక కుగ్రామంలో నివసించే ఒకే ఒక్క ఓటరు తన హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ అధికారుల బృాఎందం నాలుగు రోజుల పాటు 480 కిలోమీటర్లు (300 మైళ్ళు) ట్రెక్కింగ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం. అంతేకాకుండా 2019 ఎన్నికల సందర్భంగా హిమాలయాలలో 15,256 అడుగుల (4,650 మీటర్లు) ఎత్తన గ్రామంలో పోలింగ్ బూత్ను ఏర్పాటు చేసారు. ఇది ప్రపంచంలోనే ఎత్తన పోలింగ్ స్టేషన్ కావడం మరో విశేషం. ఈ ఎన్నికల సందర్భంగా కూడా, దక్షిణ కేరళ రాష్ట్రంలోని వన్యప్రాణుల అభయారణ్యంలో ఒకటి మరియు పశ్చిమ గుజరాత్ లోని షిప్పింగ్ కంటైనర్తో సహా మారుమూల ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు.ఎన్నికల ప్రచారం కోసం రాజకీయ పార్టీలు ఖర్చు పెట్టే డబ్బు పై ఎలాంటి పరిమితి విధించనప్పటికీ, ఒక్కో అభ్యర్థి ఎన్నికల ప్రచార సామాగ్రి, బహిరంగ సభలు, రవాణా, భోజనం, వసతి తదితర అవసరాల నిమిత్తం లోక్ సభ నియోజకవర్గానికి రూ.95 లక్షలు మరియు శాసన సభ నియోజకవర్గానికి రూ.40 లక్షలకు మించి ఖర్చు పెట్టరాదన్న గరిష్ట పరిమితిని భారత ఎన్నికల సంఘం విధించింది. 1951-52 లో దేశంలో జరిగిన మొట్టమొదటి లోక్ సాభ సాధారణ ఎన్నికలకు ఒక్కో అభార్తికి రూ.25 వేలు (కొన్ని ఈశాన్య రాష్ట్రాలలో రూ.10 వేలు), 1971లో రూ.35 వేలు, 1980లో రూ.1 లక్ష, 1984లో రూ.1.50 లక్షలు (చిన్న రాష్ట్రాల్లో రూ.1.30 లక్షలు, ఒకటి లేదా రెండు నియోజకవర్గాలు ఉండే రాష్ట్రాలలో రూ.1 లక్ష మరియు చండీగఢ్ లాంటి కేంద్రపాలిత ప్రాంతాల్లో రూ.50 వేలు), 1996లో చాలా రాష్ట్రాల్లో రూ.4.50 లక్షలు, 1998 లో రూ.15 లక్షలు, 2004 లో రూ.25 లక్షలు, 2014 లో 70 లక్షల గరిష్ట పరిమితిని విధించింది భారత ఎన్నికల సంఘం.ఇటీవలి కాలంలో వివిధ రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు ప్రచారం కోసం అధిక సొమ్మును కేటాయిస్తున్నాయి. ఇండియన్ ఎక్స్ ప్రెస్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 2019లో 32 జాతీయ మరియు రాష్ట్ర పార్టీలు ఉమ్మడిగా ఖర్చు చేసిన రూ.2,994 కోట్లలో, రూ.529 కోట్లను నేరుగా తమ తమ అభ్యర్థులకు అందించాయి. 2009 ఎన్నికలలో ఆరు జాతీయ పార్టీలకు చెందిన 388 లోక్ సభ సభ్యులు రూ.14.20 కోట్లు అందుకున్నట్లు, 2014 ఎన్నికలలో ఐదు జాతీయ పార్టీల నుండి గెలుపొందిన 342 అభ్యర్థులు ఉమ్మడిగా రూ.75.60 కోట్లు అందుకున్నట్లు తమ డిక్లరేషన్ పత్రాలలో వెల్లడించినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ తెలిపింది. లోక్ సభ ఎన్నికలు పూర్తయిన తరువాత 90 రోజులలో రాజకీయ పార్టీలు మరియు 30 రోజులలో అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా తమ పూర్తి ఖర్చుల వివరాలను భారత ఎన్నికల సంఘానికి సమర్పించవలసి ఉంటుంది.

ఒకే దేశం ఒకే ఎన్నికలు అంశంపై దేశంలో లోక్ సభ మరియు వివిధ రాష్ట్రాల శాసన సభలకు ఏక కాలంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అధ్యక్షతన 9 మంది సభ్యులతో ఏర్పాటైన బృాఎందం తమ సానుకూల నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందించింది. ఈ ప్రక్రియ పారదర్శకంగా, పరిపాలనా సౌలభ్యంగా ఉండడమే కాక దేశాభివృాఎద్ధికి బాటలు వేస్తుందని అభిప్రాయపడింది.

# ఓట్ల పండగ దినాల్లో కొన్ని సంగతుల సరదాలు

జోస్యుల వేణుగోపాల్
9440436806

నరనరానా రాజకీయ రుచి మరిగిన కార్యకర్తలకు, కొంతమంది సామాన్య ఓటర్లకు వేయి పండగలు కలిపిన ఒకే ఒక్క పండగ మరి! నాయకుని కోసం ఉరకలెత్తుతున్న ఉత్సాహంతో భుజాలు జారిపోయేలా జెండా మోస్తున్నందుకు బ్రాండ్లతో నిమిత్తం లేని బ్రహ్మాండమెన బ్రాందీలు, క్వాలిటీతో నిమిత్తం లేని కలర్ ఫుల్ బిర్యానీలు పుష్కలంగా దొరుకుతున్నాయ్. ఏదో లీడర్ జాడలో బెక్మీద ముగ్గురు నలుగురు ఒకరి భుజాలపై మరొకరు ఎక్కి జేజేలు కొట్టుకుంటూ తిరుగుతుంటే అంతరిక్ష ప్రయాణానికి రాకెట్ ఎక్కినంత సంతోషం. రోడ్షోలకు వచ్చి గమ్మత్తుగా, మత్తుగా మందుతోను, ముక్కతోను ఎంజాయ్ చేసినందుకు మండుతున్న ఎండల్లో చెమటలు కార్చేసి వాళ్ళ ఋణం తీర్చుకోవాలి కదా! కొన్నిచోట్ల స్టేజీ మీద ఊవుతున్న ఫ్యాన్లు, మరికొన్నిచోట్ల వెనక అభిమానగణం ఊవుతున్న రంగు రంగుల జెండాలతో ఎండాకాలమెనా గాలికేం తక్కువలేదు. ఇంకా ఒక నెలరోజులపాటు సంపాదించడం లేదని రంకెలు వేసే ఇంటిదీపం ఇల్లాలును కరెన్సీ నోట్లతో నోర్మూయించి సగర్వంగా తలెత్తుకు తిరగవచ్చు. చీప్ లిక్కర్కోసం చీప్గా తల్లిదండ్రులు కొంగుముళ్ళో దాచుకున్న డబ్బు గుంజుకోనక్కర లేదు. ఒత్తిళ్ళులేని, ఒత్తులు లేని చక్కటి కొత్త బూతు పద సాహిత్యం పాండిత్యంలా, డిక్టేషన్లా మళ్ళీ మళ్ళీ చెవులకింపుగా ఎంజాయ్ చేస్తూ అదనవు భాషా పరిజ్ఞానాన్ని వంటబట్టించుకోవచ్చు.

పొద్దుటే మొదలు పెట్టిన ప్రయాణంలో గుర్తుతెలియని బ్రాండ్ల మద్యం గుత్తగా సేవించి తలకెక్కిన కిక్కుతో గుర్తులు, ఫొటోలు, కండువాలు, చూసి చూసి, కరపత్రాలు, చదివి, చదివి, బోర్ కొడితే మధ్యాహ్నం నుంచి ఆరోగ్యం చెడగొట్టని క్వాలిటీ మద్యం అందించే మరో పవర్ఫుల్ నాయకుని నీడలో సేదదీరి, అక్కడ మంచి లిక్కర్ని గుటకేసి, ఫైవ్స్టార్ బిర్యానీని లాగించి, డి.జె. బాక్సుల ఢిల్లు సాంగుల్ని ఝల్లుమని వినిపించే మరో రంగు జెండా పట్టుకొని రెపరెపలాడించవచ్చు. భుజాన పార్టీ కండువా వేసుకుని పిడికిలి బిగించి నినదిస్తుంటే తాగకపోయినా తూలుడొస్తూనే ఉంది. తనకు సొంతబలం లేక దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ రంగుల జెండాలన్నీ మిక్సీలో వేసి మిళిమితం చేసినట్లుగా తయారు చేసిన మూడురంగుల జెండాను చూస్తే తమ ఎజెండానే మర్చిపోయే జాతీయ పార్టీ ఒకటి, తన ప్రతి రెక్కలోను కాషాయ రంగుతోపాటు అన్ని రంగుల జెండాల వారిని తమలో కలిపి కడిగి పునీతం చేసి ఒక జెండాగా తయారుచేస్తున్న కమలం పరిమళం ముక్కువుటాలకు తగిలితేనే ముచ్చెమటలు పోసే మరో జాతీయ పార్టీ, ఇద్దరూ కుంటి నడకన జనం గొంతు తడపకుండా ఎక్కడో దూరంగా పారుతున్న జీవనదుల్లా దేశమంతా పాకాలని చూస్తూ జీవితాంతం మనల్ని ఏలాలని పరితపిస్తున్నాయి. ఎక్కడో రాయిదెబ్బ తగిలితే బడబడా కారుతున్న రక్తం కూడా పార్టీ గుర్తులా కనపడుతుందని ఎవరో మహానుభావుడు గొణక్కుంటుంటే పొద్దున్నుంచి అన్నిచోట్లా బ్రాండ్లతో పనిలేకుండా తాగిన మత్తు ఒక్కసారిగా దిగిపోయి మళ్ళీ మద్యంకోసం పరుగెట్టి మరో పంచన చేరాల్సి వస్తోంది.

ఇతర రాష్ట్రాలకు వెళ్ళే ఓపిక, తీరిక లేదుగాని పరప్రాంతపు కొత్త మాండలిక భాషలు, ఇంపోర్టెడ్ మత్తులు, కౌగిలింతల కత్తులు, వారంటీలు, గ్యారంటీల ఉచితాల వింతల విద్దూరాలెన్నో చూసి పుష్పకవిమానమెక్కిన అనుభూతిని పొందగలిగేవాళ్ళం. ఈ గోల ఇలా ఉంటే వుట్టకొడుగుల్లా వచ్చిన సర్వేల్లోని విరుద్ధవు ఫలితాలు, మేధావులెన ఆక్టోపస్లు చెప్పే జాతక చక్రాలు, కొత్త కవుల, కొత్త గొంతుల కొత్త పాటలు వినలేక కర్ణభేరి ఖంగున చెవులు మూసుకుంటోంది. నెత్తిన ఖద్దరు టోపీ పెట్టుకుని, దాని పక్కనే గాలికోసం ఒక ఫ్యాన్ తగిలించుకొని, జేబులో కమలం పువ్వు, భుజాన కొడవలి, ఒక చేతిలో చీపురు, మరో చేతిలో గాజు గ్లాసు, దానిలో వివిధ చోట్ల లభ్యమెన మిక్సింగ్ బ్రాండ్ల మద్యం పోసుకుని విరిగిన సైకిలెక్కి వీధులెంట ఊరేగుతున్న నిబద్ధుడెన ప్రతి కార్యకర్తకు ఈ ఎలక్షన్ల కిక్కే వేరబ్బా! అయినా ఇంట్లో ఉన్నా, బయట ఉన్నా, మెళుకువగా ఉన్నా, నిద్రపోతున్నా, గంట కొకరు వచ్చి మాకే ఓటేయమని నన్ను రౌండప్ చేసి కన్ఫ్యూజ్ చేస్తే ఆ కన్ఫ్యూజన్లో నేనెవరికి ఓటేస్తానో నాకే తెలియదు. నేను నోటా జోలికి వెళ్ళకుండా నన్ను ఆలోచించుకోనివ్వండి ప్లీజ్!

# వరుస లాభాలకు బ్రేక్

## 600 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో వరుస లాభాల్లో దూసుకెళ్లిన మన మార్కెట్లు.. వారాంతంలో నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలకు తోడు బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, కోటక్ బ్యాంక్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ 600 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 22,400 స్థాయికి దిగొచ్చింది. సెన్సెక్స్ ఉదయం 74,509.31 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి వెళ్లింది. ఏ దశలోనూ కోలుకోలేదు సరికదా.. మరింత నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలోనే ఇంట్రాడేలో 73,616.65 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 609.28 పాయింట్ల నష్టంతో 73,730.16 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 150 పాయింట్లు నష్టపోయి 22,419.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.35గా ఉంది.







### ప్రయాణీకుల కోసం
## కార్డ్ మైల్స్‌ని ప్రారంభించిన ఎస్బీఐ

ముంబై : భారతదేశపు అతిపెద్ద ప్యూర్-ప్లే క్రెడిట్ కార్డ్ జారీచేసే సంస్థ అయిన ఎస్బీఐ కార్డ్, తన మొదటి ట్రావెల్-ఫోకస్డ్ కోర్ క్రెడిట్ కార్డ్, ఎస్బీఐ కార్డ్ మైల్స్ యొక్క మూడు వేరియంట్లను ఈరోజు ముంబైలో ప్రారంభించింది. ఈ కార్డ్ అన్ని రకాల ప్రయాణీకులకు సంపూర్ణ ప్రయాణ ప్రయోజనాలను అందించడానికి ఉద్దేశించబడింది - ట్రావెల్ ఆస్పిరర్స్ నుండి తరచుగా ప్రయాణించే వారి నుండి ప్రయాణ ప్రేమికుల వరకు. ఎస్బీఐ కార్డ్ మైల్స్ ట్రావెల్ క్రెడిట్లను ఎయిర్ మైల్స్ మరియు హోటల్ పాయింట్లుగా మార్చడం, ప్రతి ట్రావెల్ బుకింగ్పై వేగవంతమైన రివార్డ్లు మరియు ఎయిర్పోర్ట్ లాంజ్ యాక్సెస్ వంటి ఇతర అద్భుతమైన ఫీచర్లను అందిస్తుంది. రిడెంప్షన్ యొక్క సంపూర్ణ ఎంపికతో కార్డ్ హోల్డర్లను ఎంపవర్ చెయ్యడం, ఎయిర్ విస్తారా, ఎయిర్ ఇండియా, స్పైస్జెట్, ఎయిర్ ఫ్రాన్స్- కెఎల్ఎం, ఎతిహాద్ ఎయిర్వేస్, ఎయిర్ కెనడా, థాయ్ ఎయిర్వేస్, క్వాంటాస్ ఎయిర్వేస్, ఐటిసి హోటల్స్, ఐహెచ్జి హోటల్స్ రిసార్ట్లతో సహా 20 పైగా ఎయిర్లైన్ మరియు ఇతర హోటల్ బ్రాండ్లకు కార్డ్ భాగస్వాములు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ దినేష్ కుమార్ ఖరా మాట్లాడుతూ, బలమైన ఆర్థిక వృద్ధి మరియు బలమైన వినియోగ దృశ్యం ప్రపంచంలో భారతదేశ స్థానాన్ని నొక్కిచెప్పాయి. ట్రావెల్ సెక్టార్లో కూడా, నేడు, ఆసియా మరియు యూరప్తో సహా అనేక దేశాలలో అవుట్బౌండ్ ట్రావెల్ కోసం భారతదేశం కీలకమైన మూల మార్కెట్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారతీయ వినియోగదారుల కోసం ప్రయాణ అనుభవాలను పునర్నిర్వచించే బలమైన ఉత్పత్తి అయిన ఎస్బీఐ కార్డ్ మైల్స్ ని ప్రారంభించినందుకు నేను ఎస్బీఐ కార్డ్ని అభినందిస్తున్నాను. అన్నారు.

## డైమండ్ ఇండస్ట్రీపై సిఎస్ఆర్ ప్రయత్నాలు సానుకూలం



ఆధునిక సహజ వజ్రాల పరిశ్రమ నేరుగా ప్రభావం చూపే బాధ్యతాయుతమైన చర్యలను చేపట్టడం ద్వారా మెరుగైన రేపటి కోసం స్థిరమైన వాతావరణానికి కట్టుబడి ఉంది. బిలియన్ సంవత్సరాల నాటి ప్రకృతి సృష్టి, నిజమైన వజ్రాలు అరుదైన, ప్రత్యేకత, మదర్ ఎర్త్ యొక్క బాధ్యతాయుతమైన ఛాంపియన్లుగా ఉండాలనే నిబద్ధత యొక్క అద్భుతమైన కథను తెలియజేస్తాయి. ఈ ఎర్త్ డే, ప్రముఖ డైమండ్ తయారీదారులు, నేచురల్ డైమండ్ కౌన్సిల్ రోజీ బ్లూ, శివమ్ జ్యువెల్స్, జ్యువెలెక్స్, డయాంకో, డయారో పరిశ్రమ భాగస్వాములు తమ పరిరక్షణ ప్రయత్నాల ప్రభావాన్ని వెలుగులోకి తెచ్చారు. వారి కార్యక్రమాలు కమ్యూనిటీ డెవలప్‌మెంట్, విద్య, ఆరోగ్య సంరక్షణతో పాటు జంతు సంక్షేమాన్ని సులభంగా యాక్సెస్ చేయడం, ఆర్థిక వ్యవస్థలు, సమాజానికి విస్తృతంగా దోహదపడుతుండగా, ప్రపంచ ఎర్త్ డే సందర్భంగా, మేము ఈ పరిశ్రమ ప్రముఖుల నుండి కొన్ని కీలక పర్యావరణ ప్రయత్నాలను జరుపుకుంటాము. రోజీ బ్లూ 'రోజీ బ్లూ గోయింగ్ గ్రీన్' అనే శక్తివంతమైన వ్యూహాన్ని అభివృద్ధి చేసింది. ఇది శక్తి నిర్వహణపై దృష్టి సారిస్తుంది. వారి మొత్తం కార్బన్ పాదముద్రను తగ్గించడంతోపాటు 2030 నాటికి 1.5ఓసి పాత్వేకి అనుగుణంగా తమ జిహెచ్‌సి ఉద్గారాలను తగ్గించేందుకు కృషి చేస్తోంది.

## ఆర్ఈ 100కి చేరిన శ్రీ సిమెంట్




వేస్ట్ హీట్ రికవరీ ఆధారిత ప్లాంట్ల నుండి విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రపంచ సిమెంట్ పరిశ్రమలో అత్యధిక స్థానంలో ఉంది భారతీయ సిమెంట్ పరిశ్రమలో అత్యధికంగా 55% కంటే ఎక్కువ గ్రీన్ పవర్ వినియోగాన్ని కొనసాగించడం పెట్టుబడి పెట్టిన రూ. 236 మెగా వాట్ల సౌర పవన విద్యుత్ ప్లాంట్ల ...ఇన్‌స్టాలేషన్లలో... 1050 కోట్లు. తదుపరి పెట్టుబడి రూ. 5 రాష్ట్రాల్లో 148 మెగావాట్ల ప్లాంట్లను నెలకొల్పేందుకు 25లో 700 కోట్లు ప్రణాళిక చేయబడింది. భారతదేశంలోని అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారులలో ఒకటైన శ్రీ సిమెంట్, క్లైమేట్ గ్రూప్ నేతృత్వంలోని ప్రపంచవ్యాప్త చొరవ, తమ కార్యకలాపాలన్నింటికీ 100 శాతం పునరుత్పాదక విద్యుత్‌గా మార్చుకోవాలని వాదిస్తూ, ఆర్ఈ100 చొరవలో తన సభ్యత్వాన్ని గర్వంగా ప్రకటించింది. . శ్రీ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ మాట్లాడుతూ, ఆర్ఈ100 చొరవలో చేరడం అనేది ఆధునిక మరియు గ్రీన్ బిల్డింగ్ మెటీరియల్ కంపెనీగా మారే దిశగా మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన అడుగు. మా కార్యకలాపాలను 100% పునరుత్పాదక విద్యుత్గా మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము. వినియోగం, పునరుత్పాదక విద్యుత్ అవస్థాపనలో పెట్టుబడులను వేగవంతం చేయడం మా లక్ష్యం అన్నారు.

## జెఎస్ఏలో తిరిగి చేరిన హర్షవర్ధన్ అబ్బూరి



దేశ ప్రధాన న్యాయ సంస్థలలో ఒకటైన జెఎస్ఏ అడ్వకేట్స్, సొలిసిటర్స్ విశిష్ట న్యాయ నిపుణుడు హర్షవర్ధన్ అబ్బూరిని రిటైన్డ్ పార్టనర్‌గా తిరిగి నియమించినట్లు సగర్వంగా ప్రకటించింది. హర్షవర్ధన్ అబ్బూరి జూనియర్ అసోసియేట్గా మనోజ్ భూక్యాతో కలిసి 18 ఏప్రిల్ 2024 నుండి జెఎస్ఏ హైదరాబాద్ కార్యాలయంలో తిరిగి చేరారు. 2010 నుండి 2012 వరకు మునుపటి పదవీకాలంతో, హర్షవర్ధన్ తిరిగి రావడంతో ఈ ప్రాంతంలో సంస్థ యొక్క వ్యాజ్య పరాక్రమాన్ని బలపరుస్తుంది. అతని నైపుణ్యం వ్యాజ్యం, కార్పొరేట్ వాణిజ్య విషయాలు, ఉపాధి, కార్మిక చట్టాలు మరియు విభిన్న రంగాలలో సలహా సేవలను విస్తరించింది. జాయింట్ మేనేజింగ్ పార్టనర్లు అమిత్ కపూర్ మరియు వివేక్ చాంద్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, హర్షవర్ధన్ని తిరిగి మా కుటుంబంలోకి స్వాగతించడం విశేషం. మేము ప్రాక్టీసుల అంతటా మా సామర్థ్యాలను పటిష్టం చేసుకోవడం కొనసాగిస్తున్నందున వ్యాజ్యం మరియు కార్పొరేట్ వాణిజ్య విషయాలలో అతని నైపుణ్యం అమూల్యమైనది అన్నారు. జెఎస్ఏలో తిరిగి చేరడం పట్ల మాట్లాడుతూ నా వృత్తిపరమైన ప్రయాణాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించిన సంస్థకు తిరిగి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు నా అనుభవాన్ని ఉపయోగించుకుని, ఉత్తేజపరిచే. అవకాశం నిజంగా ఉంది అన్నారు.

## నెస్లే ఇండియా నెస్ ప్రెసో వచ్చేసింది

ప్రత్యేకమైన కాఫీల శ్రేణితో ప్రీమియం కాఫీలో అగ్రగామిగా అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నెస్ ప్రెసో 2024 చివరి నాటికి దేశంలో ప్రారంభించబడుతుంది. నెస్ ప్రెసో కాఫీలు మరియు మెషీన్లు సాధారణ, వృత్తిపరమైన వినియోగదారులకు సేవలందించేందుకు ఒరిజినల్ మరియు ప్రొఫెషనల్ సిస్టమ్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటాయి. ఇతర ముఖ్య నగరాలకు విస్తరించే ముందు, మొదటి నెస్ ప్రెసో బోటిక్ ఢిల్లీలో ప్రారంభం కానుంది. నెస్ ప్రెసో ఇ-కామర్స్ ప్లాట్ఫామ్ల ద్వారా ఆన్లైన్లో కూడా విక్రయించబడుతుంది. ఈ ఆవిష్కరణ నెస్లే ఇండియా ప్రీమియం కాఫీ ఆఫర్లను మెరుగుపరుస్తుంది.

### మహేష్ బాబు, రాజేంద్రప్రసాద్‌లతో
# అభిబస్ సరికొత్త ప్రచారం

హైదరాబాద్: ఆన్‌లైన్ బస్-టికెటింగ్ ప్లాట్‌ఫాం అభిబస్ తాజాగా టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు, కామెడీ కింగ్ రాజేంద్ర ప్రసాద్‌లతో సరికొత్త ప్రచార ప్రకటనలను విడుదల చేసింది. ఈ వేసవి నుండి ప్రారంభించి సంవత్సరం పొడవునా వివిధ పండుగ సీజన్లలో ఈ ప్రకటనల సిరీస్ ప్రసారం అవుతుంది. ఎఫ్2, సరిలేరు నీకెవ్వరు ఫేమ్ అనిల్ రావిపూడి ఈ కొత్త ప్రచార కార్యక్రమానికి దర్శకత్వం వహించారు. దేశవ్యాప్తంగా లక్షల మంది ప్రయాణికులకు ఆఖరు నిమిషంలోనూ టికెట్ బుకింగ్ సదుపాయాన్ని అందించే అభిబస్ ప్రత్యేకతను చాటిచెప్పేలా ఈ ప్రకటనలు ఉంటాయి. ఈ ప్రకటనలు టీవీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారమవుతాయి. ఇవాళ విడుదల చేసిన మొదటి టీవీసీ బాబాయ్, అబ్బాయిల మధ్య సరదా వాగ్వాదంతో కూడుకున్నదై ఉంటుంది. బాబాయ్ (రాజేంద్ర ప్రసాద్) తన పరీక్ష కోసం సిద్ధమవుతున్న సన్నివేశంతో ప్రకటన ప్రారంభమవుతుంది; అభి (మహేష్ బాబు) గదిలోకి వచ్చి, ఏం చేస్తున్నారని ఆయన్ను అడుగుతారు.

పరీక్షల్లో తను టాప్ వస్తానని కనకంకి హామీ ఇచ్చినట్లు బాబాయ్ చెప్తారు. ఇక అక్కడ తను చేయాల్సిందేమీ లేదని అర్థమైన అభి మరేమీ మాట్లాడకుండా వెళ్లిపోవడానికి సిద్ధమవుతారు. ఇంతలో తిరుపతికి వెళ్లొద్దామంటూ అభిని బాబాయ్ అడుగుతారు. అక్కడి నుండి పలు హాస్యభరిత పరిణామాలు చోటు చేసుకుంటాయి. చివరికి, వేగవంతమైన, నిరాటంకమైన అభిబస్ బుకింగ్ ప్రక్రియను హైలైట్ చేస్తూ, వారు ఆఖరు నిమిషంలో



బస్సు పట్టుకుని తిరుపతికి బైల్దేరతారు. అభిబస్కి గల ఉత్తేజకరమైన, ఉత్సాహవంతమైన ఇమేజ్‌కి అనుగుణంగా ఉండే విధంగా ఈ ప్రచార కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ, కామెడీ టైమింగ్‌లకు పేరొందిన కారణంగా మహేష్ బాబు, రాజేంద్ర ప్రసాద్‌ల డైనమిక్ ద్వయం ఈ యాడ్ కోసం ఎంచుకోబడింది. హాస్యాన్ని జోడిస్తూ, అందరూ తమకు అన్వయించుకునే విధంగా ఉండాలన్న లక్ష్యంతో తీర్చిదిద్దిన ఈ ప్రకటనలు ఆసాంతం వారిద్దరి మధ్య హాస్యభరిత వాగ్వాదంతో సాగుతాయి. కస్టమర్లకు సంతృప్తినిస్తూ, నాణ్యతకు సంబంధించిన హామీలను నిలబెట్టుకునే బ్రాండ్స్ అంటే ఒక నటుడిగా నాకు ఎంతో గౌరవం. నేను గత ఎనిమిదేళ్లుగా కలిసి పని చేస్తున్న అభిబస్ అటువంటి బ్రాండ్స్‌లో ఒకటి. నిరాటంకమైన ప్రయాణ అనుభూతులు, విశ్వసించదగ్గ విధంగా బస్ సర్వీసులను అందించడంలో వారి నిబద్ధత ప్రశంసించతగినది. సర్వీసులను అందించడంలో నిలకడ, విశ్వసనీయతను నిలబెట్టుకునే బ్రాండ్‌తో కలిసి పనిచేయడం సంతోషకరమైన విషయం. రాబోయే రోజుల్లోనూ ఈ భాగస్వామ్యం ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నాను అని టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు చెప్పారు.

### ఎంఎస్ఎం రిటైలర్లను మెరుగుపరిచే
# జిఎస్‌టి సంస్కరణలు




హైదరాబాద్, : హైదరాబాద్ యొక్క రిటైల్ ఎకో సిస్టమ్ ఎంఎస్ఎంఈలుగా ఎదుగుతుంది. హైబ్రిడ్ మోడల్స్‌ని ఉపయోగిస్తుంది. ఇది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ చానల్స్‌ని కలిపి మెరుగైన వినియోగదారుని అనుభవాన్ని అందిస్తుంది. హైదరాబాద్ రిటైల్ సమిట్ 2024 ని రిటైలర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఏఐ) వారు నిర్వహించారు. పారిశ్రామిక నిపుణులు అందరూ ఒక దెగ్గర చేరి సవాళ్లను నెరవేర్చుకోవడానికి, రిటైల్ విభాగంలో ఉన్న అవకాశాలను చూడడానికి ఒకే దగ్గర కూడారు. భారత రిటైల్‌ని జిఎస్‌టి సంస్కరణలు మెరుగు పరుస్తాయి, అనే టైటిల్ ఉన్న ప్యానల్ చర్చ జరుగుతూ ఉండగా ప్రస్తుత జిఎస్‌టి పాలనలో ఎంఎస్ఎంఈలు ఎదురుకున్న ఇబ్బందులను రిటైలర్స్‌కి తెలియజేసాయి.

వివిధ రాష్ట్రాలలో ఉండే రిటైలర్స్ అతి కష్టమైన పన్నుల విధానాన్ని తెలియజేసారు. వారు ట్యాక్స్ అధికారులు చేసే హింస, బెదిరింపు సన్నివేశాలను దృష్టికి తీసుకొని వచ్చాయి. వారు ప్రతి కార్యాలయంలో అవసరాల కోసం చాలా ఇబ్బందులను ఎదురుకున్నారు. ప్రిన్సిపల్ ప్లేస్ ఆఫ్ బిజినెస్‌ని రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరి చేసాయి.

పనితీరులో ఉండే ఇబ్బందులను, వర్కింగ్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్‌లో అసమర్థతను పరిచయం చేసాయి. అలాగే, అదనపు ప్రాంగణాల కోసం జిఎస్‌టి సర్టిఫికెట్లను అప్‌డేట్ చేయడం అనేది అడిషనల్ ప్లేస్ ఆఫ్ బిజినెస్ (ఏపిఓబి) రిజిస్ట్రేషన్ కోసం సుదీర్ఘ నిరీక్షణ వ్యవధితో సంక్లిష్టంగా ఉంటుంది. చర్చలు జరుగుతున్నప్పుడు వాటాదారులు కూడా ఎంఎస్ఎంఈ లకు జిఎస్‌టి కాంప్లియెన్స్‌ని ఎలా సులభతరం చెయ్యాలి అనే డిజిటల్ పరిచయాన్ని ప్రభుత్వం డిజిటల్ ఇనవోయిసింగ్ ద్వారా ప్రవేశపెట్టింది. దీని వల్ల కాగితం మీద చేసే పని తగ్గుతుంది, తప్పులు తగ్గుతాయి, సామర్థ్యం పెరుగుతుంది. అలాగే జీఎస్టి నిబంధనలలో ఒకే హోమ్ స్టేట్ పిపిఓబి మోడల్‌ను స్వీకరించడం వలన రిటైలర్లకు కార్యాచరణ సౌలభ్యం పెరుగుతుంది. తోటి వారితో పని చేసే ప్రదేశాలలో సవాళ్లను పరిష్కరిస్తూ, వర్గీకరణ, పన్నుల సమస్యలను పరిష్కరించడానికి వాటాదారులు తమ ప్రత్యేక స్వభావానికి అనుగుణంగా స్పష్టమైన మార్గదర్శకాల అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆందోళనలను పరిష్కరించడానికి, పరస్పరం అంగీకరించే పరిష్కారాలను ఏర్పాటు చేయడానికి రిటైలర్లు, పన్ను అధికారుల మధ్య సహకారం కీలకమైనదిగా హైలైట్ చేయబడింది. అదనంగా, పన్ను బాధ్యతలను ఆప్టిమైజ్ చేయడానికి, నగదు ప్రవాహ నిర్వహణను మెరుగుపరచడానికి, ఎలాంటి ఇబ్బంది లేని పరోక్ష పన్ను పాలన కోసం పన్ను పరిపాలనను క్రమబద్ధీకరించడానికి కేంద్ర పన్ను యొక్క క్రాస్- యుటిలైజేషన్‌ని ప్రతిపాదించింది. జీరో హారం సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సిఈవో గణేష్ పన్సరే మాట్లాడుతూ... ఇన్ని సంవత్సరాలుగా మా వ్యాపారం 20 రెట్లు విస్తరించింది మరియు చాలా బాగా సాగుతుంది.

ఇది యమజాన్ లాంటి ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్స్ యొక్క సౌకర్యాన్ని, మద్దతు ని పెంచాయి. ఈ ఎనలేని ఎదుగుదల కారణంగా మేము చాలా సవాళ్లను ముఖ్యంగా జిఎస్‌టి నీయంత్రణలకు మారడం వంటి వాటిని ఎదురుకున్నాము. విడి జిఎస్‌టి రిజిస్ట్రేషన్‌లను ప్రతి ఒక్క రాష్ట్రానికి సురక్షితంగా చెయ్యడం వంటి కోరికలను తీర్చాయి. ఇవి మన్నికని తగ్గిస్తాయి. ఒక జాతి, ఒక్క జి ఎస్ టి పాలసీ ద్వారా ఒక్క పిపిఓబి సఫిక్స్‌లను పెంచి వివిధ రాష్ట్రాలలో రిజిస్ట్రేషన్స్ యొక్క కష్టాన్ని ఎత్తి చూపించాయి అని అన్నారు.

## ఉత్తమ రియాల్టీ బ్రాండ్‌గా 'బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్'

హైదరాబాద్ : రియల్ ఎస్టేట్ పరిశ్రమలో అగ్రగామిగా పేరుగాంచిన బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ).. ఈటీ నౌ ద్వారా 2024లో ఉత్తమ రియాల్టీ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు రియల్ ఎస్టేట్ మార్కెట్లో అగ్రగామిగా తన స్థానాన్ని పటిష్ఠం చేస్తుంది. ఈ సందర్భంగా బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ సీఎండీ మల్లికరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ గుర్తింపు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. బీబీజీ అగ్రస్థానానికి చేరుకోవడంలో కస్టమర్ల సంతృప్తి పట్ల తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. ఉత్తమ ప్రాజెక్టులు, అసమానమైన కస్టమర్ సేవలు అందించడంలో అంకితభావం ఎనలేనిదన్నారు. ఒక సాధారణ వ్యక్తి కల ఎప్పుడూ భూమిని సొంతం చేసుకోవాలనే ఉంటుందన్నారు. బీబీజీ భారతీయుల కోసం పని చేస్తోందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో అవకాశాలను అందించడం ద్వారా కలలను నిజం చేస్తుందన్నారు. బీబీజీ విజయగాథ సమగ్రత, పారదర్శకత, ఆవిష్కరణల పునాదిపై నిర్మించబడిందని తెలిపారు.

మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన నిపుణుల బృందం ఎంతో మంది సొంతింటి కలలకు చేదోడుగా ఉంటుందన్నారు. తమ కస్టమర్లకు 'ది ల్యాండ్ ఆఫ్ ప్రాస్పెరిటీ'ని అందించడానికి నాయకత్వం వహిస్తున్నామని పేర్కొన్నారు. వరుసగా మూడో సంవత్సరం ఈటీ నౌ ద్వారా బెస్ట్ రియాల్టీ బ్రాండ్‌గా గుర్తించబడడం గౌరవంగా ఉందన్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం మా టీమ్ కృషి, అంకితభావం, అభిరుచికి నిదర్శనమన్నారు. కస్టమర్లకు అసాధారణమైన విలువను, నాణ్యతను అందించడం ద్వారా రియల్ ఎస్టేట్ ల్యాండ్ స్కేప్‌లో విప్లవాత్మక మార్పులకు కట్టుబడి ఉన్నామన్నారు. బీబీజీ దృష్టి రియల్ ఎస్టేట్‌కు మించి విస్తరించిందన్నారు. బాలికా సాధికారతకు కట్టుబడి ఉన్నామన్నారు. 2040 నాటికి రెండు మిలియన్ల




మంది బాలికల జీవితాలను లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గాంధీ ప్రపంచ దృష్టి కోణానికి అనుగుణంగా.. సమాజ సేవలో పాలు పంచుకుంటున్నామని పేర్కొన్నారు. భూమిని కలిగి ఉండటం ద్వారా సురక్షితమైన, దీర్ఘకాలిక పొదుపునకు అవకాశం ఉంటుందన్నారు.

## ఐఐఐటి హైదరాబాద్, ఐ హబ్ -డేటాతో మైనస్ జీరో భాగస్వామ్యం

హైదరాబాద్ : దేశంలో అటానమస్ డ్రైవింగ్ టెక్నాలజీని అభివృద్ధి చేసే దిశగా భారతదేశంలోని ప్రముఖ అటానమస్ డ్రైవింగ్ టెక్నాలజీ స్టార్టప్ అయిన మైనస్ జీరో, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హైదరాబాద్ (ఐఐఐటి - హెచ్) మరియు ఐ - హబ్ డేటా తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం అటానమస్ డ్రైవింగ్ , ఏఐ పరిశోధనతో పాటుగా భారతీయ పరిస్థితుల కోసం ప్రపంచ స్థాయి డేటాసెట్ క్యూరేషన్ సహా స్వయంప్రతిపత్త డ్రైవింగ్ సహకార పర్యావరణ వ్యవస్థను రూపొందించాలని భావిస్తోంది. ఈ సహకారం ఐఐఐటి -హైదరాబాద్ అకడమిక్ మరియు



రీసెర్చ్ నైపుణ్యంతో పాటు భారతీయ డ్రైవింగ్ పరిస్థితుల ద్వారా ఎదురయ్యే ప్రత్యేక సవాళ్లను పరిష్కరించడానికి మైనస్ జీరో యొక్క పరిశ్రమ నైపుణ్యాన్ని మిళితం చేస్తుంది. మైనస్ జీరో సీఈఓ, సహ వ్యవస్థాపకుడు గగన్‌దీప్ రీహాల్ మాట్లాడుతూ ప్రపంచ ఏఐ రేసులో భారతదేశం స్పష్టమైన వైఖరిని తీసుకుంటుండడంతో, భారతదేశంలోని ఫౌండేషనల్ ఏఐ పరిశోధనను కొనసాగించడానికి పరిశోధకులను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి పరిశ్రమ, విద్యాసంస్థల మధ్య సన్నిహిత సహకారం చాలా కీలకం అని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా, రెండు సంస్థలు ఏఐ ఆవిష్కరణ యొక్క సరిహద్దులను మరింతగా అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం అత్యాధునిక పరిశోధన, సాంకేతికత అభివృద్ధిని సులభతరం చేయడంలో ఐ హబ్ -డేటా యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.

### తొలిసారి యుఎస్‌లో ఆహా తెలుగు
## ఇండియన్ ఐడల్ ఆడిషన్స్




హైదరాబాద్: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు, ప్రేమికుల నుంచి ప్రశంసలు పొందిన సింగింగ్ రియాలిటీ షో ఆహా తెలుగు ఇండియన్ ఐడల్. ఇప్పటికే రెండు సీజన్స్‌తో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన ఈ రియాలిటీ షో మూడో సీజన్ త్వరలోనే మెప్పించటానికి సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఆడిషన్స్‌కు సంబంధించిన తేదీలు వెల్లడి కావటంతో ప్రోగ్రామ్ లో పాల్గొనాలనుకునే వారితో పాటు సంగీత స్వర సాగరంలో ఉవ్విళ్లూరే అందరిలోనూ ఉత్సాహం నెలకొంది. ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ 3 కోసం మెగా ఆడిషన్స్ మొదటిసారి యుఎస్‌లో ప్రారంభం కానుండటం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ రెండు సీజన్స్‌కు సంగీత ప్రేమికులు, ప్రేక్షకుల నుంచే కాకుండా ఔత్సాహిక గాయకుల నుంచి చాలా గొప్ప స్పందన వచ్చింది. టెలివిజన్ రంగంలో ఈ కార్యక్రమం సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేసింది. దీంతో మూడో సీజన్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. దీన్ని అందుకునేలా ఉంటుందని వాగ్దానం చేస్తోంది ఆహా. అందుకు కారణం ఏకంగా పదివేల మంది ఔత్సాహిక గాయకులు ఇందులో పాల్గొనబోతున్నారు. అందులో నుంచి 12 మంది మాత్రమే ఫైనల్ రౌండ్‌కు చేరుకుంటారు. ఇప్పుడు ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ 3 అదే ఉత్సాహంతో సరికొత్త ప్రయాణాన్ని ఉల్లాసకరంగా ప్రారంభించటానికి సిద్ధంగా ఉంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు మాట్లాడే ప్రేక్షకులకు అసాధారణమైన ప్రతిభను వేదిక ప్రదర్శించటమే కాకుండా, సంగీతాభిమానులకు సమానమైన వినోదాన్ని అందించటంలో ఆహా తిరుగులేని నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుంది. మన హైదరాబాద్‌లో మెగా ఆడిషన్లు మే 5న హైదరాబాద్‌లో ప్రారంభం కానున్నాయి. ఔత్సాహిక గాయకులు తమ గాత్ర నైపుణ్యాన్ని ప్రదర్శించి గౌరవనీయమైన టైటిల్ కోసం పోటీ చేయటాని ఈ అద్భుతమైన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతోంది ఆహా.

## స్థిరమైన వృద్ధితో వెల్స్‌పన్ గ్రూప్ ఆదాయాలు

ముంబై హోమ్ టెక్స్‌టైల్స్‌లో గ్లోబల్ లీడర్ వెల్స్‌పన్ గ్రూప్‌లో భాగమైన వెల్స్‌పన్ లివింగ్ లి. తన చివరి తృతీయ మాస ఫలితాలను ప్రకటించింది. 3.6 బిలియన్ల అమెరికన్ డాలర్ల వృద్ధి అందుకున్నట్టు వివరించింది. బి.కె. వెల్స్‌పన్ గ్రూప్ చైర్మన్ గోయెంకా మాట్లాడుతూ కంపెనీ ఆర్థిక ఏడాది24లో 20% గణనీయమైన వృద్ధిని సాధించడం సంతోషదాయకంగా ఉంది, పాట్ 3.4 రెట్లు వృద్ధి చెంది, దాని అత్యధిక వార్షిక ఆదాయాలు, స్థిరమైన లాభదాయకతను నమోదు చేసింది. జిపిటిడబ్ల్యూ సర్టిఫికేషన్ ఏజెన్సీ ద్వారా 'పని చేయడానికి గొప్ప ప్రదేశం'గా గుర్తింపు పొందడం, సర్టిఫికెట్ పొందడం, అన్ని పారామితులలో భారతదేశంలోని టాప్ 100 కంపెనీలలో ఒకటిగా ఉండటం ఒక అద్భుతమైన సాధన. మా ఫ్లోరింగ్ వ్యాపారం 24లో అత్యధిక ఆదాయాలు, లాభదాయకతతో సరికొత్త ఎత్తులను సాధించడం కొనసాగించింది. భవిష్యత్తులో మా వృద్ధికి కీలక సహకారం అందించే మా ఎమర్జింగ్ బిజినెస్‌లన్నీ చివరి తృతీయం24లో రాబడిలో 26% పెరుగుదలను నమోదు చేశాయి అన్నారు.

## ఐపిఎల్ ఫీవర్‌తో డిటిహెచ్ ఇన్‌స్టాలేషన్ 19% పెరుగుదల

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్ ) దాని 17వ ఎడిషన్ను రికార్డ్-బ్రేకింగ్ ఆరంభంతో ప్రారంభించడంతో, భారత దేశంలోని ప్రముఖ స్థానిక శోధన ఇంజిన్ అయిన జస్ట్‌డయల్, దేశవ్యాప్తంగా డిటిహెచ్ (డైరెక్ట్-టు-హోమ్) ఇన్‌స్టా లేషన్ సేవల కోసం శోధనలలో గణనీ యమైన పెరుగుదలను గమనించింది. ఐపిఎల్ సీజన్ ప్రారంభానికి ముందు కాలంతో పోలిస్తే డిటిహెచ్ ఇన్‌స్టాలేషన్ సేవల కోసం శోధనలు 19% పెరిగాయని జస్ట్‌డయల్ నివేదించింది. ఈ ధోరణి కొనసాగుతుందని, టోర్నమెంట్ పురోగమిస్తున్న వేళ, గత సంవత్సరం కనిపించిన ఆకట్టుకునే 26% పెరుగుదలను అధిగమించవచ్చని భావిస్తున్నారు. ప్రధాన నగరాల్లో, పూణే డిటిహెచ్ ఇన్‌స్టాలేషన్ శోధనలలో 29% పెరుగుదలతో ముందంజలో ఉంది, హైదరాబాద్, కోల్‌కతా, బెంగళూరులు 26% పెరుగుదలను సాధించాయి. ఈ వర్గంలోని అత్యంత జనాదరణ పొందిన శోధనలలో టాటా ప్లే, ఎయిర్‌టెల్ డిజిటల్ వంటి డిటిహెచ్ సర్వీస్ ప్రొవైడర్లు, డిష్ టీవీ, టాటా ప్లే సెట్-టాప్ బాక్స్‌ల కోసం ఇన్‌స్టాలేషన్ సేవలు వంటివి ఉన్నాయి.

### జేఈఈ మెయిన్ 2024లో
## సత్తా చాటిన వేదాంతు విద్యార్థులు




జేఈఈ పరీక్ష ఫలితాల్లో మరియు ట్యూటరింగ్ రంగంలో అగ్రగామిగా ఉన్న సంస్థ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది వేదాంతు. ఇప్పటికే ఎంతోమంది విద్యార్థుల్ని ఐఐటీయన్లుగా తీర్చిదిద్దిన ఘనత వేదాంతుది. తాజాగా వచ్చిన జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష ఫలితాల్లో 1,698 మంది తమ విద్యార్థులు అర్హత సాధించారని ప్రకటించింది వేదాంతు. తమ విద్యార్థులలో 210 మంది 99 పర్సంటైల్ కంటే ఎక్కువ స్కోర్ చేశారని, 641 మంది 97 కంటే ఎక్కువ పర్సంటైల్ స్కోర్ చేశారని ప్రకటించింది వేదాంతు. ఇక వేదాంతులో శిక్షణ పొంది జేఈఈ పరీక్షలో టాప్ స్కోరర్ గా నిలిచారు ప్రణవానంద్ సాజీ. సాజీ జేఈఈ మెయిన్ 2024లో 31వ ర్యాంకుతో ఓవర్సీస్ టాపర్గా గుర్తింపు పొందారు. అంతేకాకుండా, ముగ్గురు వేదాంతు విద్యార్థులు టాప్ 500లో ఉన్నారు. మరోవైపు టాప్ 1000 మందిలో ఆరుగురు వేదాంతు విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకర్లుగా ఉన్నారు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించిన వారిలో 27 మంది వేదాంతు విద్యార్థులు ఉన్నారు. జేఈఈ లాంటి అత్యంత కఠినమైన పరీక్షలకు... చాలా సులువుగా రూపొందించబడిన పరీక్షా కోర్సులు వేదాంతులో ఉంటాయి. మా యాక్టివ్ లెర్నింగ్ మెథడాలజీ విద్యార్థులకు అభ్యాస అనుభవాన్ని అందించడంపై దృష్టి పెడుతుంది. ఇది పరీక్ష యొక్క సూక్ష్మ నైపుణ్యాలను ప్రతిబింబిస్తుంది. వారి నిజమైన సామర్థ్యాన్ని సాధించడానికి సిద్ధం చేస్తుంది. జేఈఈ మెయిన్లో హాజరైన అభ్యర్థులందరికీ మరియు పరీక్షలో ఉత్తీర్ణులైన ఆల్ ఇండియా ర్యాంకర్లకు మేము అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ విజయం మా విద్యార్థులు, మాస్టర్ టీచర్లు, సలహాదారులు, సందేహ నివృణులు, విద్యార్థి సహాయక సిబ్బంది మరియు ఇతరుల సంకల్పం మరియు కృషికి నిదర్శనం అని అన్నారు వేదాంతు సహ వ్యవస్థాపకుడు అకడమిక్స్ హెడ్ ఆనంద్ ప్రకాష్.

సూర్య
హైదరాబాద్
శనివారం
27 ఏప్రిల్ 2024


# కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి నీరాజనం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎల్ఐజి, ఎంఐజి ఫ్లాట్స్ ప్రాంతంలో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మహిళా అభ్యర్థి కావడంతో మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి స్వాగతం పలికారు. ప్రజలతో మమేకం కావాలన్న ఉద్దేశంతో టీ సెంటర్ వద్ద టీ కాసి తాగడం విశేషం. గతంలో మరపుడు లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ప్రజల నుండి ఆశించినంతగా స్పందన రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెలివేరుస్తోంది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ఆమెతో అధికారంలోకి వచ్చిందని ఇప్పటికే ఐదు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పరిష్కరించారని ఎన్నికల తర్వాత మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు తోము వేణు, జస్వంత్ రావు, ప్రవీణ్ కుమార్ 114 డివిజన్ అధ్యక్షులు. బి బ్లాక్ అధ్యక్షురాలు ర్ష్మ ,పొన్నం రజిత, మేకల మైకల్, సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర, రాజేష్ గౌడ్, నళినీకాంత్ భీమ్ రావు, మారుతి, వాణి ,సుజాత, నిర్మల , వెంకటేశ్వరరావు, నాయకురాలు పాల్గొన్నారు.

# వీవీ ప్యాట్ల కేసులో సుప్రీంకోర్టు తీర్పు



అరారియా : వీవీప్యాట్ల కేసులో సుప్రీంకోర్టు తీర్పుపై ఎన్నికల సభలో మోదీ స్పందన అరారియా: ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు

**● విపక్షాలకు చెంపపెట్టు ● ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినం ● సుప్రీం ధర్మాసనం తీర్పుపై స్పందించిన ప్రధాని మోడీ ● భారత రాజ్యాంగాన్ని గౌరవించని కాంగ్రెస్, ఆర్జేడీలంటూ విమర్శలు**

ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసివుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా "రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామ్యాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు అలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది అని ప్రధాని అన్నారు.కర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. కర్ణాటకలో ఓబీసీ కమ్యూనిటీని కాంగ్రెస్ వంచించిందని, ఓబీసీ జాబితాలో ఆర్థిక స్థోమతతో నిమిత్తం లేకుండా ముస్లింలను చేర్చిందని అన్నారు. దీంతో ప్రస్తుతం ఓబీసీల వాటాలోని 27 శాతం రిజర్వేషన్ ముస్లింల ఖాతాలోకి వెళ్లిపోయిందన్నారు. బీహార్తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పద్ధతి అమలు చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మోదీ ఆరోపించారు.

# నోటాకు అత్యధిక ఓట్లు వస్తే ఏమవుతుంది?

**● ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసు ● ఒకే అభ్యర్థి ఉన్నప్పటికీ, ఓటరుకు నోటా ఆప్షన్ ఇచ్చి ఎన్నిక జరపాలి ● నోటా కల్పిత అభ్యర్థిగా సరైన ప్రచారం జరగాలి ● నిబంధనలను రూపొందించాలన్న పిల్పై ధర్మాసనం నిర్ణయం**




న్యూఢిల్లీ... రచయిత, ప్రేరణాత్మక వక్త శివ్ ఖేరా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్), నోటా కంటే తక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులు ఐదేళ్ల పాటు అన్ని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని పేర్కొంటూ నిబంధనలను రూపొందించాలని కోరింది. నోటా కల్పిత అభ్యర్థిగా సరైన, సమర్థవంతమైన ప్రచారాన్ని నిర్ధారించడానికి నిబంధనలను రూపొందించాలని పిల్ కోరింది.
ఖేరా తరవున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ, సూరత్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ను తిరస్కరించడం, ఇతర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎటువంటి ఎన్నికలు లేకుండానే బీజేపీ అభ్యర్థి విజేతగా ప్రకటించిన సందర్భాన్ని ఉదహరించారు. సూరత్లో వేరే అభ్యర్థి లేనందున.. అందరూ ఒకే అభ్యర్థి కోసం వెళ్ళవలసి వచ్చిందని పిటిషనర్ అన్నారు. ఒకే అభ్యర్థి ఉన్నప్పటికీ, ఓటరుకు నోటా ఆప్షన్ ఉంది కాబట్టి ఎన్నికలు జరగాలని పిటిషనర్ అన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో నోటా ఎంపిక అనేది మన ఎన్నికల వ్యవస్థలో ఓటరుకు ఉన్న తిరస్కరించే హక్కు. ప్రస్తుత కాలంలో పౌరులు తిరస్కరించే హక్కుగా నోటాను పరిగణిస్తారు అని పిటిషన్లో పేర్కొన్నారు. మంచి అభ్యర్థులను నిలబెట్టేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడమే నోటా ఆలోచన, ఉద్దేశమని పిటిషనర్ పేర్కొన్నారు. ఒక నియోజకవర్గంలో దాదావు అన్ని అభ్యర్థుల క్రిమినల్ కేసులు పెండింగ్లో ఉన్న సందర్భాలు చూస్తూనే ఉన్నామని.. అప్పుడు ఓటరు చేతిలో నోటా ఒక శక్తివంతమైన ఆయుధమని పిటిషన్లో తెలిపారు. ఎన్నికల సంఘం నోటాను చెల్లుబాటయ్యే అభ్యర్థిగా పరిగణించడంలో విఫలమైందని.. ప్రజాస్వామ్య పాలనలో నోటా చాలా అవసరమని.. వాస్తవానికి నోటా చెల్లుబాటయ్యే ఎంపిక అని ఖేరా దాఖలు చేసిన పిటిషన్లో పేర్కొంది.భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిల్పై నోటీసు జారీ చేస్తూ, ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కూడా. దీనిపై ఎన్నికల సంఘం ఏమి చెబుతుందో చూద్దాం అని పేర్కొంది.

# వీవీ ప్యాట్, ఈవీఎంల క్రాస్ వెరిఫికేషన్ కుదరదు



హైదరాబాద్ : ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ రికార్డులతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల డేటాను 100% క్రాస్ వెరిఫికేషన్ కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం (ఏప్రిల్ 26) తిరస్కరించింది.

**పిటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం**

న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఏప్రిల్ 18న ఉత్తర్వుల కోసం కేసులను రిజర్వ్ చేసినప్పటికీ, బెంచ్ ఎన్నికల సంఘం నుంచి కొన్ని సాంకేతిక వివరణలు కోరడంతో ఏప్రిల్ 24న మళ్లీ జాబితా చేశారు. ఎన్నికల సంఘం ఇచ్చిన సమాధానాలను పరిగణనలోకి తీసుకుని ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాలెట్ పేపర్ ఓటింగ్కు తిరిగి రావాలని, పూర్తి ఈవీఎం-వీవీ ప్యాట్ ధృవీకరణ, ఓటర్లకు వీవీ ప్యాట్ స్లిప్లను అందించడం మొదలైన పిటిషన్లను తిరస్కరించినట్లు జస్టిస్ ఖన్నా కోర్టులో తెలిపారు.
విచారణ సందర్భంగా, భారత ఎన్నికల కమిషన్కు రెండు ఆదేశాలు ఇచ్చామని ధర్మాసనం పేర్కొంది.
ఒక దిశలో సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, సింబల్ లోడింగ్ యూనిట్కు సీలు వేయాలి. ఎస్ఎల్యు కనీసం 45 రోజుల పాటు నిల్వ చేయాలి, అని పేర్కొంది.
సీరియల్ నంబర్లు 2, 3లోని అభ్యర్థుల అభ్యర్థనపై ఫలితాల ప్రకటన తర్వాత మైక్రోకంట్రోలర్ లోని బర్న్ మెమరీని ఇంజనీర్ల బృందం తనిఖీ చేస్తుంది. ఫలితాల ప్రకటన తర్వాత ఏడు రోజులలోవు అలాంటి అభ్యర్థన చేయాల్సి ఉంటుంది.
అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, అభయ్ భక్చంద్ ఛజేద్, అరుణ్ కుమార్ అగర్వాల్ ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన 5 పోలింగ్ స్టేషన్లలో మాత్రమే ఎన్నికల సంఘం ఈవీఎం ఓట్లను వీవీప్యాట్లతో క్రాస్ వెరిఫై చేసే ప్రక్రియకు బదులుగా, అన్ని వీవీప్యాట్లను ధృవీకరించాలని పిటిషనర్లు కోరారు. ఒక ఓటు పోస్ట్ అయ్యి.. నమోదైనట్లుగా లెక్కించబడుతుందని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.అస్పష్టమైన, నిరాధారమైన కారణాలతో ఈవీఎంలు, వీవీప్యాట్ల పనితీరుపై అనుమానం కలిగించే మరో ప్రయత్నమని ఈసీఐ పిటిషన్లను వ్యతిరేకించింది. అదనంగా, అన్ని వీవీ ప్యాట్ పేపర్ స్లిప్లను మాన్యువల్గా లెక్కించడం శ్రమ, సమయంతో కూడుకున్నదని.. అది మాత్రమే కాకుండా.. మానవ తప్పిదం అపరాధం జరిగే అవకాశం ఉంటుందని వాదించింది. పిటిషనర్లు క్లెయిమ్ చేసిన విధంగా ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయలేవని, ఓటర్లకు ఎలాంటి ప్రాథమిక హక్కు లేదని ఈసీఐ వాదించింది.

### మోసం చేయాలనున్న ప్రతిసారీ


# అమరవీరుల స్థూపం గుర్తొస్తది



**● మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చాడంటూ ఎద్దేవా ● పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం.. ● ఆరోజు నువ్వు కచ్చితంగా రాజీనామా చేసి ఇంటికి పోవాలి ● హరీశ్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్**

హైదరాబాద్: మోసం చేయాలనుకునే ప్రతీ సారి హరీర్రావుకు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ సీఎం రేవంతడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన సోషల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, హరీశ్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా?. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటుండు.. రాజీనామా లేఖ అలా ఉండదు.. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారు అని ఎద్దేవా చేశారు.
స్పీకర్ ఫార్మాట్ లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదు. హరీశ్ తెలివి ప్రదర్శిస్తున్నారు.. ఆయన తెలివి మోకాళ్లలో కాదు.. అరికాళ్లలోకి జారినట్టుంది.. హరీశ్..ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్ను కచ్చితంగా స్వీకరిస్తున్నాం.. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం.. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ రేవంత్ సవాల్ విసిరారు.
మరోసారి రాజీనామా లేఖ పేరుతో హరీర్రావు డ్రామాలు చేస్తున్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మండిపడ్డారు. హరీశ్ బీఆర్ఎస్లో ఉద్యోగి మాత్రమే. ఆగస్టు 15లోవు 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పటికే 5 గ్యారెంటీలు అమలు చేశాం. హరీర్రావుకు పర్సనాలిటీ పెరిగింది కానీ.. బుర్ర మాత్రం పెరగలేదు. నీ దగ్గరకు పని కోసం వస్తే మంత్రిగా ఒక్క పని చేయకలేకపోయావు. రాజీనామా పేరుతో మళ్లీ హరీర్రావు జోకర్ అయ్యాడు. బీఆర్ఎస్ పార్టీనే మోసాల పార్టీ, అవినీతి పార్టీ అంటూ మంత్రి కోమటిరెడ్డి దుయ్యబట్టారు.
హరీర్రావుది దొంగ రాజీనామా. మీరు దొంగ దీక్షలు చేసినట్లు ఇప్పుడు చేస్తే నడవదు.ఇవాళ మళ్లీ మోసం చేయానికి వచ్చిండు.. నువ్వు డ్రామాలు ఆడితే ప్రజలు పట్టించుకోరు.. నువ్వు కేసీఆర్ కింద గులాం గిరి చేయాలి తప్ప నిన్ను ఎవరు పట్టించుకోరు.. 20 ఎండ్ల కింద 76 వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దమ్ముంటే మెదక్లో డిపాజిట్ తెచ్చుకో.. బీఆర్ఎస్ పార్టీ జూన్ 4 నుంచి దుకాణం బంద్ అవుతుంది. కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేశారా?. తెలంగాణా వస్తే దళిత ముఖ్యమంత్రి చేస్తా.. లేకుంటే నా మెడ మీద తలకాయ ఉండదు అన్నాడు.. నువ్వు తీసుకోలేదు తలకాయ మమ్మల్ని తీయమంటావా? లేకుంటే దళితులను తీయమంటావా? అంటూ కోమటిరెడ్డి ధ్వజమెత్తారు.

# హాఫ్ సెంచరీ దిశగా భానుడు



హైదరాబాద్... రాష్ట్రంలో ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. హాఫ్ సెంచరీ దిశగా భానుడు పయనిస్తున్నాడు. ఇవాళ రికార్డు స్థాయిలో టెంపరేచర్లు నమోదైన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం నాలుగైదు వరకు కూడా ఎండ వేడిమి తగ్గటం లేదు. రాత్ర సమయాల్లో తీవ్రమైన ఉక్కపోత. ఇటు ఎండ వేడి.. అటు ఉక్కపోతతో జనం సతమతమవుతున్నారు.

**తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు..**

ఇటు రాజధాని నగరంలో ఎండ వేడికి ప్రజలు బయటకు రావాలంటే భయపడ్తున్నారు. 45.6ఓసి ఉష్ణోగ్రతతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఇక నల్గొండ, రామగుండం, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో కూడా భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడుతున్నారు.
అత్యధికంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పెద్దపల్లి జిల్లా మంథనిలో 45.2 డిగ్రీలు, నల్లగొండ జిల్లా నిడమనూరులో 45.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా వెల్గటూరు 45.1 డిగ్రీలు, కరీంనగర్ జిల్లా వీణవంక 45.1 డిగ్రీలు, జగిత్యాల జిల్లా అల్లీపూర్లో 45 డిగ్రీలు, గ్రేటర్ పరిధిలో అత్యధికంగా హాఫీజ్పేట్లో 43.5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండీ వెల్లడించింది. చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా టెంపరేచర్లు నమోదయ్యాయని పేర్కొంది.
ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఎల్లుండి నుంచి రాష్ట్రంలో వర్షాలు కురవనున్నాయని తెలిపింది. ఉరుములు, మెరువులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 28, 29, 30 తేదీల్లో వానలు కురుస్తాయని తెలిపిన వాతావరణ శాఖ.. మరోవైపు మరికొన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొన్నది.

# యుద్ధం చేస్తాం: కేసీఆర్

**● పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వని బిజేపికి ఓట్లెందుకు ● నల్ల చట్టాలు తెచ్చి రైతులను మోసం చేసింది మోడీ కాదా? ● బడేబాయ్..మోడీ..చోటా భాయ్ రేవంత్ రెడ్డికి ఓటు వేసినా వేస్ట్ ● మహబూబ్నగర్లో బస్సు యాత్ర రోడ్ షోలో కేసీఆర్**



మహబూబ్నగర్: పాలమూరు ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వమని బతిమాలినా ప్రధాని పట్టించుకోలేదని అందుకు బీజేపీకి ఓటు వేయాలా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. మహబూబ్నగర్లో శుక్రవారం జరిగిన బస్సు యాత్ర రోడ్షోలో కేసీఆర్ మాట్లాడారు. కేంద్రం నల్ల చట్టాలు తెచ్చి రైతులను మోసం చేసిందని విమర్శించారు. కొత్త రాష్ట్రానికి ఒక్క నవోదయ పాఠశాల బీజేపీ ఇవ్వలేదు. మోటర్లకు మీటర్లు పెట్టాలని మోదీ చెప్పినా నేను అంగీకరించలేదు. బడేబాయ్..మోడీ..చోటా భాయ్ రేవంత్ రెడ్డికి ఓటు వేసినా వేస్ట్. రైతుల మోటార్లకు మీటర్లు కచ్చితంగా పెడతారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదు. ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు ఇవ్వడం లేదు. తెచ్చిన తెలంగాణ కళ్లముందే నాశనం అయితుంటే చూసి ఊర్కోం. యుద్ధం చేస్తాం. బీజేపీ, కాంగ్రెస్ రెండు ఏకమై ప్రాంతీయపార్టీలను దెబ్బతీయాలని చూస్తున్నాయి.దేవుని పేరు చెప్పి ఒకరు..దేవుని మీద ఒట్టు పెట్టి ఒకరు ఓటు అడుగుతున్నారు. రాష్ట్రంలో రైతుబంధు,రైతుబీమా ఉంటుందో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందరం ఏకమై ప్రభుత్వం మెడలు వంచాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# రెండో విడత పోలింగ్ ప్రశాంతం

**● 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ ● త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదు**



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండో విడత పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రివురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది.కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్లో 44.24 శాతం, ఛత్తీస్గఢ్లో 63.32 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్లో 46.50 శాతం, మణిపూర్లో 68.48 శాతం, రాజస్థాన్లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్లో 44.13 శాతం, పశ్చిమబెంగాల్లో 60.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కలిగిస్తారు.

# ఈటలకు న్యాయవాదుల మద్దతు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు న్యాయవాదులు మద్దతు ప్రకటించారు. శుక్రవారం కూకట్ పల్లి కోర్ట్ కాంప్లెక్స్ లో అడ్వకేట్లను కలిసి రాబోయే ఎంపీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో పాటు న్యాయవాదులు కేశవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 3 రోజులుగా రంగారెడ్డి , మల్కాజ్ గిరి కోర్టు, కూకట్ పల్లి కోర్టులలో అడ్వకేట్లను కలిసాను. వారికి సమాజంలో మంచి, చెడులు తెలుసు. ఆ లాయర్లు ఒకటే మాట అన్నారు. ప్రధాని మోదీకి మాత్రమే భారత దేశాన్ని పాలించే సత్తా ఉందని అన్నారు. దేశంలో శాంతి భద్రతలు, దేశ రక్షణ, దేశ ప్రజల ఆత్మగౌరవం, దేశ ఆర్థికాభివృద్ధిని ఏక కాలంలో కాపాడగలిగే శక్తి ప్రధాని మోదీకి మాత్రమే ఉందన్నారు. భారత మాత ముద్దు బిడ్డ అయిన నరేంద్రమోదీని గెలిపించాలని తామందరూ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ సారి తప్పకుండా భారతీయ జనతా పార్టీకే ఓటు వేస్తామంటున్నారు. గత 23 సంవత్సరాలుగా నేను ఈ పార్లమెంటు నియోజక వర్గానికి సుపరిచితుడిని. బీఆర్ఎస్ పార్టీ మద్యాన్ని నమ్ముకున్నట్లే, కాంగ్రెస్ పార్టీ కూడా మద్యాన్ని, డబ్బుని నమ్ముకునే ఎన్నికలలో ముందుకు వెళుతోంది. అమలు చేయలేని అబద్ధవు హామీలను రేవంత్ రెడ్డి ఎన్నో ఇచ్చేస్తున్నారు. ప్రజలను మోసం చేయబోతున్నారని ప్రజలు తెలుసుకున్నారు. అందుకే ప్రజలు అబ్కీ బార్ చార్సౌ పార్, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో నన్ను నిండుమనస్సుతో ఆశీర్వదిస్తామని హామీ ఇస్తున్నారు.

# గన్పార్క్కు చేరిన రుణమాఫీ రాజకీయం

**● రాజీనామాకు రావాలని రేవంత్కు హరీష్ సవాల్ ● ఇన్నాళ్లు మాటలకే పరిమితమైన నేతలు ఇప్పుడు యాక్షన్కు దిగారు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ఓ వైవు లోక్సభ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైవు ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు ప్రతిపక్షాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అస్త్రంగా మలుచుకొని లోక్సభ ఎన్నికల్లో దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నాయి. ఆరు హామీలతోపాటు రైతు రుణమాఫీ, రైతు బంధు పథకాల అమలు తీరుపై విమర్శలు చేస్తున్నాయి. కేవలం తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నమ్ముతున్న బీఆర్ఎస్ వాటిపైనే ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి వాటిపైనే ప్రశ్నలు సంధిస్తోంది. అందులో ముఖ్యంగా రైతులకు సంబంధించిన సమస్యలనే ప్రధానంగా ప్రస్తావిస్తూ లోక్సభ ఎన్నికల్లో లబ్ధి పొందాలని భావిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. అధినేత నుంచి సోషల్ మీడియా ఫాలోవర్ వరకు రైతుల సమస్యలనే ప్రధాన అస్త్రంగా చేసుకొని కాంగ్రెస్ను ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నిర్వహించిన ప్రతి సభలో చెప్పినట్టు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎప్పుడు చేస్తారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తూ వచ్చారు. ఈ మధ్య జరిగిన ఓ సభలో వీటికి సమాధానంగా రేవంత్ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. లోక్సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆగస్టు కచ్చితంగా రుణ మాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు. అలా చేస్తే బీఆర్ఎస్ నేతలు ముఖ్యంగా హరీష్ రాజకీయల నుంచి తప్పుకుంటాలా అని సవాల్ చేశారు. ఇలా మొదలైన యుద్ధం ఇప్పుడు పీక్కు చేరుకుంది. ఒకేసారి రుణ మాఫీ చేస్తే తాను రాజీనామా చేయడమే కాకుండా రాజకీయాల నుంచే తప్పుకుంటానని హరీష్ సవాల్ చేశారు అలాగనే గన్పార్క్ వద్ద ప్రమాణ చేస్తానని... రేవంత్ కూడా రావాలని పిలువునిచ్చారు. అన్నట్టుగానే ఈ ఉదయం హరీష్ రావు గన్ పార్క్ వద్దకు రాజీనామా పత్రంతో వచ్చారు. రాజీనామా పత్రంతో గన్ పార్క్ వద్దకు హరీర్రావు తన అనుచర గణంతో చేరుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు కూడా అక్కడకు చేరుకున్నాయి. అయితే ఆయన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనలకు ఎలాంటి అనుమతి లేదని ఆయన్ని తప్పి పంపించారు. పోలీసుల జోక్యం చేసుకోవడంతో కాసేవు గన్ పార్క్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గన్ పార్క్ వద్ద మీడియాతో మాట్లాడిన హరీర్రావు... రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని అన్నారు. రేవంత్ రాలేని పక్షంలో తన సిబ్బందితోనైనా రాజీనామా పత్రాన్ని పంపించాలని సూచించారు. అందరి ముందు ఇద్దరి రాజీనామా పత్రాలను పెడతామని... అన్న మాట ప్రకారం ఆగస్టు 15 లోవు ఏక కాలంలో ప్రతి రైతుకి ఉన్న రెండు లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేయాలన్నారు. లేకుంటే రాజీనామాలు ఆమోదించుకొని రాజకీయాల నుంచి తప్పుకోవాలని సవాల్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిందని ఇప్పుడు రుణ మాఫీ అంటూ మరో కొత్త మోసానికి తెరలేపిందన్నారు హరీష్. తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన తమకు రాజీనామాలు లెక్క కాదన్నారు. ఆ రైతుల రుణమాఫీ కోసం రాజీనామా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని రేవంత్ రెడ్డి సిద్ధమా కాదా అనేది తేలాలన్నారు.

# దానం నాగేందర్కు కొత్త చిక్కులు..

**నామినేషన్ తిరస్కరించాలని ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు**



హైదరాబాద్: లోక్సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. దానం నాగేందర్ పార్టీ వ్యవహారంలో బీఆర్ఎస్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ నేతలు దానం నామినేషన్పై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం.. పార్టీ మారిన దానం నాగేందర్పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా బీఆర్ఎస్ నేతలు ఎన్నికల కమిషన్ను ఆశ్రయించారు. దానం సికింద్రాబాద్ నామినేషన్ను రిజెక్ట్ చేయాలని, తనను ఎమ్మెల్యే పదవి నుంచి కూడా సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ ఎన్నికల కమిషన్కు మెయిల్లో ఫిర్యాదు చేసింది. మరోవైవు.. దానం నాగేందర్పై చర్యలు తీసుకోవాలంటూ వారికి అందుబాటులో ఉన్న అన్ని న్యాయ మార్గాలను బీఆర్ఎస్ వెతుకుతోంది. ఈ విషయంలో ఇప్పటికే బీఆర్ఎస్ స్పీకర్కు ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించింది. కానీ, స్పీకర్ అపాయింట్మెంట్ ఇవ్వలేదు. దీంతో, బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారు. ఇదే సమయంలో ఎన్నికల కమిషన్ను కూడా ఆశ్రయించారు. తక్షణమే విచారణ జరపాలని చర్యలు తీసుకోవాలని, నామినేషన్ తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## రుణమాఫీ చేసి తీరుతాం

● హరీష్ రాజీనామా రెడీగా పెట్టుకో
● సీఎం రేవంత్ కౌంటర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: మోసం చేయాలనుకునే ప్రతీ సారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికాళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం.

## కేటీఆర్‌పై వ్యాఖ్యలు... మంత్రి కొండా సురేఖకు ఎన్నికల సంఘం హెచ్చరిక

● కేటీఆర్ మీద ఈ నెల 1న తీవ్ర విమర్శలు చేసిన కొండా సురేఖ ● ఎన్నికల కోడ్ దృష్ట్యా జాగ్రత్తగా మాట్లాడాలని సూచన ● స్టార్ క్యాంపెయినర్‌గా, మంత్రిగా మరింత బాధ్యతగా వ్యవహరించాలని హితవు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరిక జారీ చేసింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద ఈ నెల 1వ తేదీన చేసిన వ్యాఖ్యల విషయంలో ఈసీ ఆమెను హెచ్చరించింది. ఎన్నికల కోడ్ దృష్ట్యా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించింది. ఆరోపణలు చేసే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని, స్టార్ క్యాంపెయినర్ గా, మంత్రిగా మరింత బాధ్యతగా ఉండాలని హితవు పలికింది. కేటీఆర్పై సురేఖ చేసిన వ్యాఖ్యల మీద బీఆర్ఎస్ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఈ నెల 1న వరంగల్ మీడియా సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్తో ఎంతోమంది హీరోయిన్లను బ్లాక్ మెయిల్ చేశారని కొండా సురేఖ ఆరోపించారు. ఎంతోమంది అధికారులను బలి చేశారని, వారు ఉద్యోగాలు కోల్పోయి జైలుకు వెళ్లేలా చేశారన్నారు. ఇప్పటికే మీ సోదరి కవిత శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# సవాల్.. ప్రతిసవాల్

● రాజీనామా లేఖతో గన్‌పార్క్‌కు హరీష్ ● రుణమాఫీ చేయకుంటే సీఎం రాజీనామా చేయాలని డిమాండ్
● ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే తాను రాజీనామాకు సై అంటూ సవాల్
● తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన వైనం

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రైతు రుణమాఫీ అంశం ముఖ్యమంత్రికి, మాజీ మంత్రికి మధ్య పెను తుఫాననే సృష్టిస్తోంది. రుణమాఫీ చేయకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా అంటూ హరీష్ సవాల్ విసరడం.. అయితే రాజీనామా లేఖను జేబులో పెట్టుకుని తిరుగు అని సీఎం రేవంత్ రెడ్డి అనడం.. గన్‌పార్క్ వద్ద లేఖతో సిద్ధమంటూ హరీష్ మరో సవాల్ విసరడం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. అయితే... అనుకున్నట్లుగానే మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా లేఖతో అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు శుక్రవారం ఉదయం చేరుకున్నారు. రాజీనామా లేఖను అమరవీరుల స్థూపం ముందు ఉంచారు. హరీష్‌రావుకు మద్దతు తెలుపుతూ తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు వివేకానంద గౌడ్, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి గన్‌పార్క్‌కుచేరుకున్నారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి హరీష్, బీఆర్ఎస్ నేతలు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. మీరిచ్చే హామీ నిజమైతే రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపం వద్దకు రావాలి. ఇద్దరి రాజీనామాను పెద్ద మనిషికి ఇద్దాం. రాజీనామాకు ఎందుకు ముందుకు రావడం లేదు. దేవుళ్ల మీద మీరేసే ఒట్టు నిజమైతే రాజీనామాకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారు. నా పదవికంటే ప్రజల మేలే నాకు ప్రాధాన్యం. స్పీకర్ ఫార్మాట్‌లో నేను రాజీనామా లేఖతో వచ్చాను. నీకు ఇక్కడకు రావడం కుదరకపోతే మీ మనుషులతో పంపించండి. డిసెంబర్ 9న హామీలు అమలు చేయనందుకు రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఇప్పటికైనా మాటకు కట్టుబడి ఆగస్టు 15న రైతు రుణమాఫీ, 6 గ్యారంటీలను అమలు చేయాలి అంటూ హరీష్‌రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావు రాక తెలుసుకొని గన్‌పార్కు వద్దకు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరుకుంటున్నారు. అయితే వారిని పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అనుమతి లేదంటూ వచ్చిన వారిని వచ్చినట్టే పోలీసులు వెనక్కి పంపించివేస్తున్నారు.

**నిజయితీ ఉంటే సవాల్ స్వీకరించాలి: తలసాని**

సీఎం రేవంత్‌కు నిజాయితీ ఉంటే హరీష్ రావు సవాళ్లు స్వీకరించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హరీష్‌కు మద్దతుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న తలసాని మీడియాతో మాట్లాడుతూ.. దేవుళ్ళ మీద ఒట్టేసి చెప్పేది నిజమే అయితే రాజీనామా లేఖతో గన్ పార్క్ వద్దకు రావాలని డిమాండ్ చేశారు. రుణమాఫీతో పాటు ఆరు గ్యారెంటీలు ఆగస్టు 15లోపు అమలు చేయాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి దేవుళ్ల మీద ఓట్ల పేరుతో కొత్త డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. డిసెంబర్ 9 వరకే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న హామీని రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని.. అందుకే ప్రజాస్వామ్య పద్ధతిలో తాము నిరసన తెలువుతున్నామని తలసాని శ్రీనివాస్ పేర్కొన్నారు.

కాగా.. రుణమాఫీ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్‌రావు సవాళ్లు, ప్రతిసవాళ్లతో చేసుకున్నారు. ఆగష్టు 15 లోగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అయితే ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే సీఎం పదవకి రాజీనామాకు సిద్ధమా అంటూ హరీష్‌రావు సవాల్ విసిరారు. దీనిపై రేవంత్ స్పందిస్తూ.. రాజీనామా పత్రాన్ని జేబులో పెట్టుకుని తిరగాలంటూ సీఎం రేవంత్ కౌంటర్ విసిరారు. అయితే ఈ విషయంపై గన్‌పార్క్ వద్ద తేల్చుకుందామంటూ హరీష్ మరో సవాల్ విసిరారు. రాజీనామా లేఖతో గన్‌పార్క్ వద్దకు రావాలని, తాను కూడా రాజీనామా లేఖను తీసుకువస్తానని హరీష్ రావు తెలిపారు. ఈ క్రమంలో కాసేపటి క్రితమే మాజీ మంత్రి గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతోందో అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

## నేడు బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

● 2001, ఏప్రిల్ 27 న టీఆర్ఎస్‌ను ప్రారంభించిన కేసీఆర్
● గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న బీఆర్ఎస్
● గత ఏడాది బీఆర్ఎస్‌గా మార్పు- పేరు ఒక్కటే మార్పు
● తిరిగి టీఆర్ఎస్ పేరు పునరుద్ధరించాలని పెరుగుతున్న డిమాండ్
● జిల్లా కార్యాలయాల్లో జెండా వందనం చేయాలని కేటీఆర్ పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాష్ట్ర సమితిగా మారిన తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న నిర్వహించనున్నారు. శనివారం అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ జెండాను ఎగురవేయాలని కేటీఆర్ క్యాడర్ కు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అందరూ బిజీగా ఉన్నందున హంగామా కార్యక్రమాలేమీ వద్దని సూచించారు. జిల్లా పార్టీ కార్యవర్గంతో పాటు, పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు జెండా వందనం కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. పార్టీ నేతలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి సొంత రాష్ట్రం తెలంగాణ ను సాధించాలన్న లక్ష్యంతో కేసీఆర్ 2001 ఏప్రిల్ 27న హైదరాబాద్ లోని జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితిని ప్రకటించారు.

ఆ రోజు తనతో పాటు వచ్చిన కొంత మంది నేతలతో ఆయన తెలంగాణ ఉద్యమం ప్రారంభించారు. అనేక ఒడి దుడుకులు ఎదుర్కొన్నారు. చివరికి తెలంగాణ ఉద్యమాన్ని ఉద్ధృత స్థాయికి తీసుకెళ్లారు. రాష్ట్ర విభజనను పూర్తి చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ పార్టీ సాధారణ మెజార్టీ సాధించి అధికారంలోకి వచ్చింది. 2019లో భారీ మెజార్టీ సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే తెలంగాణ చాలా వరకూ అభివృద్ధి చెందిందని ఇక దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా కేసీఆర్ మార్చారు. కానీ అలా మార్చడంతో మొదటికే మోసం వచ్చినట్లయింది. ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. పేరు ఒక్కటే మారింది. గుర్తు .. రంగు ఏదీ మారలేదు. తెలంగాణ మ్యాప్ ప్లేస్ ఇండియా ఫోటో కూడా పెట్టలేదు. ఇప్పుడు బీఆర్ఎస్ అనే పేరు ఉన్నా తెలంగాణ లోగోనే వాడుతున్నారు. తెలంగాణ ప్రజల కోసం బీఆర్ఎస్ ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కానీ ప్రజలు పట్టించుకుంటారా లేదా అన్నది పార్లమెంట్ ఎన్నికల్లో తేలిపోతుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేనంత గడ్డు పరిస్థితిని బీఆర్ఎస్ .. టీఆర్ఎస్ ఎదుర్కొంటోంది. బీఆర్ఎస్ పేరును మళ్లీ టీఆర్ఎస్ గా మార్చాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే టీఆర్ఎస్ అనే పేరును తెలంగాణ రాష్ట్ర సమితి అనే పేరును ఈసీ ఫ్రీజ్ చేసిందని కేసీఆర్ చెబుతున్నారు. పార్టీ పేరు మార్పు సాధ్యం కాదంటున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించే సీట్లను బట్టి ఆ పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉందని ఇప్పటికే రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఎంఐఎంలో భయం మొదలైందా?

### హైదరాబాద్‌లో అదే జరగనుందా?




తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. పోలింగ్‌కు మరో 17రోజుల సమయం మాత్రమే ఉంది. ఎక్కువ సీట్లలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ , బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. అభ్యర్థులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ వ్యాప్తంగా 17లోక్‌సభ స్థానాలు ఉన్నప్పటికీ.. అందరి గురి కేవలం 16 స్థానాలే.. ఈ నియోజకవర్గాల్లోనే గెలుపు కోసం అన్ని పార్టీల అభ్యర్థులు పోటీపడుతుంటారు. మరో నియోజకవర్గం గురించి అసలు ప్రస్తావనే ఉండదు.. ఎందుకంటే ఎన్నికలకు ముందే అక్కడి ఫలితం ఎలా ఉంటుందో ప్రజలందరికీ తెలుసు. అదే హైదరాబాద్ నియోజకవర్గం. ఓవైసీ కుటుంబానికి 35 ఏళ్ల నుంచి హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అడ్డాగా మారింది. 1984 నుంచి 2004 వరకు సుల్తాన్ సలాహుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ ఎంపీగా ఉండగా.. 2004 నుంచి ఇప్పటివరకు అసదుద్దీన్ ఓవైసీ ఎంపీగా ఉంటూ వస్తున్నారు. ముస్లిం ఓట్లు అధికంగా ఉండటంతో ఈ నియోజకవర్గంలో గెలుపు ఓవైసీ కుటుంబానికి సులభమైంది. ఈ ఎన్నికల్లోనూ ఎంఐఎం పార్టీ గెలుపు లాంఛనమేనని అంతా భావించారు. కానీ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ సమీకరణలు మారుతున్నాయి.

అసదుద్దీన్ ఓవైసీ ఓడిపోతారా అనే చర్చ గత 20 ఏళ్లలో మొదటిసారి జరుగుతోంది. ఫస్ట్‌టైమ్ ఎంఐఎం పార్టీలో ఓటమి భయం మొదలైందనే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 2004 నుంచి అసదుద్దీన్ ఓవైసీ ఎంపీగా గెలుస్తూ వస్తున్నారు. ఆయన మెజార్టీ ఎప్పుడూ లక్షపైనే. తరువాతి స్థానంలో బీజేపీ ఉండేది. ఈ నియోజకవర్గంలో ప్రధాన పోటీ ఎంఐఎం, బీజేపీ మధ్య ఉన్నా.. గెలుపు ఎంఐఎందే అన్నట్లుగా ఉండేది. కానీ బీజేపీ తన అభ్యర్థి ప్రకటనతో ఓల్డ్‌సిటీ రాజకీయ స్వరూపాన్ని మార్చేసింది. మరోవైపు 5లక్షలకు పైగా ఓట్ల తొలగింపుతో ఓవైసీలో ఓటమి భయం పట్టుకుందనే ప్రచారం జరుగుతోంది. 2004 నుంచి ఓవైసీ మెజార్టీ లక్ష నుంచి 3 లక్షల మధ్య ఉండేది. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో నకిలీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, నియోజకవర్గంలో ఓటు ఉన్నప్పటికీ.. వారంతా ఇక్కడ నివాసం ఉండరని, అయితే ఎన్నికల సమయంలో వారంతా ఓటు వేసేవారనే ఆరోపణలు ఉన్నాయి. భారీగా రిగ్గింగ్ జరిగేదని, ఇక్కడ నివాసం ఉండని ఓటర్ల ఓట్లను ఎంఐఎం నాయకులు వేరే వ్యక్తులతో వేయించేవారనే ఆరోపణలు ఉన్నాయి. బోగస్ ఓట్లతోనే ఓవైసీ ఎంపీగా గెలుస్తున్నారని, నకిలీ ఓట్లు తొలగించనంత వరకు ఓవైసీ కుటుంబమే ఎంపీగా గెలుస్తుందని కాంగ్రెస్ నేత ఫిరోజ్‌ఖాన్ పలు సందర్భాల్లో చెప్పారు. తాజాగా 5లక్షలకు పైగా బోగస్ ఓట్లను తొలగించడంతో ఈసారి హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో పోరు రసవత్తరంగా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## హరీశ్ రావుది కొత్త నాటకం



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీఆర్ఎస్ ఎమ్మెల్యే , మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వ్యాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

## రేవంత్‌కు పాలన చేతకావడం లేదు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్‌పై మంద కృష్ణ ఫైర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఓ బ్రోకర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యమం చేసి సీఎం కాలేదని.. బోకరిజం చేస్తూ సీఎం అయ్యారని కామెంట్స్ చేశారు. ప్రజాభిమానం ఉంటే రేవంత్ రెడ్డి కామారెడ్డిలో ఓడిపోయేవాడు కాదన్నారు. కడియం శ్రీహరిని తానే పిలిచాను అని రేవంత్ అన్నారని.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. ఒక పార్టీలో గెలిచి ఇతర పార్టీలో చేరితే పిచ్చి కుక్కల్లా రాళ్లతో కొట్టామని రేవంత్ రెడ్డి చెప్పారని... ఇప్పుడు కడియంను కొట్టాల్సిందే కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరిని రాజీనామా చేయనీయకుంటే రాళ్లతో కొట్టాల్సి వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరిలపై ఎవరైనా రాళ్ళు వేయొచ్చు అని వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి కులం ఎస్సీ కాదని చెప్పిందే రేవంత్ రెడ్డి అని తెలిపారు. ఎస్సీ కాకుండానే ఎస్సీ సర్టిఫికెట్ తీసుకున్నారని మోత్కుపల్లి నర్సింహులు చెప్పారన్నారు. కడియం శ్రీహరి ఎస్సీ కానప్పుడు కడియం కావ్య ఎలా ఎస్సీ అవుతుందని మందకృష్ణ మాదిగ నిలదీశారు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు షాక్



● బెయిల్ పిటిషన్లు కొట్టి వేత ● సాక్షుల్ని ప్రభావితం చేస్తారన్న పోలీసుల వాదనతో ఏకీభవించిన కోర్టు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నలుగురు పోలీసులు జైల్లోనే ఉండనున్నారు. వారు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై తీర్పును నాంపల్లి కోర్టు ఇచ్చింది. బెయిల్ ఇస్తే వారు సాక్షులను ప్రభావితం చేస్తారని పోలీసుల తరవు న్యాయవాది వాదించారు. వీరి వాదనలో ఏకీభవించిన కోర్టు వారి బెయిల్ పిటిషన్లను కొట్టి వేసింది. డీఎస్పీ ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావు ప్రస్తుతం ట్యాపింగ్ కేసులో అరెస్టు అయ్యారు. వీరిలో రాధాకిషన్ రెడ్డి రిటైర్ అయ్యారు. మిగతా ముగ్గురు సర్వీసులో ఉన్నారు. మరో కీలక నిందితుడు, ఈ కేసులో ఏ వన్ గా భావిస్తున్న మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు మాత్రం ఇంకా విదేశాల్లోనే ఉన్నారు. ఆయన తిరిగి రాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీ డీఎస్పీగా పని చేసిన ప్రణీత్ రావును కీలకమైన హార్డ్ డిస్క్ ల ధ్వంసం కేసులో మార్చి పదకొండో తేదీన అరెస్టు చేశారు. అనధికారికంగా ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి ప్రభుత్వం మారడంతో.. అన్నీ బయట పడతాయన్నభయంతో హార్డ్ డిస్కులన్నింటినీ ధ్వంసం చేశారు. వాటి స్థానంలో కొత్త వాటిని పెట్టారు . కానీ ధ్వంసం చేసిన వాటిలో దేశ భద్రతకు సంబంధించిన అంశాలు కూడా ఉండటంతో సైబర్ టెర్రరిజం కేసులు పెట్టారు.

ఇప్పటికే అరెస్టైన పోలీసులపై ఐటీ యాక్ట్ 70 కింద కేసు నమోదు చేశారు. అలాగే ఫోన్ ట్యాపింగ్ ద్వారా అనేక చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వస్తున్నాయి. అనేక మందిని బెదిరించి డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. అయితే ఇంత వరకూ పోలీసులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రభాకర్ రావు ఇంకా అందుబాటులోకి రాలేదని హైదరాబాద్ సీపీ తెలిపారు. ఆయన కోసం రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసినట్లుగా ప్రచారం జరుగుతోందని అలాంటిదేమీ లేదన్నారు. ఆయన ఎక్కడున్నారో ట్రేస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై ఇప్పుడే ఏమీ చెప్పలేమని దర్యాప్తులో బయట పడే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సమయం వచ్చినప్పుడు అన్నీ బయట పెడతామన్నారు.

ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు దొరికే వరకూ ఈ నలుగురు నిందితులకు బెయిల్ రావడం కష్టమేనని న్యాయనిపుణులు అంచనా వేస్తున్నారు. సైబర్ టెర్రరిజం లాంటి కఠినమైన సెక్షన్లను వీరిపై నమోదు చేయాలని నిర్ణయించడంతో వారికి మరిన్ని కష్టాలు రానున్నాయి. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ అంశంపై స్పందించిన కేసీఆర్ .. ఇంటర్ సెప్షన్ అనేది ఇంటలిజెన్స్ అధికారుల స్థాయిలో తీసుకునే నిర్ణయాలని ముఖ్యమంత్రితో సంబంధం ఉండదని ప్రకటించారు.

## రేవంత్ రెడ్డి, హరీశ్‌రావు విమానంలో చర్చలు జరిపారు

**కేటీఆర్ ఆయన డ్రామాలు గమనించడం లేదు: రఘునందన్ రావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమానంలోనే చర్చలు జరిపారని తన బావ ఆడుతున్న డ్రామాలను కేటీఆర్ గమనించడం లేదని మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శించారు. నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేసీఆర్, కేటీఆర్లను మీడియాలోకి రాకుండా చేసి హరీశ్ రావు కొత్త పార్టీ పెడతారని సంచలన ఆరోపణలు చేశారు. మీడియా, ప్రజల దృష్టిని మళ్లించడం కోసం హరీశ్ రావు, సీఎం రేవంత్ రెడ్డి కొత్త నాటకాలు మొదలు పెట్టారన్నారు. మార్చి 19న విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వస్తున్న సమయంలోనే వారిద్దరు మాట్లాడుకున్నారన్నారు. నేను కొట్టినట్లు చేస్తా... నువ్వు ఏడ్చినట్లు చెయ్ అని ఇద్దరూ మాట్లాడుకున్నారని విమర్శించారు. హరీశ్ రావు మాటలకు తప్ప చేతలకు పనికి రాడన్నారు. పదేళ్లలో కనీసం రూ.1 లక్ష రుణమాఫీ చేయనందుకు హరీశ్ రావు గన్ పార్క్ వద్ద ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. మీడియాలో హైలైట్ కావడం కోసమే ఆయన మాటలు చెబుతున్నారన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పిన ఏకైక పార్టీ బీజేపీయే అన్నారు.

## వీరుల కుటుంబ సభ్యులు బిజెపికి మద్దతు ఇవ్వండి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సాయుధ పోరాటంలో, స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న కుటుంబాలు భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని రాష్ట్ర బిజెపి సంఘటన మహామంత్రి చంద్రశేఖర్ జి కోరారు.

సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాయుధ వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ ఈశ్వరప్ప అలియాస్ జగదీశ్వర్ ఆర్య కుటుంబ సభ్యులను శుక్రవారం సుల్తాన్ బజార్ లోని వారి స్వగృహంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కలుసుకొని బీజేపీకి, కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నాయకత్వానికి బాసటగా నిలవాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సంఘటన మహామంత్రి చంద్రశేఖర్ జి విచ్చేశారు. అదే విధంగా ఆలే భాస్కర్ నేతృత్వంలోని విశేష్ సంపర్క్ అభియాన్ టీం సహ ప్రముఖులు నాగ పరిమళ, టి ప్రవీణ్, అహన్య రాజు, అమర్ నాథ్ కొరిడే అవినాష్ దెబ్ర తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు కంగ్రాట్స్ చెప్పిన మాజీ మంత్రి మల్లారెడ్డి

● అన్నా... మల్కాజ్‌గిరిలో నువ్వే గెలుస్తున్నావ్ ● బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో మల్లారెడ్డి
● తమ ఇద్దరినీ ఫొటో తీయాలని కోరిన మాజీ మంత్రి
● కాసేపు సరదాగా మాట్లాడుకున్న ఈటల, మల్లారెడ్డి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విజయం సాధించబోతున్నారంటూ వ్యాఖ్యానించారు. మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. వరుసగా రెండుసార్లు అదే పార్టీ నుంచి గెలిచారు. ఇటీవల బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరిగినప్పటికీ దానిని ఆయన కొట్టి పారేశారు. కానీ తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి సంచలనంగా మారాయి. శుక్రవారం హైదరాబాద్లోని కండ్లకోయ కేఎస్ఎఆర్ ఫంక్షన్ హాలులో ఓ వివాహ వేడుకలో మల్లారెడ్డి, బీజేపీ మల్కాజ్గిరి అభ్యర్థి ఈటల రాజేందర్ ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ 'అన్నా, మల్కాజ్గిరి నుంచి నువ్వే గెలుస్తున్నావ్' అంటూ ఈటలను కౌగిలించుకున్నారు. ఇక్కడి నుంచి ఈటల గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. మా అన్నతో (ఈటల) ఫోటో తీయండి అంటూ అక్కడున్న వారిని కోరారు. దీంతో అక్కడున్న వారు వారిద్దరినీ ఫోటో తీశారు. వారిద్దరు కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు.

## యువతను పొట్టనబెట్టుకున్న వ్యక్తి హరీశ్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఆగష్టు 15లోగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు సిద్ధమంటూ గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా లేఖను ఉంచారు. ఆ తరువాత అక్కడకు చేరుకుని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ .. అమరవీరుల స్థూపాన్ని పసువు నీళ్లతో శుద్ధి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరవీరుల చావుకి కారణమైన హంతకుడు హరీష్ రావు అంటూ విరుచుకుపడ్డారు. ఉద్యమ సమయంలో నిరుద్యోగులను, యువతను పొట్టనపెట్టుకున్న వ్యక్తి హరీష్ రావు అని..అలాంటి వ్యక్తి అమరవీరుల స్థూపం వద్దకు రావడంతో ఈ ప్రాంతం మైల పడిందన్నారు. అందుకే పసువు నీళ్లతో శుద్ధి చేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. 10 ఏళ్లుగా హరీష్ రావుకు బీఆర్ఎస్ నాయకులకు ఏనాడు అమరవీరుల గుర్తుకు రాలేదని మండిపడ్డారు. హరీష్‌రావు బీఆర్ఎస్‌లో ఒక జీతగాడు మాత్రమే అంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసి తీరుతారని స్పష్టం చేశారు. హరీష్ రావు స్పీకర్ ఫార్మాట్లో కాకుండా రాజీనామా లేఖను రాజకీయం చేశారన్నారు. హరీష్ రావు రాజీనామా లేక వృథా కానివ్వమని.. ఆగస్టు 15 తర్వాత కచ్చితంగా రాజీనామాను ఆమోదింపజేసే బాధ్యత తానే తీసుకుంటానని తెలిపారు. శాసనసభ వ్యవహారాల మంత్రిగా పని చేసిన హరీష్‌కు రాజీనామా ఎలా చేయాలో కూడా తెలీదా అని ప్రశ్నించారు. కేవలం రాజకీయం కోసం వచ్చి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
శనివారం
27 ఏప్రిల్ 2024


# వేడెక్కుతున్న ఏపీ రాజకీయం

## కూటమి - వైసిపీల నడుమ హోరాహోరీ

## అన్నిస్థానాలలోనూ నువ్వా నేనా అంటున్న అభ్యర్థులు


ఏపీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికలు కూడా జరుగుతుండటం రాజకీయాలు వేసవి వేడిని మించి హీటెక్కాయి. సీఈసీ షెడ్యూల్‌ను విడుదల చేయటం జరగంగానే అన్ని పార్టీలు అభ్యర్థుల వడబోత ఆరంభించి అన్ని స్థానాలకు తమ నేతలను ప్రకటించాయి. తెలుగుదేశం-జనసేన-బిజేపిల పొత్తు కారణంగా కూటమి అభ్యర్థుల నిర్ణయం ఓ కొలిక్కి రావటానికి చాలా సమయమే పట్టింది. అయినా కూటమిలో తిరిగి జరగిన అనేక చర్చోపచర్చలతో పలు చోట్ల అభ్యర్థుల మార్పుకు దారి తీసిందనే చెప్పాలి. ఇక అధికార వైసిపి ఎన్నికల ప్రకటనకు ముందే అన్ని స్థానాలకు తన అభ్యర్థులను ప్రకటించి సంచలనం రేకెత్తించింది. పార్లమెంటు అభ్యర్థులను సైతం జగన్ తనదైన శైలిలో మార్పులు చేయటంతో పాటు ప్రచారానికి మేమంతా సిద్ధం పేరుతో సిద్ధమై అన్ని పార్లమెంటు స్థానాలనూ కలియదిరిగారు. మరోవైపు కూటమి తరపున టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్‌లతో పాటు ఏపి బిజేపి అధ్యక్షురాలు పురందేశ్వరి సైతం తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. ఇటు కాంగ్రెస్ తరపున జగన్ సోదరి షర్మిల ప్రచారం ఇబ్బంది కలిగిస్తోందనే చెప్పాలి. ఈ క్రమంలో నామినేషన్ ప్రక్రియ పూర్తి కాగా బరిలో నువ్వా నేనా అని తపించేలా ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల వివరాలు మీకోసం....

**కడప**




చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి | అవినాష్ రెడ్డి | వైఎస్ షర్మిలా రెడ్డి

**అరుకు**




కొత్తపల్లి గీత | చెట్టి తనూజ రాణి

**శ్రీకాకుళం**




కింజరాపు రామ్మోహన్ నాయుడు | పేరాడ తిలక్

**విజయనగరం**




కలిశెట్టి అప్పలనాయుడు | బెల్లాన చంద్రశేఖర్

**విశాఖపట్నం**




మాత్కుమిల్లి భరత్ | బొత్స ఝాన్సీ

**అనకాపల్లి**




సీఎం రమేష్ | బూడి ముత్యాల నాయుడు

**కాకినాడ**



తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ | చెలమలశెట్టి సునీల్

**అమలాపురం**




గంటి హరీష్ మాధుర్ | రాపాక వరప్రసాద్

**రాజమండ్రి**




దగ్గుబాటి పురందేశ్వరి | డా. గూడురి శ్రీనివాసులు

**నర్సాపురం**




భూపతిరాజు శ్రీనివాస వర్మ | గూడూరి ఉమా బాల

**ఏలూరు**




పుట్ట మహేష్ యాదవ్ | కారుమూరి సునీల్ కుమార్

**మచిలీపట్టణం**




వల్లభనేని బాలశౌరి | డా. సింహాద్రి చంద్రశేఖర్‌రావు

**విజయవాడ**




కేశినేని శివనాథ్ (చిన్ని) | కేశినేని శ్రీనివాస (నాని)

**గుంటూరు**




పెమ్మసాని చంద్రశేఖర్ | కిలారి వెంకట రోశయ్య

**నరసరావుపేట**




లావు శ్రీకృష్ణ దేవరాయలు | డా. పి. అనిల్ కుమార్ యాదవ్

**బాపట్ల**




టీ. కృష్ణ ప్రసాద్ | నందిగాం సురేష్ బాబు

**ఒంగోలు**




మాగుంట శ్రీనివాసులరెడ్డి | చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

**నంద్యాల**




బైరెడ్డి శబరి | పోచ బ్రహ్మనందరెడ్డి

**కర్నూల్**




బస్తిపాటి నాగరాజు | బివై రామయ్య

**అనంతపురం**




అంబికా లక్ష్మినారాయణ | మాలగుండ్ల శంకర నారాయణ

**హిందూపురం**




బీకే పార్థసారథి | జోలదరసి శాంత

**నెల్లూరు**




వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | వేణుంబాక విజయసాయిరెడ్డి

**తిరుపతి**




వరప్రసాదరావు | మద్దిల గురుమూర్తి

**రాజంపేట**



ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి | పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి

**చిత్తూరు**




శానంపూడి సైదిరెడ్డి | ఎన్ రెడ్డప్ప



## మార్క్‌రమ్ మామ ఔట్..

ఐపీఎల్ 2024 సీజన్లో అనూహ్య పరాజయాన్ని ఎదుర్కొన్న సన్రైజర్స్ హైదరాబాద్ మరో రసవత్తరపోరుకు సిద్ధమైంది. చెన్నై సూపర్ కింగ్స్తో ఆదివారం చెపాక్ మైదానం వేదికగా జరగనున్న మ్యాచ్లో ఆరెంజ్ ఆర్మీ అమీతుమీ తేల్చుకోనుంది.సంచలన బ్యాటింగ్తో వరుస విజయాలతో జోరు కనబర్చిన సన్రైజర్స్ హైదరాబాద్.. సొంతగడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) చేతిలో ఖంగుతిన్నది. పేలవ బ్యాటింగ్ ఆ జట్టు ఓటమిని శాసించింది. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్తో జరిగే మ్యాచ్లో ఎలాగైనా విజయం సాధించాలని కమిన్స్ సేన పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్ గెలిచి ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకోవాలని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్తో సొంతగడ్డపై ఖంగుతిన్న సీఎస్కే మళ్లీ విజయాల బాట పట్టాలనే పట్టుదలతో ఉంది. దాంతో ఈ మ్యాచ్ కూడా రసవత్తరంగా జరగనుంది.మార్క్రమ్ మామపై వేటు..సన్రైజర్స్ హైదరాబాద్ తమ తుది జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా నిలకడలేమి ఫామ్తో ఇబ్బంది పడుతున్న ఎయిడెన్ మార్క్రమ్పై వేటు వేసే అవకాశం ఉంది. ఈ సీజన్లో ఇప్పటి వరకు 8 మ్యాచ్లు ఆడిన మార్క్రమ్.. 18, 42★, 17, 50★, 0, 32★, 1, 7లతో 175 పరుగులే చేశాడు.ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. ఈ క్రమంలోనే అతనిపై వేటు వేసి న్యూజిలాండ్ ఆల్రౌండర్ గ్లేన్ ఫిలిప్స్ను తీసుకునే అవకాశం ఉంది. చెపాక్ పిచ్ స్పిన్కు అనుకూలంగా ఉండటం.. గ్లేన్ ఫిలిప్స్ బౌలింగ్కు సరిగ్గా సరిపోనుండటంతో ఈ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జయదేవ్ ఉనాద్కత్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కూడా తుది జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది.ఈ రెండు మార్పులు మినహా మిగతా కాంబినేషన్లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. నటరాజన్, ట్రావిస్ హెడ్లో ఒకరు తుది జట్టులో ఉంటే మరొకరు ఇంపాక్ట్ ప్లేయర్గా ఆడనున్నారు.
ఆరెంజ్ ఆర్మీదే గెలువు..ఈ సీజన్ ఫస్టాఫ్లో ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

# టీ20 ప్రపంచ కప్ నుంచి సిరాజ్ ఔట్!



టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ హైదరాబాద్ పేసర్ పేలవ ప్రదర్శనతో టీ20 ప్రపంచకప్కు ఎంపికయ్యే అవకాశాలను సంక్లిష్టం చేసుకున్నాడు.

టెస్ట్, వన్డే ఫార్మాట్స్లో టీమిండియా రెగ్యులర్ బౌలర్గా కొనసాగుతున్న సిరాజ్.. టీ20ల్లో మాత్రం తన మార్కు చూపించలేకపోతున్నాడు. తన కెరీర్లో ఇప్పటి వరకు 10 అంతర్జాతీయ టీ20లు మాత్రమే ఆడాడు. ఆర్సీబీ తరఫున పేలవ ప్రదర్శనతో ఆ జట్టుకు భారంగా మారాడు. చివరకు తుది జట్టులో చోటు కూడా కోల్పోయాడు.

9 మ్యాచ్లో 9.6 ఎకానమీ, 57 సగటుతో 2 వికెట్లు మాత్రమే తీసి చెత్త గణంకాలు నమోదు చేశాడు. ముఖ్యంగా అతని ఎకానమీ క్రికెట్ అభిమానులను కలవరపెడుతోంది. ఈ క్రమంలోనే మహమ్మద్ సిరాజ్ను టీ20 ప్రపంచకప్కు ఎంపిక చేయవద్దనే వాదన వినిపిస్తోంది. టీ20ల్లో అతని రికార్డ్స్ కూడా చాలా దారుణంగా ఉన్నాయి. 6 ఓవర్లకు ఓ వికెట్ తీస్తున్న సిరాజ్.. ధారళంగా పరుగులు సమర్పించుకుంటున్నాడు.

మహమ్మద్ సిరాజ్ కంటే ఆవేశ్ ఖాన్ రికార్డ్స్ బాగున్నాయని, అతన్ని తీసుకోవడం ఉత్తమమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇర్ఫాన్ పఠాన్, కృష్ణమాచారి శ్రీకాంత్ కూడా సిరాజ్కు బదులు ఆవేశ్ ఖాన్ను తీసుకోవాలని సూచిస్తున్నారు. అయితే టీ20 ప్రపంచకప్ 2024 జరిగే వెస్టిండీస్, అమెరికా పిచ్లు.. సిరాజ్ బౌలింగ్కు సరిగ్గా సెట్ అవుతాయి.

ఈ ఒక్క విషయం తప్పా అతనికి సానుకూలమైన అంశాలు ఏవి లేవు. జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ప్రధాన పేసర్లుగా ఎంపికవ్వనుండగా.. మూడో పేసర్గా సిరాజ్కు అవకాశం దక్కాలంటే అతను మిగిలిన ఐపీఎల్ మ్యాచ్లో సత్తా చాటాడు. సన్రైజర్స్ హైదరాబాద్తో ఉప్పల్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్లో సిరాజ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. ఫామ్లోకి వచ్చినట్లు కనబడ్డాడు. అయితే చిన్న మైదానం అయిన చిన్నస్వామిలో బౌలర్గా సిరాజ్ సవాళ్లను ఎదుర్కొంటున్నాడు.

### టీ20 వరల్డ్ కప్ బ్రాండ్ అంబాసిడర్‌గా

# యువరాజ్ సింగ్



2024 టీ20 వరల్డ్కప్ బ్రాండ్ అంబాసిడర్గా భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఎంపికయ్యాడు. ఈ మేరకు ఐసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే వరల్డ్కప్ ప్రచార కార్యక్రమాల్లో యువరాజ్ పాల్గొననున్నాడు. 2007లో జరిగిన మొదటి టీ20 ప్రపంచకప్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన యువీ.. టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలోనే ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో స్టువార్ట్ బ్రాడ్ బౌలింగ్లో యువరాజ్ ఆరు బంతులకు ఆరు సిక్సర్లు బాదాడు.

కాగా, ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ టోర్నీ ముగిసిన రోజుల వ్యవధిలోనే టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. జూన్ 2వ తేదీ నుంచి ఈ ఐసీసీ టోర్నీకి తెరలేవనుంది. జూన్ 29న జరిగే ఫైనల్ మ్యాచ్తో టోర్నీ ముగుస్తుంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు, ఐదు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. గ్రూప్-ఏలో టీమిండియాతో పాటు కెనడా, పాకిస్థాన్, యూఎస్ఏ, ఐర్లాండ్ ఉన్నాయి. జూన్ 5వ తారీఖున ఐర్లాండ్తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఇక టోర్నీలోనే హైఓల్టేజీ మ్యాచ్ అయిన భారత్, పాకిస్థాన్ పోరుకు న్యూయార్క్ వేదిక కానుంది. జూన్ 9వ తేదీన ఈ మ్యాచ్ జరగనుంది.

### ఐపీఎల్ అత్యధిక స్కోరు రికార్డుకు

# దగ్గరగా వచ్చిన కోల్‌కతా



- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్
- 20 ఓవర్లలో 6 వికెట్లకు 261 పరుగులు చేసిన కోల్‌కతా
- పంజాబ్ బౌలింగ్‌ను చీల్చిచెండాడిన కోల్‌కతా బ్యాట్స్ మెన్

ఐపీఎల్ తాజా సీజన్ లో పరుగులు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎల్ సీజన్-17లో బ్యాట్స్ మన్లదే హవా నడుస్తోంది. ఇప్పటికే సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ అత్యధిక స్కోరు రికార్డును రెండుసార్లు బద్దలు కొట్టింది.
ఇవాళ పంజాబ్ కింగ్స్ తో మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ కూడా పరుగుల సునామీ సృష్టించింది.

సన్ రైజర్స్ రికార్డు స్కోరు (287)కు కోల్ కతా చేరువగా వచ్చింది. ఈడెన్ గార్డెన్స్ లో జరుగుతున్న మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కోల్ కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 261 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.
ఓపెనర్లు ఫిల్ సాల్ట్, సునీల్ నరైన్ తొలి వికెట్ కు 138 పరుగులు జోడించి తిరుగులేని పునాది వేశారు. సాల్ట్ 37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్ లతో 75 పరుగులు చేయగా... నరైన్ 32 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్ లతో 71 పరుగులు చేశాడు.
ఆ తర్వాత వెంకటేశ్ అయ్యర్ 39, ఆండ్రీ రసెల్ 24, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 28 పరుగులు చేశారు.


పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్ 2, కెప్టెన్ శామ్ కరన్ 1, హర్షల్ పటేల్ 1, రాహుల్ చహర్ 1 వికెట్ తీశారు.

### ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి ఆఫ్గన్ స్టార్ ఆల్‌రౌండర్




గాయం కారణంగా ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమైన ఆసీస్ ఆల్రౌండర్ మిచెల్ మార్ష్ స్థానాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ భర్తీ చేసింది. గాయపడిన మార్ష్ స్థానంలో ఆఫ్ఘనిస్థాన్ ఆల్ రౌండర్ గుల్బాదిన్ నైబ్ను ఢిల్లీ జట్టులోకి తీసుకుంది. ఈ విషయాన్ని ఢిల్లీ ఫ్రాంచైజీ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తెలియజేసింది. కాగా, మీడియం పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ గుల్బాదిన్ ఆఫ్గన్ తరఫున ఇప్పటివరకు 82 వన్డేలు, 62 టీ20లు ఆడాడు.
అలాగే జాతీయ జట్టుకు కెప్టెన్గా కూడా వ్యవహరించాడు. అతని కనీస ధర రూ. 50 లక్షలకు ఢిల్లీ యాజమాన్యం కొనుగోలు చేసింది. దీంతో గుల్బాదిన్కు తొలిసారి ఐపీఎల్లో ఆడేందుకు అవకాశం దక్కింది. ఇక గుల్బాదిన్ నైబ్ ఈ ఏడాది జనవరిలో భారత్తో జరిగిన టీ20 సిరీస్లో ఇండోర్, బెంగళూరులో వరుసగా రెండు అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్నాడు.
కాగా, మార్ష్ ఈ సీజన్లో డీసీ ఆడిన మొదటి నాలుగు మ్యాచులకు ప్రాతినిధ్యం వహించాడు. కానీ, గాయం కారణంగా అతడు ఏప్రిల్ 12న ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లిపోయాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండడంతో టోర్నీ నుంచి తప్పుకున్నాడు. ఇదిలాఉంటే.. ఈ ఐపీఎల్ సీజన్ను పేలవంగా ప్రారంభించిన డీసీ ఇప్పుడు అద్భుతమైన ప్రదర్శనతో దూసుకెళ్తోంది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచులు ఆడిన ఢిల్లీ జట్టు నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది. కెప్టెన్ రిషభ్ పంత్ భీకరమైన ఫామ్లో ఉండడం ఆ జట్టుకు బాగా కలిసొస్తుందనే చెప్పాలి.

# ప్రపంచ కప్ టీమ్‌లో చోటు దక్కకపోతే టీమ్‌కు మద్దతిస్తూ ప్లేయర్లను ప్రోత్సహిస్తా



ఈ ఏడాది జూన్ లో జరగబోయే టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యులతో కూడిన బృందాన్ని ఎంపిక చేసేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాటు పూర్తయినట్లు సమాచారం. అతి త్వరలోనే బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్తో కెప్టెన్ రోహిత్ శర్మ భేటీ కానున్నారు. అయితే, ఈ 15 మంది టీమిండియా స్క్వాడ్లో ఎవరు ఉంటారు? చివరి నిమిషంలో ఎవరిని తప్పిస్తారు? అనే విషయం ఇప్పటికీ సస్పెన్స్ గానే ఉంది. ఈ క్రమంలో వరల్డ్కప్ జట్టు విషయంలో టీమ్ఇండియా యువ ఆటగాడు శుభ్మన్ గిల్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తనకు జట్టులో చోటు దక్కకపోతే, టీమ్కు మద్దతిస్తూ ప్లేయర్లను ప్రోత్సహిస్తానని అన్నాడు.
టీ20 వరల్డ్కప్ జట్టులో గిల్కు స్థానం ఉంటుందా? గిల్కు ఇతర యంగ్ ప్లేయర్ల నుంచి పోటీ ఎదురుకానుందా? అన్న చర్చలు ప్రస్తుతం నడుస్తున్నాయి. ఇలాంటివి విన్నప్పుడు నీకు ఏమనిపిస్తుంది? అనే ప్రశ్న గిల్కు ఎదురైంది. దానికి గిల్ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. 'సెలక్షన్ మాటకొస్తే నేను గత సీజన్ ఐపీఎల్లో సుమారు 900 పరుగులు చేశాను. అయినప్పటికీ వరల్డ్కప్ జట్టులో చోటు దక్కకపోతే, టోర్నీకి ఎంపికైన ప్లేయర్లను ఎంకరేజ్ చేస్తా. టీమిండియాకు మద్దతిస్తా' అని చెప్పుకొచ్చాడు. అలాగే గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీపై కూడా గిల్ స్పందించాడు. కెప్టెన్సీ అనుభవం చాలా బాగుందన్నాడు. తాను చాలా విషయాలు నేర్చుకున్నట్లు తెలిపాడు.
కాగా, ఈ నెల 27న జరిగే ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అనంతరం రోహిత్, అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలక్షన్ ప్యానెల్ సమావేశం కానుందని సమాచారం. 'దైనిక్ భాస్కర్' నివేదిక ప్రకారం ఆ రోజు 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ఖరారు చేయనుంది. ఇక ఈ టోర్నీలో పాల్గొనే ఆయా జట్ల సభ్యుల వివరాలు తెలిపేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మే 1 ఆఖరి గడువుగా పేర్కొంది.
కోహ్లీ, గిల్, జైస్వాల్ విషయంలో డైలామాలో సెలక్షన్ కమిటీ
ఇదిలాఉంటే.. విరాట్ కోహ్లీ, శుభ్మన్ గిల్, యశస్వి జైస్వాల్ ఈ ముగ్గురు దాదాపు ఒకే ప్లేస్లో బ్యాటింగ్కు వస్తుంటారు. దాంతో వీరిలో ఎవరినీ ఎంపిక చేయాలనే అయోమయంలో సెలెక్షన్ ప్యానెల్ ఉన్నట్లు బీసీసీఐ అధికారిక వర్గాల సమాచారం. ఈ ఐపీఎల్లో కోహ్లీ టాప్ ఫామ్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే టోర్నీలోనే అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉన్నాడు. మరోవైపు యంగ్ బ్యాటర్ జైస్వాల్ కూడా ఇటీవల ముంబైతో జరిగిన మ్యాచ్లో భారీ సెంచరీతో కదం తొక్కాడు. అటు జీటీ సారథి కూడా మంచి ప్రదర్శనతో పర్వాలేదనిపిస్తున్నాడు. దీంతో ఈముగ్గురిలో ఎవరిని వరల్డ్కప్ టీమ్కు ఎంపిక చేయాలనే డైలమాలో సెలక్షన్ కమిటీ ఉన్నట్లు తెలుస్తోంది.

# మిచెల్ స్టార్క్‌ను పక్కన పెట్టాం



ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా కోల్కతా నైట్రైడర్స్తో జరుగుతున్న మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని పంజాబ్ కింగ్స్ తాత్కలిక సారథి సామ్ కరణ్ తెలిపాడు.'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. దురదృష్టవశాత్తు హోమ్ గ్రౌండ్లో మేం ఆడిన 4 మ్యాచ్లకు 4 ఓడాం. ఇక ఇతర మైదానాల్లో జరిగే మ్యాచ్లకు మా ఆటగాళ్లు సిద్దంగా ఉన్నారు. టోర్నీలో ముందడుగు వేయాలంటే ఇక్కడి నుంచి ఏం చేయాలో? ఎలా ఆడాలో? మాకు బాగా తెలుసు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. లియామ్ లివింగ్స్టోన్ స్థానంలో జానీ బెయిర్ స్టో జట్టులోకి వచ్చాడు.'అని సామ్ కరణ్ చెప్పుకొచ్చాడు. మరోవైపు కేకేఆర్ టీమ్లోనూ మార్పులు జరిగాయి. రూ. 24.75 కోట్ల రికార్డు ధర పలికిన మిచెల్ స్టార్క్ ఈ మ్యాచ్కు దూరమయ్యాడు. చేతి వేలి గాయంతో అతను ఈ మ్యాచ్ ఆడటం లేదని కేకేఆర్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. 'ఈ సీజన్లో మేం విభిన్నమైన సమయాల్లో వివిధ ఆటగాళ్లను ఆడించాం. మేం చేసిన ప్రయోగాలన్నీ సక్సెస్ అయ్యాయి.ఈ మ్యాచ్కు మిచెల్ స్టార్క్ దూరమయ్యాడు. గత మ్యాచ్లో అతని చేతి వేలికి గాయమైంది. అతని స్థానంలో దుష్మంత్ చమీరా జట్టులోకి వచ్చాడు. బ్యాటింగ్లో సరైన ఆరంభం దక్కడం ముఖ్యం. ఆ ఆరంభాన్ని భారీ స్కోర్గా మలిచి.. చివరివరకు ఆ మూమెంటమ్ను కొనసాగించాలి.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.

# పాకిస్థాన్ పరువు పాయె..మిలిటరీ ట్రైనింగ్ వృథా!



వన్డే వరల్డ్ కప్లో తమ జట్టు గ్రూప్ స్టేజ్లోనే నిష్క్రమించడాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సీరియస్గా తీసుకుంది. ఓటమికి బాధ్యత వహించాలని కెప్టెన్ బాబర్ అజామ్పై వేటు వేసింది. మూడు ఫార్మాట్లకు వేరువేరు సారథులను ప్రకటించింది. కానీ మళ్లీ మనసు మార్చుకుంది. టీ20 వరల్డ్ కప్కు కెప్టెన్సీ బాధ్యతలు తిరిగి బాబర్ అజామ్కు అప్పగించింది.
టీ20 ప్రపంచకప్ తప్పక విజయం సాధించాలని రిటైర్మెంట్ ప్లేయర్లను కూడా తిరిగి జట్టులోకి తెచ్చుకుంది. ఇక ఎప్పుడూ విమర్శలు ఎదుర్కొనే తమ చెత్త ఫీల్డింగ్ను మెరుగుపర్చుకోవాలని పాక్ ఆటగాళ్లకు ఆర్మీ ట్రైనింగ్ కూడా ఇచ్చింది. ఫిట్నెస్ మెరుగ్గా ఉంటే మైదానంలో చురుకుగా కదులుతారనే ఉద్దేశంతో ఆర్మీ తరహాలో కఠోర సాధన చేయించింది.
ఇక టీ20 వరల్డ్ కప్ ముందు న్యూజిలాండ్తో జరుగుతున్న సిరీస్లో జట్టు కూర్పు సిద్ధం చేసుకోవాలని, స్వదేశంలో జరుగుతున్న ఈ సిరీస్ను క్లీన్స్వీప్ చేయాలని పాకిస్థాన్ జట్టు భావించింది. అయితే ఐపీఎల్లో న్యూజిలాండ్ స్టార్ ఆటగాళ్లు పాల్గొనడంతో పాక్కు సీ-జట్టును కివీస్ బోర్డు పంపించింది. దీంతో సిరీస్ క్లీన్స్వీప్ చేయడం మరింత ఈజీని పాక్ జట్టు భావించింది. కానీ సీన్ రివర్స్ అయ్యింది. అయిదు టీ20ల సిరీస్లో 1-2తో వెనుకంజలో ఉంది.
ద్వితీయ శ్రేణీ ఆటగాళ్ల చేతిలో స్టార్ ప్లేయర్లు ఉన్న పాకిస్థాన్ ఘోర పరాజయాల్ని చవిచూస్తూ పరువు పోగొట్టుకుంటుంది. అంతేగాక స్వదేశంలో మ్యాచ్లను ఓడిపోవడం కొసమెరుపు. తొలి టీ20 వర్షం కారణంగా రద్దైంది. రెండో టీ20లో పాకిస్థాన్ ఏడు వికెట్ల తేడాతో గెలిచి సిరీస్ను గ్రాండ్గా ఆరంభించింది. కానీ మూడు, నాలుగు టీ20 మ్యాచ్లో ఏడు వికెట్లు, నాలుగు పరుగుల తేడాతో ఓటమిపాలైంది.దీంతో సిరీస్ క్లీన్ స్వీప్ చేయాలని భావించిన పాకిస్థాన్ ఇప్పుడు సిరీస్ డ్రా అయితే చాలనే పరిస్థితికి వచ్చింది. ఆఖరి టీ20లో గెలిచి పరువు కాపాడుకోవాలని చూస్తోంది. అయిదు టీ20ల సిరీస్లో శనివారం చివరి మ్యాచ్ జరగనుంది.

# పరదా ఫస్ట్ లుక్ కాన్సెప్ట్ వీడియో

రాజ్ డికె నిర్మించిన సినిమా బండితో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తన రెండవ చిత్రంతో మరో ఆకర్షణీయమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలుగా ఆనంద మీడియా తన తొలి నిర్మాణంతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీని గుర్తించడానికి సిద్ధంగా ఉంది. సమంత, రాజ్ డీకే సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ వీడియోని లాంచ్ చేశారు. మహిళా కథానాయకుల చుట్టూ కేంద్రీకృతమై కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, వెర్సటైల్ దర్శనా రాజేంద్రన్, ప్రముఖ నటి సంగీత ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆకట్టు కునే డ్రామాతో రూపొం దుతున్న ఈచిత్రా నికి పరదా అనే ఆసక్తికర మైన టైటిల్ లాక్ చేశారు.



పరదా అంటే కర్టెన్. పరదా లేకుండా అనుపమ కనిపిం చిన ఫస్ట్‌లుక్ పోస్టర్ అం దరి దృష్టిని ఆకర్షిస్తోంది. అనుపమ సాంప్రదాయ దుస్తులలో, వోనితో ముఖాన్ని కప్పి ఉంచే మరి కొందరు అమ్మాయిలతో పాటు నిలబడి కనిపిస్తుంది. అనుపమ తీక్షణంగా చూ స్తోంది. ఆమె గత సినిమా లోలా కాకుండా డి-గ్లామ్ పాత్రలో కనిపించనుంది. కాన్సెప్ట్ వీడియో విలేజ్ సెటప్లో దేవత విగ్రహాన్ని చూపుతుంది. 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా, యత్రై తాస్తు న పూజ్యంతే సర్వాస్తత్ర ఫలాః క్రియా, మనుస్మృతిలోని ప్రసిద్ధ శ్లోకం వినబడుతుంది. దీని అర్థం.. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు పూజింపబడతారు. స్త్రీలు ఎక్కడ అవమానించబడతారో, ఎంత శ్రేష్ఠమైనప్పటికీ ఆ చర్యలు ఫలించవు. శ్లోకం సినిమా ఇతివృత్తాన్ని వివరి స్తుంది.

# మే 10న సత్యదేవ్ కృష్ణమ్మ



సత్యదేవ్.. హీరోగా, వెర్సటైల్ యాక్టర్గా తనకుంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. పక్కా కమర్షియల్ సినిమా అయినా, ఎక్స్ పెరిమెంటల్ మూవీ అయినా సత్యదేవ్ తనదైన యాక్టింగ్తో అలరిస్తుంటారు. ఎలాంటి బ్యాక్గ్రౌండ్ లేకున్నా, ఒక్కో మెట్టూ ఎక్కుతూ తానేంటో ప్రూవ్ చేసుకుంటున్నారు హీరో సత్యదేవ్. ఆయన నటించిన లేటెస్ట్ సినిమా కృష్ణమ్మ. రా అండ్ రస్టిక్ బ్యాక్డ్రాప్ యాక్షన్ మూవీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం మే 10న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ సినిమాను విడుదల చేస్తున్నాయి. కృష్ణమ్మ సినిమాలో సత్యదేవ్కి జోడీగా అతీరారాజ్ నటించారు. లక్ష్మణ్, కృష్ణ, అర్చన, రఘుకుంచె, నందగోపాల్ కీలక పాత్రల్లో నటించారు.ఇప్పటికే విడుదలైన కృష్ణమ్మ మూవీ టీజర్, టైటిల్ సాంగ్, ఏమవుతుందో మనలో.., దుర్గమ్మ అనే లిరికల్ సాంగ్స్కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. సత్యదేవ్ని సరికొత్త కోణంలో ఆవిష్కరించే చిత్రంగా కృష్ణమ్మ నిలవనుంది. ఈ సినిమాకు కాల భైరవ సంగీతాన్ని, సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.

# సితారకు 40 సంవత్సరాలు

పూర్ణోదయా మూవీ క్రియేషన్స్ పతాకం పై వంశీ దర్శకత్వంలో ఏడిద నాగేశ్వరరావు నిర్మించిన మరో కళాత్మక కావ్యం సితార . ఈ చిత్రం విడుదలయ్యి నేటికి 40 సంవత్సరాలు అయ్యింది. ఆప్రిల్ 27, 1984న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విడుదలయ్యింది. పూర్ణోదయా చిత్రాలైన తాయరమ్మా బంగరయ్య, శంకరాభరణం, సీతాకొకచిలక చిత్రాలకు దర్శక శాఖలో పని చేసిన వంశీ లో ఉన్న ప్రతిభను గుర్తించిన ఏడిద, వంశీ కి ఈ అవకాశం ఇచ్చారు . వంశీ రచించిన మహల్లో కోకిల నవల ఆదారంగా ఈ చిత్రం నిర్మించడం జరిగింది. అప్పుడప్పుడే నటునిగా పైకి వస్తున్న హీరో సుమన్ ఈ చిత్ర కదానాయకుడు. ఈ చిత్రంతో భానుప్రియ చిత్రసీమకు పరిచయం అయ్యింది. ఒకప్పుడు రాజభోగం అనుభవించిన రాజాగారి వంశం ఇప్పుడు దీన స్థితిలో ఉన్నా, బయట ప్రపంచానికి మాత్రం తమ పరిస్తితులు తెలియనియ్యకుండా రాజవంశవు ఆచారాలు , ఘోషాలు, అలాగే ప్రదర్శిస్తూ ఉండే యువరాజా వారి పాత్రను ప్రముఖ నటుడు శరత్ బాబు అత్యత్భుతంగా పోషించి, తన సినీ కెరీర్లోనే ఓ గొప్ప పాత్రగా మిగిలి పోయేలా నటించారు. అలాగే శుభలేఖ సుదాకర్, ఏడిద శ్రీరాం, జే.వీ. సొమయాజులు, సాక్షి రంగారావు , రాళ్ళపల్లి , తమ తమ పాత్రలకు న్యాయం చేసారు. ఈ చిత్రానికి వంశీ దర్శక ప్రతిభకు అణుగుణంగా మేస్ట్రో ఇళయరాజా స్వరపరిచిన సంగీతం ఓ ప్రాణం. పాటలన్నీ ఒక ఎత్తైతే, ఈ చిత్రంలో వచ్చే ఆయన చేసిన రీ రికార్డింగ్ చిత్రాన్ని మరో ఎత్తుకి తీసుకు వెళ్ళింది, అలాగే ఎం.వీ. రఘు చాయాగ్రహణం , అనిల్ మల్నాడ్ ఎడిటింగ్. సితార అప్పట్లో 11 కేంద్రాల్లో 100 రోజులు ప్రదర్శింపబడింది. అలాగే 3 జాతీయ అవార్డులు గెలుచు కొంది. ఉత్తమ తెలుగు చిత్రం, వెన్నెల్లో గోదారీ అందం పాటకు



గాను, ఎస్.జానకి కి ఉత్తమ నేపద్య గాయని, అనిల్ మల్నాడ్‌కి ఉత్తమ ఎడిటర్ అవార్డులు గెలుచు కున్నారు. ప్రదర్శింపబడిన ఈ చిత్రం రష్యన్ భాషలో డబ్ చేసి అక్కడ విడుదల చెయ్యబడింది. అలాగే ఎన్నో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో పాల్గొంది . ఇప్పటికీ ఈ చిత్రం తెలుగు చలన చిత్రాల్లో మిగిలిపోయింది .

# ది100 గ్రిప్పింగ్ టీజర్

మొగలి రేకులు ఫేమ్ ఆర్కె సాగర్ అప్ కమింగ్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ 'ది 100'. రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నారు. క్రియా ఫిల్మ్ కార్ప్, దమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు, జె తారక్ రామ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా ఫస్టుక్కి విశేష స్పందన లభించింది. పోస్టర్లో ఆర్కె సాగర్ను విక్రాంత్ ఐపీఎస్గా పరిచయం చేశారు. ఈ సినిమా టీజర్ను మెగా మదర్ శ్రీమతి కొణిదెల అంజనా దేవి లాంచ్ చేశారు. ఐపీఎస్ అధికారి విక్రాంత్ చేసిన తప్పులపై మానవ హక్కుల కమిషన్ విచారించడంతో టీజర్ ప్రారంభమైంది. నగర శివార్లలో కొన్ని సామూహిక హత్యలు జరుగుతాయి. అందులో వారంతా రౌడీ షీటర్లు. పోలీసుల విచారణ జరుగుతోంది. నేరస్థ లను ఎదుర్కోవడంలో తనదైన స్టయిల్ కలిగి ఉన్న హీరో తన పద్ధతి గురించి మీడియా లేదా ఇతరులు ఏమనుకుంటున్నారో పట్టించుకోరు. అతను ఉన్నతాధికారుల, మానవ హక్కుల కమిషన్కు కూడా భయపడడు. తనున్న చోట నేరాలను నిర్మూలించడానికి ఎంతకైనా తెగించే నిజాయితీ గల ఐపీఎస్ అధికారి స్వభావాన్ని తెలియజేసేలా టీజర్ ఉంది. సాగర్ ఖాకీ దుస్తులలో ఫిట్గా కనిపించారు. అతని ఫెరోషియస్ పెర్ఫార్మెన్స్ యుఎస్పీ. రాఘవ్ ఓంకార్ శశిధర్ క్యారెక్టర్ని అద్భుతంగా ప్రెజెంట్ చేశారు. టీజర్ని బట్టి చూస్తే సినిమా గ్రిప్పింగ్ కథనంతో యాక్షన్లో ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ఆర్కే సాగర్ సరసన మిషా నారంగ్ నటిస్తున్న ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్యామ్ కె నాయుడు కెమెరామెన్ కాగా, హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు. అమర్ రెడ్డి కుడుముల ఎడిటర్. చిన్నా ప్రొడక్షన్ డిజైనర్. సుధీర్ వర్మ పేరిచర్ల డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ చిత్రం విడుదలకు సిద్ధమౌతోంది.



# అధునాతన టెక్నాలజీతో శ్రీ సారథీ స్టూడియోస్

**డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ స్టూడియోలు ప్రారంభం**

హైదరాబాద్ లో తెలుగు సినిమాకు ఐకాన్‌గా, ఇంకా చెప్పాలంటే మొట్ట మొదటి స్టూడియోగా శ్రీ సారథీ స్టూడియోస్ కు ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. అలనాటి సినిమాలు మొదలుకుని, నేటి సినిమాల వరకు ఎన్నెన్నో సినిమాలు ఇక్కడ షూటింగ్ జరుపుకున్నవే. మారుతున్న కాలానికి తగట్టు అధునాతన టెక్నాలజీతో అన్ని రకాల హంగులతో, ఈ స్టూడియోస్ ను తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోనే అధునాతన డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ స్టూడియోలను శ్రీ సారథీ స్టూడియోస్ ప్రారంభించింది. కాగా శుక్రవారం ఆహ్లాదభరిత వాతావరణంలో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఈ



స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో డాల్బీ మిక్సింగ్ స్టూడియోను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి ప్రారంభించగా, సౌండ్ డిజైన్ స్టూడియోను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర ప్రారంబించారు. ఈ సందర్భంగా శ్రీ సారథీ స్టూడియోస్ చైర్మన్ ఎం.ఎస్ ఆర్.వి. ప్రసాద్ మాట్లాడుతూ, లోగడ ఈ స్టూడియోని మల్టీప్లెక్స్ థియేటర్స్ గా మార్చాలన్న ఆలోచన చేసి, ఆ తర్వాత విరమించుకున్నాం. సినీ స్టూడియోస్ గానే కొనసాగించాలని నిర్ణయించుకున్న అనంతరం షూటింగులకు కావలసిన అన్ని రకాల హంగులు, అలాగే నేటి కాలానికి పోటీపడేవిధంగా పోస్ట్ ప్రొడక్షన్స్ కు కావలసిన అధునాతన టెక్నాలజీని మా స్టూడియోలో అందుబాటులోకి తీసుకునివచ్చాం. మేము ఈ రోజు ఆరంభించిన డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ లు చాలా చాలా అధునాతనమైనవి. ఈ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ మా స్టూడియోలో మొదలైన మొదటి సినిమా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న క్రేజీ సినిమా కల్కి అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాం అని అన్నారు, శ్రీ సారథీ స్టూడియోస్ డైరెక్టర్ కె.వి.రావు మాట్లాడుతూ, మా స్టూడియోలో షూటింగ్ ప్రారంభిస్తే,, పోస్ట్ ప్రొడక్షన్స్‌తో సహా సినిమా మొదటి కాపీని సిద్ధం చేసుకునేంత వరకు కావలసిన ఎక్విప్ మెంట్ అంతా ఉందని అన్నారు. సినిమా అనగానే సౌండింగ్ కు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. అందుకే అధునాతన టెక్నాలజీని మేము ప్రవేశాెట్టామని చెప్పారు.

# ఒదెల 2 రెండవ షెడ్యూల్ ప్రారంభం

మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్వర్క్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం ఒదెల 2. బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ సంపత్ నంది క్రియేటర్ గా, ఒదెల రైల్వే స్టేషన్ ఫేమ్ అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. మహా శివరాత్రి నాడు విడుదలైన 'భైరవి' నాగ సాధువుగా సూపర్ స్టార్ తమన్నా భాటియా ఫస్ట్ లుక్ పోస్టర్ తో సినిమాపై హైప్, అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ మల్టీ లాంగ్వేజ్ సూపర్ నేచురల్ విజువల్ వండర్ భారతదేశంలోని వివిధ అద్భుతమైన ప్రదేశాలలో తన మొదటి షూట్ షెడ్యూల్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. మహాదేవ్ పరమశివుని దివ్య ఆశీస్సులతో ఆయన పవిత్ర నివాసం వారణాసిలో మార్చిలో సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ప్రారంభ షెడ్యూల్లో వారణాసి, హైదరాబాద్, భూధాన్ పోచంపల్లి, పోతారం, టంగటూర్ ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు. రెండవ షూట్ షెడ్యూల్ ప్రస్తుతం హైదరాబాదు, చుట్టుపక్కల ప్రాంతాలలో జరుగుతోందని చిత్ర బృందం అనౌన్స్ చేసింది. ఈ షెడ్యూల్ 20-25 రోజుల పాటు జరుగుతుంది. సినిమాలోని ప్రధాన తారాగణం, కీలక సహాయ నటీనటులతో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తోంది యూనిట్.



ఈ చిత్రంలో తమన్నా భాటియాతో కలిసి హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, ఇతర ప్రముఖ ప్రతిభావంతులతో సహా నటీనటుల నటిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్నాథ్ అద్భుతమైన స్కోర్తో తమన్నా పాత్రలోకి మారడాన్ని చూపించే వర్కింగ్ వీడియో గూస్బంప్లను అందిస్తుంది. ఓదెల మల్లన్న ఆశీస్సులతో రెండవ షూట్ షెడ్యూల్ జరుగుతుండగా, గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించే ఒదెల 2 మేకింగ్ గురించి రెగ్యులర్ అప్డేట్లు చూస్తుంటే సినిమా విజువల్ వండర్ గా ఉండబోతుందని అర్థమౌతోంది.

# లాంఛనంగా ప్రారంభమైన ఎస్ కే ఎస్ క్రియేషన్స్ 3 కొత్త సినిమా

ఎస్ కే ఎస్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న కొత్త సినిమా ఇవాళ హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హ్యూమన్ వాల్యూస్ ఉన్న ఎమోషనల్ లవ్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రాన్ని రాహుల్ శ్రీవాత్సవ్ ఐయ్యర్ ఎన్ నిర్మిస్తున్నారు. మురళీ అలకపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఆంజనేయులు జక్క ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవ ముహూర్తపు సన్నివేశానికి దేవుడి పటాలపై సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు క్లాప్ నిచ్చారు. మరో సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు కెమెరా స్విచ్ఛాన్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రాహుల్ శ్రీవాత్సవ్ ఎన్ మాట్లాడుతూ - మా ఎస్ కే ఎస్ క్రియేషన్స్ సంస్థను 2019లో ప్రారంభించాం. మా ప్రొడక్షన్ నుంచి వస్తున్న మూడో చిత్రమిది. మా మొదటి సినిమా సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాం. రెండవ చిత్రాన్ని ఫిబ్రవరిలో మొదలుపెట్టాం. ప్రస్తుతం ఆ సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఇవాళ మూడో సినిమాకు శ్రీకారం చుట్టాం. దర్శ కుడు మురళి చెప్పిన కథ నచ్చి ఈ సినిమాను ప్రారంభించాం. ఇవాళ మా మూవీ పోస్టర్ కూడా రిలీజ్ చేశాం. 80 ఏళ్ల తెలుగు సినిమా చరిత్రలో ఎక్కడో ఒక దగ్గర ఈ సినిమా స్టోరీ పాయింట్ గురించి విని ఉంటారు. ఇది ఏ సినిమాకూ కాపీ కాదు. ఫ్రెష్ లవ్ స్టోరీ. ఈ కథను రెండు భాగాలుగా తెరకెక్కిస్తు న్నాం. మూడు పాత్రల మధ్య సాగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. ముక్కోణపు ప్రేమ కథ అనే కంటే ప్రేమ, జీవితంలోని భావోద్వేగాలు ఆకట్టుకునేలా ఉంటాయని చెప్పవచ్చు.



# ఆ ఒక్కటీ అడక్కు మెలోడీ

అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' ప్రమోషన్ కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఇటీవల విడుదలైన థియేట్రికల్ ట్రైలర్కు కూడా అద్భుతమైన స్పందన వచ్చింది. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మాణంలో, నూతన దర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహించిన చిత్రాన్ని చూడాలనే ఉత్సాహాన్ని ప్రతి ప్రమోషనల్ కంటెంట్ పెంచింది. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. అల్లరి నరేష్ సరసన ఫారియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా, యూనిట్ సెకండ్ సింగిల్ హమ్మమ్మోను విడుదల చేశారు, ఇది క్లాసికల్ బీట్లతో బ్లిస్ఫుల్ మెలోడీ. భాస్కరభట్ల అల్లరి నరేష్ భావాలను తెలియజేసే ఆకర్షణీయమైన సాహిత్యం అందించగా , యశస్వి కొండేపూడి తన చక్కని గానంతో ప్రత్యేక ఆకర్షణను తెచ్చారు. బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్న అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా ఎలిగెంట్ మూవ్స్ ఆకట్టుకున్నారు.



# చాందిని చౌదరి యేవమ్ లుక్

కథానాయిక చాందిని చౌదరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'యేవమ్'. వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రకాష్ దంతులూరి దర్శకుడు. నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. శుక్రవారం ఈ చిత్రంలో చాందిని చౌదరి నటిస్తున్న పాత్రకు సంబంధించిన లుక్ను విడుదల చేశారు మేకర్స్. మహిళా సాధికారికతను చాటి చెప్పే విధంగా ఆమె పాత్ర చిత్రంలో కనిపించనుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ 'ఫస్ట్ లుక్ పోస్టర్లో కనిపించినట్లుగా చాందిని చౌదరి పాత్ర 'ఆడపిల్లని అయితే ఏంటంటా? ' అనే విధంగా, నేటి మహిళా సాధికారితను, ధైర్యాన్ని రిప్రజెంట్ చేసే విధంగా వుంటుంది. ఈ చిత్రంలో చాందిని చౌదరి నటన ఎంతో హైలైట్గా వుంటుంది. కొత్త కంటెంట్తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్మ ఎస్వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలవు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# జైపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ టార్చ్ కాంపెయిన్



సినిమాకు ఎల్లలు, హద్దులు లేవని తెలుగు సినిమాతో పాటు భారతీయ సినిమా, అలాగే ప్రపంచ సినిమాను ప్రోత్సహించడానికి, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ సంస్థ ఫౌండర్ డైరెక్టర్ హను రోజ్ విశేషంగా కృషి చేస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం (25) సాయంత్రం హైదరాబాద్ లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ లో ఆ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు సినిమాతో పాటు, ఇండియన్ ప్రపంచ సినిమాలకు మరింత ప్రచారం, మార్కెటింగ్ కల్పించడం కోసం ఆ సంస్థ ఇంటర్నేషనల్ టార్చ్ కాంపెయిన్ ను ప్రారంభించింది. దీనికి వేదికతో పాటు హోస్ట్ గా ప్రసాద్ మల్టీప్లెక్స్ సహకారాన్ని అందించింది. పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనతో ఇంటర్నేషనల్ టార్చ్ కాంపెయిన్ ను ప్రారంబించారు. ముందుగా జైపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఫౌండర్ డైరెక్టర్ హను రోజ్ మాట్లాడుతూ, 2009వ సంవత్సరం నుంచి మేము మా సంస్థ తరవున రెగ్యులర్ గా ఫిలిం ఫెస్టివల్స్ ను దేశవిదేశాలలో నిర్వహిస్తూ, అవార్డులను అందజేస్తూ వస్తున్నాం. జాతీయ, అంతర్జాతీయ సినిమాను ప్రమోషన్ చేయడానికి ఎంతో కృషి చేస్తున్నాం. ఇందుకు ప్రభుత్వం కూడా మాకెంతో సహకరించింది. ప్రపంచస్థాయిలో చాలా పెద్ద సినిమా లైబ్రరీని ఏర్పాటు చేశాం. దానిని నేటితరం, భవిష్యత్ తరం ఉపయోగించుకునేవిధంగా తీర్చిదిద్దుతున్నాం. ఈ టార్చ్ కాంపెయిన్ ను ప్రపంచ సినిమా స్థాయిలో నిలబడిన తెలుగు సినిమా కేంద్రం అయిన హైదరాబాద్‌లో తొలుత ప్రారంభించడం ఆనందంగా ఉంది అని అన్నారు.

# ధీక్ష ప్రారంభం



ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం ధీక్ష. పినిశెట్టి అశోక్ కుమార్ సహ నిర్మాత కాగా, పూర్ణ వెంకటేష్ కో-ప్రొడ్యూసర్. కిరణ్కుమార్'భవ్యశ్రీ జంటగా నటిస్తున్న ఈ చిత్రం శుక్రవారం హైదరాబాద్లోని ఫిలిం ఛాంబర్లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, బ్రహ్మంగారి ఉపాసకులు బ్రహ్మశ్రీ డా యోగా నందకృష్ణమాచార్య ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ముహూర్తపుషాట్కు ఆర్.కె. గౌడ్ క్లాప్ను ఇవ్వగా, తూముకుంట నర్సారెడ్డి కెమెరా స్విచ్ఛాన్ చేశారు, డాయోగానందకృష్ణమాచార్య తొలిషాట్కు దర్శకత్వం వహించారు, జెవిఆర్ గురురాజు స్క్రిప్ట్ను అందించారు. ఈ సందర్భంగా ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ...ఇటీవల దర్శకత్వం వహించడంలో నేను కొంత గ్యాప్ తీసుకున్నాను. మంచి కథ కుదరడంతో మళ్లీ ఈ చిత్రం ద్వారా దర్శక, నిర్మాతగా మీ ముందుకు వస్తున్నాను. మమ్మల్ని ఆశీర్వదించటానికి విచ్చేసిన నర్సారెడ్డి గారికి, యోగా నందకృష్ణమాచార్యులుగారికి, ఇతర మిత్రులు, శ్రేయోభిలాషులకు నా ధన్యవాదాలు. ధీక్ష మంచి కథాబలం ఉన్న సినిమా. అవార్డులు కూడా గెలుచుకునే అవకాశం ఉన్న కథ.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.